Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 162 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శనివారం 21-06-2025 పేజీలు :12 వెల :2/-




# హైకోర్టు ఆదేశాలతో సీజ్...

# అధికారుల అండతో లీజ్..!

**సత్యమేవ జయతే, జూన్ 20, కుత్బుల్లాపూర్ ప్రతినిధి:** నాడు అక్రమమని కూల్చిన భవనమే నేడు సక్రమం ఎట్లైందని ప్రశ్నిస్తున్న స్థానిక ప్రజలు. నాడు హైకోర్టు ఆదేశాలతో సీజ్ చేసిన అక్రమ భవనం నేడు రంగులద్దుకొని హాస్టల్ లీజుకు రెడీ ఎట్లైంది...?దాని వెనుకున్న మతలబేంటి..? పదిహేను లక్షల రూపాయలు లంచం ఇవ్వకపోవడంతోనే జీహెచ్ఎంసి అధికారులు అక్రమ నిర్మాణాన్ని కూల్చారా...? ప్రస్తుతం అధికారుల అండతోనే పనులన్నీ పూర్తిచేసుకొని రంగులద్దుకొని హాస్టల్ లీజ్ కు రెడీ అయ్యిందా ...?

- సీజ్ చేసిన అక్రమ భవన నిర్మాణం లీజ్ కు రెడీ...
-నిబంధనలకు నీళ్లోదిలి.. అనుమతులను తుంగలో తొక్కి..!
- అధికారుల అండతో... అక్రమ భవన నిర్మాణం పూర్తి.!
-నాడు అక్రమం... నేడు సక్రమం.
- రంగులొద్దుకొన్ని హాస్టల్ లీజ్ కు రెడీ ఐన అక్రమ భవనం...
-నాడు 15 లక్షలు లంచం ఇవ్వకపొడవంతోనే జీహెచ్ఎంసి చర్యలు తీసుకుందని ఆరోపణ.
- హై కోర్ట్ ఆదేశాలతోనే కూల్చామన్న టౌన్ ప్లానింగ్.
- హై కోర్ట్ ఆదేశాలకు విలువ లేదా.?
-పదిహేను లక్షలకు డీల్ కుదిరిందా...?











మేడ్చెల్ - మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం సర్కిల్ -26, సురారం గ్రామ సర్వే నెంబర్ 105, సిద్ది వినాయక నగర్, ప్లాట్ నెంబర్ 35, 36లో రెసిడెన్సీయల్ భవన నిర్మాణం కొరకు స్టిల్ట్ ం 2 (రెండు) అంతస్థులకు అనుమతులు పొంది ఐదు అంతస్తుల భారీ అక్రమ భవన నిర్మానాన్ని నిర్మించారు. దింతో ఈ భారీ అక్రమ భవన నిర్మాణంపై పలు వార్త పత్రికల్లో వరుస కథనాలు రావడం, ఓ ప్రైవేటు వ్యక్తి హైకోర్ట్ లో పిటిషన్ వేయడంతో టౌన్ ప్లానింగ్ అధికారులు హైకోర్ట్ ఆదేశాల మేరకు రెండు నెలల క్రితం ఆ అక్రమ భవన నిర్మాణాన్ని కొంత మేరకు కూల్చివేత చేపట్టి బిల్డింగ్ ని సీజ్ చేశారు. ఆ సమయంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కూల్చివేతలను అడ్డుకోవడానికి శతవిధాల ప్రయత్నించారు. అదేసమయంలో అక్రమ భావన నిర్మాణ యజమాని జీహెచ్ఎంసి డిప్యూటీ కమీషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులపై తీవ్ర ఆరోపణలు చేశారు. అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవద్దంటే పదిహేను లక్షల రూపాయలు (రూ.15,00,000) లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారంటూ,అధికారులు డిమాండ్ చేసిన డబ్బులు ఇవ్వకపోవడంతోనే నిర్మాణాన్ని కూల్చుతున్నారని ఆరోపించారు. అయితే గతంలో హైకోర్టు ఆర్డర్ తో జిహెచ్ఎంసి అధికారులు సీజ్ చేసిన అక్రమ భవన నిర్మానాన్ని ప్రస్తుతం సదరు అక్రమ భవన యజమాని హైకోర్టు ఆర్డర్ ను తుంగలోతొక్కి, జిహెచ్ఎంసి అధికారులు వేసిన సీజ్ ను తొలగించి చకచక నిర్మాణపనులు పూర్తి చేసి పేయింట్ వేసి హాస్టల్ కు లీజుకు ఇచ్చినట్టు బోర్డులు పెట్టేశారు. అది చూసిన స్థానిక ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. అధికారులు, అక్రమ భవన నిర్మాణదారులు కుమ్మక్కై భవన నిర్మాణాన్ని పూర్తి చేసారా...? లేదా హై కోర్ట్ ఆర్డర్లకు విలువ లేదా..? అని అక్రమ నిర్మాణాన్ని చూసిన వాళ్లు ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్ చట్టాన్ని తుంగలో తొక్కి, ఏకంగా హై కోర్ట్ ఆర్డర్ నే బేఖాతర్ చేస్తూ చట్టాలంటే తమ చుట్టాలన్నట్టు వ్యవహరిస్తూ ఎలాంటి భయం లేకుండా జీహెచ్ఎంసి వేసిన సీజ్ ని తొలగించి అనుమతి లేని అక్రమ భవనాన్ని పూర్తిచేశారంటే మన అధికారుల పని తీరు ఎలా ఉందో ఇట్టే అర్ధమౌతుంది. ఇలాంటి అక్రమ నిర్మాణాలు సర్కిల్ పరిధిలో అడుగడుగునా దర్శనమిస్తాయి. అక్రమ నిర్మాణాలపై హై కోర్ట్ పలుమార్లు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ అధికారుల పై మొట్టికాయలు వేసినా మార్పు రాకపోవడం సిగ్గుచేటు అంటున్నారు పలువురు సామాజిక వేత్తలు. ఇప్పటికైనా సంబంధిత ధికారులు ఈ భారీ అక్రమ భవన నిర్మాణంపై చర్యలు తీసుకుంటారా..! లేక లంచాల మత్తులో మునిగి ఇలానే అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతారా వేచిచూడాలి.

## ఏపీతో చర్చలకు సిద్ధం : సీఎం రేవంత్



హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. జూన్ 23న కేబినెట్ సమావేశం అనంతరం అవసరం అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని చర్చలకు ఆహ్వానించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. రెండు రాష్ట్రాల మధ్య సమస్యలను పరిష్కరించేందుకు సంభాషనే ఒక్కటే మార్గమని ఆయన పేర్కొన్నారు.కర్ణాటకతో ఏర్పరచుకున్న స్నేహపూరిత సంబంధాలను

మిగితా 2లో



## విశాఖకు మరో ఐటి దిగ్గజం

అమరావతి %-% ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ రంగానికి ఊతమిచ్చే దిశగా మరో కీలక ముందడుగు పడింది. ప్రముఖ టెక్నాలజీ సంస్థ కాగ్నిజెంట్ టెక్ సొల్యూషన్స్, విశాఖపట్నంలో తమ ఐటీ క్యాంపస్‌ను ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమవుతోంది. విశాఖపట్నంలో ఐ టీ కార్యకలాపాలను విస్తరించాలనే ఉద్దేశ్యంతో కాగ్నిజెంట్ సంస్థ ముందుకొచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేశ్ తో కంపెనీ ప్రతినిధులు సమావేశమై తమ ప్రణాళికలను వివరించారు. ఈ ప్రాజెక్టు కోసం సుమారు రూ.1,582 కోట్ల రూపాయల భారీ పెట్టుబడి పెట్టేందుకు కాగ్నిజెంట్ సుముఖత వ్యక్తం చేసింది.

## రప్పా రప్పా నరుకుతా అంటే లోపలేస్తాం ..



2

## పశ్చిమ నైజర్‌లో తిరుగుబాటుదారుల దాడికి 34 మంది సైనికుల బలి



2



## 'యోగాంధ్ర'తో ప్రపంచం ఏపీ వైపు చూస్తోంది...

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహిస్తున్న 'యోగాంధ్ర' కార్యక్రమం ఏర్పాట్లపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, విశాఖ ఎంపీ భరత్‌లతో ప్రధాని ప్రత్యేకంగా సమావేశమై చర్చలు జరిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని, దీని ద్వారా ప్రపంచం ఏపీ వైపు చూసేలా చేశారని ప్రధాని మోదీ అభినందించారు. ఏపీ నేతల సమష్టి కృషి, పనితీరు అద్భుతంగా ఉన్నాయని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రం సరికొత్త రికార్డులను సృష్టిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. అంతకుముందు, యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధాని మోదీ శుక్రవారం సాయంత్రం ప్రత్యేక విమానంలో విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్నారు.

# యోగాంధ్రకు సర్వం సిద్ధం

విశాఖలోని ఆర్కే బీచ్ ) నుంచి భీమిలి వరకు మొత్తం 127 కంపార్ట్‌మెంట్లలో యోగా ప్రదర్శనలు నిర్వహించేందుకు అధికారులు భారీ ప్రణాళికలు రూపొందించారు. ఒక్కో కంపార్ట్‌మెంట్ 200ఐ14 మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటవుతుంది. ఒక్కో కంపార్ట్‌మెంట్‌లో వెయ్యిమంది చొప్పున పాల్గొననున్నారు. ప్రతి సెక్షన్‌కు ఒక ఇన్‌చార్జ్, వైద్య సిబ్బంది, పదిమంది వాలంటీర్లు ఉంటారు. ఎల్ఈడీ స్క్రీన్లు, మైకులు, చిన్న స్టేజీలు, సౌండ్ సిస్టమ్‌లతో పూర్తిస్థాయి మౌలిక వసతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, యోగా సంఘాల సభ్యులు, నేవీ, కోస్టల్ గార్డు, పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులు, కార్మికులు తదితరులు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు. అంతే కాకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. యోగాంధ్ర సందర్భంగా మొత్తం 22 రికార్డులను సాధించే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఇందులో 20 వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, 2 గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు సంబంధించినవి ఉన్నాయి. అంతర్జాతీయ యోగా దినోత్సవం 2025లో భాగంగా మరో గిన్నిస్ రికార్డు కోసం అధికారులు కసరత్తు చేస్తున్నారు. విశాఖలో 26,395 మంది గిరిజన విద్యార్థులతో సూర్య నమస్కారాలు చేయించే కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్ మైదానంలో ఏర్పాటు చేసిన వేదిక వద్ద సూర్య నమస్కార కార్యక్రమం ఉండబోతుంది. రేపు వాతావరణం అనుకూలించక వర్షం పడితే.. ఆర్కే బీచ్ రోడ్డులో కార్యక్రమాలు రద్దు చేసి మొత్తం కార్యక్రమం ఇదే వేదిక వద్ద నిర్వహించే అవకాశం ఉంది. వాతావరణం అనుకూలంగా ఉంటే ఆర్కే బీచ్ రోడ్డులో గిన్నిస్ రికార్డు పూర్తయిన తర్వాత ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు ఏయుకు వచ్చి విద్యార్థుల సూర్య నమస్కారాలను పది నిమిషాల పాటు పరిశీలిస్తారు. ఏజెన్సీ నుండి గిరిజన విద్యార్థులను 106 పాఠశాలల నుంచి 495 బస్సుల్లో విశాఖకు తీసుకువస్తున్నారు. ముందుగా 25 వేల మంది గిరిజన విద్యార్థులతో 1.08 నిమిషాల్లో 108 సూర్య నమస్కారాలు చేయించనున్నారు. .యోగ దినోత్సవం కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా సూర్య నమస్కార కార్యక్రమం నిలవనుంది. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 26 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఐదు లక్షల మందితో యోగా డే ఉత్సవాలతో గిన్నిస్ రికార్డును ఏపీ ప్రభుత్వం సాధించనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మందికి పైగా ఒకేసారి యోగా చేయడం, ఒకే ప్రదేశంలో 3 లక్షల మందితో యోగా చేయడం వంటి రికార్డులపై దృష్టి సారించారు.

%జూన్ 21న ఉదయం 6.25కు యోగాంధ్ర 2025 కార్యక్రమం ప్రారంభం అవుతుంది. ఉదయం 6.30 నుంచి 7 గంటల వరకు అతిథులు ప్రసంగించనున్నారు. 6.30 నుంచి 6.45కు కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి, ఏపీ సీఎం, ఏపీ డిప్యూటీ సీఎం ప్రసంగిస్తారు. ఆపై ప్రధాని 15 నిమిషాలు ప్రసంగించనున్నారు. 7 గంటలకు ఆసనాలు ప్రారంభించి.. 7.45 వరకు నిర్వహిస్తారు. దాంతో యోగాంధ్ర 2025 ముగుస్తుంది. ప్రధాని నరేంద్ర మోడీ భువనేశ్వర్ నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి నేటి సాయంత్రం 6:40కి విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారు. సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, ఎంపీలు ప్రధానికి స్వాగతం పలుకుతారు. అక్కడి నుంచి ఈస్టర్న్ నేవల్ కమాండ్ ఆఫీసర్స్ మెస్ కు చేరుకుని రాత్రికి అక్కడే బస చేస్తారు. మళ్లీ శనివారం ఉదయం 6:25కి, రోడ్డు మార్గం ద్వారా ఆర్కే బీచ్‌కి చేరుకుని, 6:30 నుంచి 7:50 వరకు యోగా విన్యాసాల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, సుమారు 5 లక్షల మంది ప్రజలు పాల్గొననున్నారు. యోగా అనంతరం ప్రధాని ప్రసంగించనుండగా దేశవ్యాప్తంగా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. మొత్తం 5 లక్షల మంది ప్రజలు యోగా ప్రదర్శనలలో పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. ఇక ఉదయం 7:50కి మోడీ యోగా కార్యక్రమం ముగించుకొని నేవల్ కమాండ్‌కు తిరిగి చేరుకుంటారు. 8:15 నుంచి 11:15 వరకు పలు రిజర్వ్ ప్రోగ్రామ్స్‌లో పాల్గొంటారు. అనంతరం 11:25కి %×చీూ% సర్కార్ పెరేడ్ గ్రౌండ్ నుంచి హెలికాప్టర్ ద్వారా విమానాశ్రయం చేరుకుని, 11:50కి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరతారు. ఇక పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన చంద్రమౌళి భార్య నాగమణిని ప్రధాని మోదీ కలిసే అవకాశం ఉందని సమాచారం. ఆమె పేరును సైతం అధికారులు ఆహ్వాన జాబితాలో చేర్చారు.

### నేడు విశాఖకు రానున్న మోదీ.. షెడ్యూల్ ఇదే!

విశాఖపట్నం : అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొనే నిమిత్తం ప్రధానమంత్రి నరేంద్ర మోదీనేడు విశాఖపట్నం రానున్నారు. రేపు విశాఖలోని ఆర్కే బీచ్‌లో జరగనున్న యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. వివరాల్లోకి వెళితే ప్రధాని మోదీ ఈ సాయంత్రం ఒడిశాలోని భువనేశ్వర్ నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి, సాయంత్రం 6.40 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. విమానాశ్రయం నుంచి ఆయన నేరుగా తూర్పు నౌకాదళ ప్రధాన కార్యాలయంలోని ఆఫీసర్స్ మెస్‌కు వెళతారు. అక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబు ( కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, పలువురు పార్లమెంట్ సభ్యులు ప్రధానికి స్వాగతం పలుకుతారు. రాత్రికి ప్రధాని తూర్పు నౌకాదళ అతిథి గృహంలో బస చేయనున్నారు. రేపు ఉదయం అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాల్లో ప్రధాని పాల్గొంటారు. ఉదయం 6.25 గంటలకు రోడ్డు మార్గంలో ఆర్కే బీచ్‌కు చేరుకుని%ఆ% ఉదయం 6.30 నుంచి 7.50 గంటల వరకు యోగా విన్యాసాలు చేస్తారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ (%ఞుఖుఅ ఖుశ్రీఖుఅ%), రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు కూడా పాల్గొంటారు. ఈ భారీ యోగా ప్రదర్శనలో సుమారు 5 లక్షల మంది ప్రజలు పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. యోగా కార్యక్రమం ముగిసిన అనంతరం మోదీ ప్రసంగిస్తారు. యోగా కార్యక్రమం పూర్తయిన తర్వాత, ఉదయం 7.50 గంటలకు ప్రధాని ఆర్కే బీచ్ (%=ఖ దీముఎష్ట్ర%) నుంచి బయలుదేరి ఈస్టర్న్ నేవల్ కమాండ్ ఆఫీసర్స్ మెస్‌కు వెళతారు. అక్కడ ఉదయం 8.15 నుంచి 11.15 గంటల వరకు పలు కార్యక్రమాలను ప్రధాని కోసం రిజర్వ్ చేసి ఉంచారు. అనంతరం ఉదయం 11.25 గంటలకు ఐఎన్ఎస్ పరేడ్ గ్రౌండ్ నుంచి హెలికాప్టర్ లో విశాఖ విమానాశ్రయానికి చేరుకుని, 11.50 గంటలకు ప్రత్యేక విమానంలో ఢిల్లీకి తిరుగు ప్రయాణమవుతారు. ఈ పర్యటన సందర్భంగా ఇటీవలి పెహల్గాం ఉగ్రదాడిలో మరణించిన విశాఖ వాసి చంద్రమౌళి భార్యను ప్రధాని కలిసే అవకాశం ఉందని సమాచారం.

## ‘యోగాంధ్ర’లో పాల్గొనేందుకు విశాఖ చేరుకున్న ప్రధాని మోదీ...

## స్వాగతం పలికిన సీఎం చంద్రబాబు, పవన్, నారా లోకేశ్







**యోగాంధ్ర’ కార్యక్రమం**

**పాల్గొనేందుకు విశాఖకు వచ్చిన**

**ప్రధాని నరేంద్ర మోదీ**

**మోదీ అంటే మోటివేషన్, డెడికేషను**

**" అని లోకేశ్ ప్రశంస**

**యోగా నిర్వహణలో ఏపీ రికార్డులు**

**సృష్టిస్తుందని ధీమా**

**విశాఖలో యోగా కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశాఖపట్నం చేరుకున్నారు. రేపు (జూన్ 21) నగరంలో నిర్వహించనున్న ‘యోగాంధ్ర’ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆయన ఇక్కడికి విచ్చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్... ప్రధాని మోదీకి సాదరంగా స్వాగతం పలికారు. ప్రధాని మోదీకి స్వాగతం పలికిన విషయాన్ని మంత్రి లోకేశ్ సామాజిక మాధ్యమాల ద్వారా తెలియజేశారు. “యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడానికి విశాఖ చేరుకున్న గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ గారికి స్వాగతం పలికాను” అని వెల్లడించారు. “మోదీ అంటే మోటివేషన్, మోదీ అంటే డెడికేషన్” అని మంత్రి కొనియాడారు. అంతేకాకుండా, యోగా కార్యక్రమాల నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సరికొత్త రికార్డులు సృష్టించడానికి సిద్ధంగా ఉందని మంత్రి నారా లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. “యోగా నిర్వహణలో రికార్డులు బద్దలు కొట్టడానికి ఏపీ రెడీ!” అని ఆయన ఉత్సాహంగా ప్రకటించారు. విశాఖలో జరగనున్న ‘యోగాంధ్ర’ కార్యక్రమం విజయవంతం కావడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రధాని మోదీ రాకతో నగరంలో పండుగ వాతావరణం నెలకొంది.

శనివారం ఉదయం 5.30 గంటల నుంచి యోగాంధ్ర కార్యక్రమం జరగనుంది. విశాఖలో రికార్డు స్థాయిలో జరగన్న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి 5 లక్షల మంది హాజరవుతారని అంచనా. ఈ మేరకు అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేశ్, పొంగూరు నారాయణ తదితరులు గత కొన్ని రోజులుగా యోగాంధ్ర ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు.

# పోలవరం ముంపు గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలి: ఎంఎల్‌సి కవిత




ఆంధ్ర ప్రదేశ్ లో కలిపిన పోలవరం ముంపు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 25వ తేదీన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, చత్తీస్ గఢ్, ఒడిశా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రగతి ఎజెండా పేరిట ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించబోయే సమావేశంలో ఈ అంశంపై చర్చించాలని అన్నారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పోలవరం తెలంగాణపై జలకడ్గం %-% ముంపు గోడుపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏపీలో కలిపిన పురుషోత్తపట్నం, గుండాల, ఎట్టపాక, కన్నాయగూడెం, పిచ్చుకలపాక గ్రామాల ప్రజలు రెండు రాష్ట్రాల మధ్య వివక్షకు గురవుతూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కరకట్టల ఎత్తు పెంచుకుంటేనే భవిష్యత్తులో ఐదు గ్రామాలకు రక్షణ ఉంటుందని తెలిపారు. లేదంటే భారీ వరదలు వస్తే అన్ని గ్రామాలు మునిగిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. పోలవరం వల్ల భద్రాచలం ప్రాంతానికి శాశ్వత ముంపు ఏర్పడిందని అన్నారు. పోలవరం స్పిల్ వే సామర్థ్యాన్ని 50 లక్షల క్యూసెక్కులకు పెంచుకోవడం వల్ల తెలంగాణకు బ్యాక్ వాటర్ సమస్య ఏర్పడుతుందని, భద్రాచలం రామాలయం మునిగిపోయే ప్రమాదంలో ఉందని తెలిపారు. భద్రాచల శ్రీరాముని గుడి తెలంగాణలో ఉండగా గుడికి సంబంధించిన వెయ్యి ఎకరాల దేవుని మాన్యం ఆంధ్రాలో ఉందని అన్నారు. అక్కడ పట్టించుకునే పరిస్థితి లేక దేవుడి మాన్యం అన్యాక్రాంతమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేవుడి మాన్యాన్ని పరిరక్షించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలవరం ముంపుపై ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు సంయుక్త సర్వే నిర్వహించాలని సూచించారు. ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు.

ఈ అంశంపై న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఉమ్మడి రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నంలో తెలంగాణ జాగృతి సుప్రీం కోర్టును ఆశ్రయించిందని గుర్తు చేశారు. 2014లో ప్రధాని మోదీ మొట్టమొదటి క్యాబినెట్ సమావేశంలో ఏడు మండలాలను ఏపీలో కలపడానికి ఆర్డినెన్స్‌ను ఆమోదించి అన్యాయం చేశారని విమర్శించారు. ఏడు మండలాలను అన్యాయంగా ఏపీలో కలిపారని, లోయర్ సిలేరు విద్యుత్తు ప్రాజెక్టును కూడా ఏపీ అప్పజెప్పారని మండిపడ్డారు. బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసి చంద్రబాబు ఏడు మండలాలను తీసుకున్నారని ఆరోపించారు. ఇది విభజన చట్టానికి, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని దుయ్యబట్టారు. అప్పుడే పార్లమెంటులో తాము గళమెత్తామని, బీఆర్ఎస్ పార్టీ సభ్యులం పార్లమెంటులో మాట్లాడాము కానీ కాంగ్రెస్ సభ్యులు మాత్రం ఆ నాడు కూడా ఏమి పట్టనట్టు వ్యవహరించారని తెలియజేశారు. అనంతరం సీపీఐ %-% ఎంఎల్ (న్యూడెమోక్రసీ) రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ మాట్లాడుతూ,కేంద్రంలో చంద్రబాబు కీలకంగా ఉండటంతోనే 2014లో అవసరం లేకపోయినా తెలంగాణలోని ఏడు మండలాలను నరేంద్రమోదీ ప్రభుత్వం ఆంధ్రలో విలీనం చేసిందని అన్నారు. భద్రాచల రాముడికి మోదీ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. పోలవరం ముంపులో భాగం కాని ఎటపాక, కన్నాయిగూడెం, గుండాల, పిచ్చుకలపాడు, పురుషోత్తపట్నం గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలుపుతూ ఆర్డినెన్స్ తేవాలని డిమాండ్ చేశారు. భద్రాచలంతో తెలంగాణ ప్రజలకు విడదీయలేని అనుబంధం ఉందన్నారు. భద్రాచలం లేని తెలంగాణను ఊహించడం కష్టమన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు ఐదు గ్రామ పంచాయతీల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో భద్రాచలం డెవలప్మెంట్ ఫోరం, ఐదు గ్రామ పంచాయతీల హక్కుల సాధన సమితి నాయకులు జంగిలి సంపత్, ఆవులూరి సత్యనారాయణ, దాసరి బాలకృష్ణ, రాసాల నర్సయ్య, గొల్లపల్లి శివ, కాటిబోయిన ఆనంద్, వివిధ ప్రజాసంఘాల నాయకులు వీరన్న, రూప్ సింగ్, లోకిని రాజు, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీతో చర్చలకు సిద్ధం : సీఎం రేవంత్

ఏపితో కూడా కొనసాగించాలని తన ఆకాంక్షను వెల్లడించారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత కూడా జలవివాదాలు అలాగే కొనసాగుతున్నాయని రేవంత్ పేర్కొన్నారు. గోదావరి నీటి విషయంలో బీఆర్ఎస్ పార్టీ రాజకీయాలకు పాల్పడుతుందని విమర్శించారు. తెలంగాణలో నీటిపారుదల ప్రాజెక్టులను నిర్మించిన వారిలో నిజాం, కాంగ్రెస్ మాత్రమే ఉన్నారని, కేసీఆర్ ఏదీ నిర్మించలేదని ఆయన స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టులో మార్పులు చేయడానికి తెలంగాణ అనుమతి తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. జాతీయ రాజకీయాలపై కూడా రేవంత్ రెడ్డి తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రధాని మోడీకి ఇప్పుడు చంద్రబాబు నాయుడు అవసరమని, ఆంధ్రలో తెలుగుదేశం గెలవాలంటే గోదావరి నీళ్లు అవసరమని ఆయన అన్నారు. అదే సమయంలో, తెలంగాణలోని బిఆర్ఎస్ పార్టీ తమ రాజకీయ మనుగడ కోసం గోదావరి నీటి సమస్యను ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు.

## రప్పా రప్పా నరుకుతా అంటే లోపలేస్తాం ..

## జగన్ కు పవన్ కల్యాణ్ స్వీట్ వార్నింగ్

అమరావతి %-% సినిమాలో చెప్పే డైలాగులు సినిమా హాలు వరకే బాగుంటాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. వాటిని ఆచరణలో పెడతామని, , ఆ డైలాగులకు అనుగుణంగా ప్రవర్తిస్తామని అంటే ప్రజాస్వామ్యంలో సాధ్యం కాదని తేల్చి చెప్పారు. అలా చేస్తే అన్న వారిని, చేసిన వారిని కూడా లోపలేస్తామని తెలిపారు.. ఏపీ మాజీ సీఎం జగన్ పల్నాడు పర్యటనలో “గంగమ్మ తల్లి జాతరలో యాట తల నరికినట్లు రప్పా రప్పా నరుకుతా” అంటూ వైసీపీ శ్రేణులు ప్లకార్డులు ప్రదర్శించిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన వైఎస్ జగన్ అది సినిమా డైలాగ్ అని సమర్థించారు. పుష్ప సినిమాలోని అనే డైలాగ్ అని మీడియాతో వెల్లడించారు. అలా ప్లకార్డ్ ప్రదర్శించడం తప్పుకాదంటూ ఆ కార్యకర్తను వెనకేసుకొచ్చారు..

దీనిపై స్పందించిన పవన్ కల్యాణ్ నేడు ఒక ప్రకటన విడుదల చేశారు. ఎవరైనా చట్టం, నియమ నిబంధనలు పాటించాల్సిందే. ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించే అసాంఘిక శక్తుల పై కఠినంగా వ్యవహరించాలని పోలీసులకు ప్రభుత్వం ఇప్పటికే దిశానిర్దేశం చేసిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారిని ఉపేక్షించదు. కచ్చితంగా అలాంటి వారిపై రౌడీ షీట్లు తెరిచి.. అసాంఘిక శక్తులను అదుపు చేస్తామని పేర్కొన్నారు. అశాంతిని, అభద్రతను కలిగించే వారికి మద్దతుగా అప్రజాస్వామిక ధోరణిలో మాట్లాడుతున్న వారి పట్ల కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తిస్తామని బహిరంగంగా ప్రదర్శనలు చేసే వారిని కట్టడి చేయకపోగా.. వారిని సమర్థించేలా మాట్లాడేవారి నేరమయ ఆలోచనలను ప్రజలంతా గమనించాలని పవన్ కల్యాణ్ సూచించారు. అసాంఘిక శక్తులకు మద్దతుగా మాట్లాడటం కూడా నేరమే అని మరచిపోవద్దని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ కు గుర్తు చేశారు.

## ఆయేషా మీరా హత్య కేసులో

## ముగిసిన సీబీఐ దర్యాప్తు





18 ఏళ్ల క్రితం దారుణ హత్యకు గురైన ఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసు రీ ఓపెన్ చేసి దర్యాప్తు ప్రారంభించిన సీబీఐ హైకోర్టు కు తన తుది నివేదికను సీల్డ్ కవర్‌లో అందచేసింది. ఈ కేసుపై తదుపరి విచారణను కోర్టు ఈనెల 26కు వాయిదా వేసింది. దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఈ ఘటనలో సీబీఐ అందజేసిన నివేదికపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఆయేషా మీరా హత్య జరిగిన 2007 నాటి నుంచి ఈ కేసు అనేక మలుపులు తిరిగింది. ఆయేషా మీరా హత్య కేసు చూస్తే 2007 డిసెంబర్ 27న విజయవాడ దగ్గర ఇబ్రహీంపట్నంలోని శ్రీ దుర్గ లేడీస్ హాస్టల్లో17 ఏళ్ల బీ.ఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా బాత్‌రూమ్‌లో దారుణంగా అత్యాచారానికి గురై హత్యకు గురైంది. ప్రారంభంలో స్థానిక పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేసి 2008లో పిడతల సత్యం బాబు అనే వ్యక్తిని అరెస్టు చేశారు. 2010లో విజయవాడ మహిళా కోర్టు అతన్ని అత్యాచారం,హత్య ఆరోపణలతో 10 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. కానీ 2017లో హైదరాబాద్ హైకోర్టు సత్యం బాబును నిర్దోషిగా ప్రకటించి పోలీసు దర్యాప్తులో లోపాలను ఎండగట్టింది. దీంతో ఆయేషా తల్లిదండ్రులు న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయించారు. 2018లో హైకోర్టు ఈ కేసును రీ ఓపెన్ చేసి సీబీఐకి అప్పగించింది. అలాగే 2014లో కేసు రికార్డులు నాశనం చేయబడ్డాయని తెలిసి దానిపై మరో కేసు నమోదు చేయాలని ఆదేశించింది. సీబీఐ 2019లో ఆయేషా మృత దేహాన్ని తవ్వి రీ-పోస్టుమార్టం చేసింది. ఫోరెన్సిక్ నిపుణులు తలపై గాయాలను నిర్ధారించి 2020లో ఒక నివేదికను సీల్ కవర్‌లో హైకోర్టుకు ఇచ్చారు. 2023లో సీబీఐ ఆయేషా కుటుంబ స్నేహితుడు పుసపాటి కృష్ణ ప్రసాద్, నాటి నందిగామ డీఎస్పి ఎం. శ్రీనివాసులుతో సహా పలువురు సాక్షులను విచారించింది. ఈ కేసులో రాజకీయ ఒత్తిళ్లు, ఆధారాలు నాశనం కావడం, దర్యాప్తులో జాప్యం వంటి సమస్యల వంటి పరిణామాల అనంతరం సీబీఐ తన తుది నివేదికను శుక్రవారం సీల్డ్ కవర్లో హైకోర్టుకు సమర్పించగా కోర్టు ఈ కేసు విచారణను జూన్ 26కు వాయిదా వేసింది. ఈ కేసు గత 18 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఎంతో చర్చనీయాంశంగా మారింది. ఆయేషా తల్లి షంషాద్ బేగం, తండ్రి ఇక్బాల్ బాషా ఈ కేసులో న్యాయం కోసం 18 ఏళ్లుగా నిరంతరం పోరాడుతున్నారు.

## ఆంగ్లం సిగ్గుచేటు కాదు..

## ఆయుధం:రాహుల్ గాంధీ

ఆంగ్లంలో మాట్లాడడాన్ని భవిష్యత్‌లో సిగ్గుచేటుగా భావిస్తారని హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై విపక్షనేత రాహుల్ గాంధీ సహా పలువురు విరుచుకుపడ్డారు. ఇంగ్లీషు భాష ఆటంకం కాదని.. అదొక వంతెన, మన చేతిలో ఆయుధం లాంటిందని అభిప్రాయపడ్డారు. దేశంలో ప్రతి చిన్నారిని సమాన హక్కులు కల్పించిందేకు బిజెపి, ఆర్ఎస్ఎస్ బద్ధ వ్యతిరేకులని రాహుల్ మండిపడ్డారు. పేదల సాధికారతను ఒప్పుకోరని, అదే జరిగితే వాళ్లు ప్రశ్నిస్తారని వాళ్ల భయమని దుయ్యబట్టారు. అలాంటప్పుడు బిజెపి మంత్రులు, వాళ్ల పిల్లలు ఇంగ్లాండ్ వెళ్లి గొప్ప గొప్ప యూనివర్శిటీల్లో ఆంగ్లం నేర్చుకుని వస్తున్నారని ప్రశ్నించారు. ఇంగ్లీషు అనేది ఒక ఆయుధం లాంటిందని, ఆ భాషను నేర్చుకుంటే ప్రపంచంలో ఎక్కడికైనా అమెరికా, జపాన్ తదితర దేశాలకు వెళ్లి రాగలమన్నారు. ప్రపంచంలో ఏ కంపెనీలోనైనా ఉపాధి పొందవచ్చునన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ నేతలు ఇంగ్లీషు వద్దు హిందీ మాత్రమే నేర్చుకోవాలని గతంలో చేసిన వ్యాఖ్యల వీడియోను ఈ సందర్భంగా రాహుల్ విడుదల చేశారు. పేదలు ఆంగం నేర్చుకోవద్దనే పిలుపుల వెనక పెద్ద కుట్ర దాగి ఉందన్నారు. ‘వాళ్లు గొప్ప ఉద్యోగాలు చేయొద్దు, బోర్డు రూమ్‌ల్లోకి ప్రవేశించొద్దు, కోట్లాది రూపాయాలు సంపాదించొద్దు. దళితుల పిల్లలు దళిత హాస్టళ్లకే పరిమితం కావాలి. ఇలాంటి కుట్రలతో మీకు తలుపులు మూసేస్తున్నారు. అందుకే ప్రతి ఒక్కరు ఇంగ్లీషును అభ్యసించి దాన్ని ఆయుధంగా వాడుకోవాలి. అది మిమ్మల్ని ఎక్కడికైనా తీసుకెళ్తుంది’ అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఆంగ్లంపై అమిత్ షా దుర్మార్గ పూరితంగా మాట్లాడారని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ మండిపడ్డారు. కోట్లాది మంది భారతీయులు ఎన్ని భాషలైనా నేర్చుకోవచ్చని, అది రాజ్యాంగం మనకు కల్పిస్తున్న హక్కు అన్నారు. సర్దార్ పటేల్ అభిప్రాయంతో అమిత్ షా విభేదిస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు.

## పశ్చిమ నైజర్‌లో తిరుగుబాటుదారుల దాడికి

## 34 మంది సైనికుల బలి

శ్చిమ నైజర్‌లో మాలి, బుర్కిన ఫాసో దేశాల సరిహద్దు సమీపాన గురువారం సాయుధులైన తిరుగుబాటుదారులు 34 మంది సైనికులని హత్య చేయగా, 14మంది తీవ్రంగా గాయపడ్డారు. గురువారం ఉదయం 9 గంటల ప్రాంతంలో బనిబంగో వద్ద ఈ దాడి జరిగింది. ఎనిమిదికార్లు, 200 మోటారు బైక్‌లపై వచ్చి దాడి చేశారని రక్షణ మంత్రిత్వశాఖ వెల్లడించింది. దాడికి పాల్పడిన వారు ఉగ్రవాదులని, భద్రతాబలగాలు వారిలో కొందరిని మట్టుబెట్టాయని , మరికొంతమంది దుండగుల కోసం భూమార్గాలు, గగనతల మార్గాల ద్వారా గాలిస్తున్నామని చెప్పింది. నైజర్‌తోపాటు పొరుగున ఉన్న బుర్కినా ఫాసో, మాలి దేశాలు గత దశాబ్ద కాలంగా జిహాదీ గ్రూపుల తిరుగుబాటు దాడులతో సతమతమవుతున్నాయి.

సత్యమేవ జయతే



## రైతు భరోసా పెండింగ్ డబ్బులు ప్రభుత్వం వెంటనే విడుదల చెయ్యాలి. కౌలు రైతులకు ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలి.



సత్యమేవ జయతే వికారాబాద్.జిల్లా.. రాష్ట్రంలో జిల్లాలో పెండింగ్ లో ఉన్న రైతు భరోసా డబ్బులు వెంటనే విడుదల చేసి రైతులకు ఇవ్వాలి. కౌలు రైతులకు ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలి. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు పంట ఇన్సూరెన్స్ ఇవ్వాలి. వరిధన్యం ఇంకా అనేక గ్రామాలలో ఉన్న పెండింగ్ ధాన్యం వెంటనే కొనుగోలు చెయ్యాలి. రైతులకు డబ్బులు వెంటనే చెల్లించాలి. మార్కెట్లో వస్తున్న కల్తీ విత్తనాలు ఎరువులు ప్రభుత్వం వెంటనే అరికట్టాలి. అనుమతులు లేకుండా కోకొల్లలుగా గ్రామాల్లో పట్టణాలలో వెలుస్తున్న పర్టీలెజర్స్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలీ. ఎరువులు మందులు అధిక ధరలకు అమ్ముతున్న షాపు యజమానులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలి. కొంతమంది అధికారులు బ్రోకర్లకు సాహకస్తున్నారు. వారిపై జిల్లా కలెక్టర్ గారు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి కోరుతూన్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుదర్శన్ సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ నవీన్ యాదయ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ మాత ముత్యాలమ్మ బోనాల ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి



సత్యమేవ జయతే, మెదక్ జిల్లాశుక్రవారం మెదక్ పట్టణంలోని 26వ వార్డు అజంపూరలో శ్రీమాత ముత్యాలమ్మ బోనాల ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు ముత్యాలమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి .ఈసందర్భంగా మాట్లాడుతూ ముత్యాలమ్మ ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ , తాజా మాజీ కౌన్సిలర్ లు గడ్డమీద. యశోద కృష్ణ గౌడ్, మామిళ్ల. ఆంజనేయులు,కొట్టాల. విశ్వం, ఆర్కే.శ్రీనివాస్,భీమరి.కిషోర్, వంజరి.జయరాజ్,పట్టణ పార్టీ కోకన్వీనర్లు గడ్డమీద కృష్ణ గౌడ్,లింగారెడ్డి,జుబేర్ అహ్మద్, నాయకులు ప్రభు రెడ్డి, కసాపురం. మధు,వేణు,రంజిత్,లడ్డు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మేక చంద్రశేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్ ఈరోజు వికారాబాద్ %దీ=ూ% పార్టీ సీనియర్ నాయకులు మాజీ మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మేక చంద్రశేఖర్ రెడ్డిలి గారిని మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన %దీ=ూ% నాయకులు వికారాబాద్ పట్టణ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, మరియు పట్టణ మాజీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్స్ సుభాన్ రెడ్డి, పడిగళ్ల అశోక్, పట్టణ జనరల్ సెక్రెటరీ మల్లికార్జున్, సీనియర్ నాయకులు మంచన్ పల్లి సురేష్, యువ నాయకులు గిరీష్ కొఠారి, షఫీ , నరసింహ, అనిల్, తేజ, అమీర్ శు భాకాంక్షలు తెలిపిన నాయకులు

## మంచిర్యాలలో బీఆర్ఎస్వీ నాయకుడిపై దాడి.. మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు ధర్నా



సత్యమేవ జయతే - మంచిర్యాల మంచిర్యాల : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో శుక్రవారం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నడిపిల్లి దివాకర్ రావు, రాష్ట్ర నాయకులు నడిపిల్లి విజిత్ ఆధ్వర్యంలో కార్యకర్తలతో రోడ్డుపై బైఠాయించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. గురువారం రాత్రి బీఆర్ఎస్వీ నాయకుడు దగ్గుల మధుకుమార్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ ఈ ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ%ొ% మంచిర్యాలలో ప్రజాస్వామ్యం ఉందా..? లేదా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత 18 నెలల కాలంలో చాలా మందిని బెదిరిస్తూ, దాడులు చేస్తూ, తప్పుడు కేసులు పెడుతూ లోపల వేసే కార్యక్రమాలు చేస్తున్నారని మండిపడ్డారు. మంచిర్యాలలో ఈ దాడులకు కారకులైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు. ధర్నాకు దిగిన వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేసేంత వరకు ధర్నా విరమించమని పోలీస్ స్టేషన్లో బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్నారు. బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

# ప్రజలందరికీ సంక్షేమ పథకాలు. ప్రజా ప్రభుత్వం ఆశయంతో పని చేస్తుంది.









## ✓ప్రజలందరికీ సంక్షేమ పథకాలు. ✓ప్రజా ప్రభుత్వం ఆశయంతో పని చేస్తుంది. ✓లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ప్రెసిడెంట్ పత్రాలు అందజేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.

సత్యమేవ జయతే మోమిన్ పేట్ సంక్షేమ పథకాలను గడప గడప దగ్గర తీసుకువచ్చే బాధ్యత నాదని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హామీ ఇచ్చారు.

శుక్రవారం మోమిన్ పేట్ మండలానికి సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఇందులో భాగంగా మండలానికి చెందిన 312 మంది కీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, 27 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా సభాపతి ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ...పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు.దేశంలో పేదల కోసం కూడు, గుడ్డ, నీడ కల్పించాలనే లక్ష్యంతో నాటి ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంది దేశ ప్రజలకు ఎంతో సేవ చేశారని సభాపతి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరిగిందని ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం కూడా అదే ఆశయంతో పనిచేస్తుందని ఆయన తెలిపారు.అందుకే రాష్ట్రంలోని పేదల కోసం ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరిగిందని, మంజూరైన వాళ్ళు వెంటనే పనులను మొదలు పెట్టి పూర్తి చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన బిల్లులు ఎప్పటికప్పుడు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా మొత్తం నాలుగు విడతల్లో లబ్దిదారుల బ్యాంకు ఖాతాలోనే డబ్బులు జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.బేస్‌మెంట్ గాని గోడలు గాని శ్లాబ్‌గాని నిర్మాణం పూర్తిచేసుకుంటే అధికారుల కోసం ఎదురుచూడకుండా లబ్దిదారులే ఫోటో తీసి మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేసినా కూడా డబ్బులు లబ్దిదారుల ఖాతాలో వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ ఏడాది నాలుగు లక్షల యాభై వేల ఇళ్ళ నిర్మాణానికి రాష్ట్ర బడ్జెట్లో 22 వేల 500 కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. స్పీకర్ హోదాలో ఉండడంతో వికారాబాద్ నియోజకవర్గానికి ప్రత్యేకంగా 7000 ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని , మన నియోజకవర్గంలో కూడా స్వంత ఇల్లు లేని పేదలందరికి ఏడాదికి కొంతమందికి చొప్పున అందరికి ఇళ్ళను మంజూరు చేయిస్తామని ఆయన పేర్కొన్నారు. ఓట్లు వేసిన, వేయనోళ్ళు అనే బేధం లేకుండా రాజకీయాలకు అతీతంగా పేదలకు అందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందుతాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగుంటే అందరికి ఒకేసారి ఇచ్చేవాళ్ళం. కానీ గత ప్రభుత్వం చేసిన 8 లక్షల 20 వేల కోట్ల అప్పులకు మిత్తీలు, అసలు వాయిదాలు కట్టడానికే రాష్ట్ర బడ్జెట్లో సగం పోతుందని ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన అంశాలతో పాటుగా ఇవ్వని హామీలను కూడా చేపట్టడం జరుగుతుందని ఆయన విన్నవించారు. పేదలు తృప్తిగా కడుపు నిండా అన్నం తినాలనే మంచి ఆశయంతో దేశంలోనే మొదటి సారిగా మన తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషర్ షాపుల ద్వారా అందిస్తున్నట్లు సభాపతి తెలిపారు. రాష్ట్రంలో 90 లక్షల కుటుంబాలలో సన్న బియ్యంతో అన్నం తింటున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధి కోసం అధికంగా నిధులను కేటాయిస్తుందని, ప్రజా ప్రభుత్వం వచ్చిన గత 18 నెలల లోనే వ్యవసాయ రంగానికి లక్ష కోట్లు ఖర్చు చేసిందని ఆయన తెలిపారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల కాలంలోనే 25 లక్షల మంది రైతులకు 22 వేల కోట్ల రుణమాఫీ చేసిందని స్పీకర్ తెలిపారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలు అందరు ఆర్ టి సి బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నారని ఆయన తెలిపారు.200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకునే వారు రాష్ట్రంలో యాభై లక్షల పేదల కుటుంబాలకు గృహజ్యోతి పథకం ద్వారా ఉచితంగా కరంటు సరఫా అవుతున్నదని ఆయన తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని,500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ను అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం ఏర్పడి ఒక్క ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. వానాకాలం పంటల సాగుకు రైతు భరోసా డబ్బులు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. నిన్నటి వరకు ఐదు ఎకరాల వరకు రైతులకు అందాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన విదంగా తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతులకు అందుతాయని ఆయన తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో వికారాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కావలసిన నిధులను మంజూరు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు.జిల్లాలో పెద్ద ఎత్తున ఉన్న భూములలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని, పరిశ్రమల ఏర్పాటుతో 25 వేల మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు అందుతాయని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

అనంతగిరిని పర్యాటకంగా వెయ్యి కోట్లతో అభివృద్ధి పరచి ఈ ప్రాజెక్టుతో యువతకు కూడా పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనునట్లు ఆయన పేర్కొన్నారు.

ధరణి వల్ల రైతుల బాధలను గ్రహించిన ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చి శాశ్వతంగా భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.చెరువులను పటిష్ట పరిచేందుకు సర్వేలను నిర్వహించి మరమ్మతులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సదానందం, ఎంపిడిఓ విజయ లక్ష్మి, తహసిల్దార్ రవీందర్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షు డు శంకర్ యాదవ్ నరోత్తం రెడ్డి సుభాష్ గౌడ్ సిరాజ్ దిన్ స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయంలో స్తంభించిన ఇంటర్నెట్ సేవలు.. సర్టిఫికెట్ల కోసం పడిగాపులు



సత్యమేవ జయతే - ఆదిలాబాద్ ఆదిలాబాద్ : మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో గురువారం నుండి ఇంటర్నెట్ సేవలు స్తంభించడంతో కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు పడిగాపులు కాస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై తమ పిల్లలకు వివిధ ధ్రువీకరణ పత్రాల కోసం మండలంలోని పలు గ్రామాల ప్రజలు వందలాదిగా వచ్చి సర్టిఫికెట్ల కోసం పడిగాపులు కాస్తున్నారు. శుక్రవారం ఉదయం నుండి ఆ గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు, రైతులు వివిధ పనుల నిమిత్తం వచ్చి తహసిల్దార్ కార్యాలయం ముందు ఇంటర్నెట్ సేవల కోసం వేచి చూస్తున్నారు.గత రెండు రోజులుగా బిఎస్ఎన్ఎల్ టీజీ స్వాన్ అండర్ గ్రౌండ్ కేబుల్ ద్వారా వచ్చే ఇంటర్నెట్ ఎక్కడో తెగిపోయి ఉండవచ్చున్న అభిప్రాయాలను అధికారులు వెల్లడిస్తున్నారు. అయినప్పటికీ రెండు రోజులుగా సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిష్కరించకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఒకపక్క రెవెన్యూ అధికారులను గ్రామాలలో రెవెన్యూ సదస్సులకు పంపడం మూలంగా సమాధానం చెప్పేవారు లేక గ్రామీణ ప్రాంత ప్రజలకు ఈ నెట్‌వర్క్ లేక సర్టిఫికెట్లు అందడం లేదన్న విషయం తెలియకపోవడంతో అధికారులపై దుమ్మెత్తి పోస్తున్నారు. కులం, ఆదాయ, నివాస, నాన్ క్రిమిలేయర్ తదితర సర్టిఫికెట్ల కోసం వచ్చిన యువకులు, విద్యార్థులు, మహిళలు కార్యాలయం ముందు కూర్చుని ఉన్నప్పటికీ అధికారులు వారికి నచ్చజెప్పి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టడం లేదని పలువురు ఆరోపించారు. మా పిల్లలు వివిధ పట్టణాల్లోని పాఠశాలలకు కళాశాలలకు వెళ్ళేది ఉన్నప్పటికీ సర్టిఫికెట్లు జారీ కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. సమస్య ఎప్పటికీ పరిష్కారం అవుతుందో ఎవరు చెప్పడం లేదని తాము నిన్నటి నుంచి ఇక్కడే వేచి చూస్తున్నామని పేర్కొంటున్నారు. ఈ విషయమై తాసిల్దార్ శివరాజ్ ను ఫోన్లో సంప్రదించగా బిఎస్ఎన్ఎల్ %ు+ూఘుఅ% అండర్ గ్రౌండ్ ఓ ఎఫ్ సి కట్ కావడంతోనే ఈ సమస్య ఇక్కడ తలెత్తి%శీ%దన్నారు. బిఎస్ఎన్ఎల్ అధికారులకు విషయాన్ని నివేదించామని తెలిపారు.

## దొంగల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. పెద్దపల్లి రూరల్ ఎస్సై బీ మల్లేష్



సత్యమేవ జయతే - పెద్దపల్లి పెద్దపల్లి : దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పోలీసులకు సమాచారం చేరవేస్తే తగిన జాగ్రత్తలు చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి రూరల్ ఎస్సై బీ మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. గ్రామాలలో గుర్తుతెలియని వ్యక్తులు పార్థి గ్యాంగ్, చెడ్డి గ్యాంగ్ లకు చెందిన వ్యక్తులు తిరుగుతూ దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. గ్రామ ప్రజలంతా అప్రమత్తంగా ఉంటూ గ్రామాలలో గస్తీ ఏర్పాటు చేసుకొని అనుమానాస్పదంగా ఎవరైనా కనిపించినట్లయితే 100కు ఫోన్ చేసి సమాచారం తెలపాలని సూచించారు. నాలుగు రోజుల క్రితం పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట, రాఘవాపూర్ గ్రామాల్లో జరిగిన దొంగతనాల విషయంలో అప్రమత్తత చర్యలను ముమ్మరం చేసినట్లు తెలిపారు. పోలీసు పెట్రోలింగ్ కూడా చేస్తున్నామని, ఎలాంటి అనుమానాస్పద సమాచారం తెలిసినా, వ్యక్తులు కనిపించినా తమకు సమాచారం అందించాలని సూచించారు.

# సామాజిక భద్రత కార్మికుల హక్కు





**రోజుకు 178 రూపాయల కనీస వేతనంతో బ్రతికేదెట్లా?**

**లేబర్ కోడ్స్ రద్దుకై జులై 9 న దేశవ్యాప్త సమ్మె**

**CITU నర్సాపూర్ మండల విస్తృత సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు**

సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ శుక్రవారం స్థానిక ఎల్లంకి కళాశాలలో నర్సాపూర్ మండల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనా జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్నా బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని అన్నారు. 2014లో దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత నయా ఉదారవాద ఆర్థిక విధానాలను వేగంగా అమలు చేస్తుందని అన్నారు. పెట్టుబడి దారులు, కాంట్రాక్టర్ల లాభాల కోసం కార్మికులను బానిసలుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశాన్ని పరిపాలిస్తున్న పాలకులు కార్మికుల హక్కులపై దాడి చేస్తూనే ఉన్నారని అన్నారు ఫిక్స్ టార్మ్ ఎంప్లాయిమెంట్ ను చట్ట బద్ధం చేసి ఉద్యోగుల భద్రతకు ముప్పు తెచ్చిందని అన్నారు. కార్మికులు ఐక్యం కాకుండా, సంఘం ఏర్పాటు చేసుకోకుండా, దోపిడీకి వ్యతిరేకం గా పోరాడకుండా యాజమాన్యల దయాదక్షిణ్యాలపై కార్మికులు ఆధారపడాలని కేంద్ర ప్రభుత్వం కోరుకుంటుందని అన్నరు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ వలన 74 శాతం మందికి ఉద్యోగ భద్రత రద్దు అవుతుందని అన్నారు.కార్మికులు పోరాడి సాధించుకున్న సమ్మె హక్కు లేకుండ చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు. సామాజిక భద్రత కోడ్ అమల్లోకి రావడం వలన కార్మికులు, ఉద్యోగులు అనేక హక్కులను, ప్రయోజనాలను కోల్పోతారని అన్నారు.యాజమాన్యాలు, ప్రయివేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రయోజనాల కోసం ఈ ఎస్ ఐ సంస్థను నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేస్తున్నారని అన్నారు. బిల్డింగ్ మరియు ఇతర నిర్మాణ రంగ వర్కర్స్ సాంఘిక భద్రత, సెస్సను కార్మికుల నుండి వసూలు చేయాలని చెబుతున్న ప్రభుత్వం ఆ నిధులను ఎవ్వరికోసం ఖర్చు చేస్తారో ఎందుకు చెప్పడం లేదని అన్నారు. కనీస వేతనాల కోసం మోడీ నియమించిన నిపుణుల కమిటీ ఫ్లోర్ లెవెల్ కనీస వేతనం రోజుకు 178 రూపాయలు ఉండాలని, నెలకు 4628 రూపాయల కనీస వేతనంతో ఎలా బ్రతుకుతారని ప్రశ్నించారు. వేతనాల కోడ్ ప్రకారం స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఉంటే లేబర్ కోడ్స్ లో లింగ వివక్షత కారణంగా సమాన వేతనాలివ్వకపోవడ%శ%, ఒక్కదానినే నేరంగా పరిగణించాలని వేతనాల కోడ్స్ పేర్కొన్నారని అన్నారు. దీని వలన ఒకే సంస్థలో ఒకే పని చేసే వారికే రకరకాల వేతనాలు ఉంటాయని పేర్కొన్నారు. కార్మికులు వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, వర్కింగ్ కండిషన్స్ కోడ్స్ వలన అనేక ప్రయోజనాలను కోల్పోతారని అన్నారు. పని గంటలనుండి 8 గంటల నుండి 12 గంటలకు పెంచి కార్మికుల శ్రమను పెట్టుబడి దారులకు కట్టబెట్టేందుకు మోడీ ప్రభుత్వం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే దేశంలో మహిళలకు రక్షణ, భద్రత లేదని, లేబర్ కోడ్స్ వలన నైట్ షిఫ్ట్ లో రాత్రి 9 నుండి ఉదయం 7 వరకు పని చేసేందుకు యాజమాన్యలకు అవకాశం కల్పించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.బ్రిటిష్ సామ్రాజ్య వాదుల దాడులు, దౌర్జన్యలు, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర కార్మికులకు ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, సాధారణ ప్రజలు ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారం కోసం జూలై 9 న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులతో పాటు ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆసిఫ్, నాయకులు షుకూర్, చంద్రయ్య, మహేష్, నర్సింలు, భిక్షపతి, శ్రీనివాస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ లను యువత సద్వినియోగం చేసుకోవాలి..

## కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

సత్యమేవ జయతే – కోరుట్ల కోరుట్ల : గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ లను యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మెట్ పల్లి మండలం వెల్లుల్లలో బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ దామోదర్ రావు నిధులు రూ. ఐదు లక్షలు, వేంపేటలో బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ సురేష్ రెడ్డి నిధులు రూ. ఐదు లక్షలతో నిర్మించిన ఓపెన్ జిమ్ లను ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత, విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికిలోనై అనారోగ్యం బారిన పడుతున్నారని తెలిపారు. శారీరక శ్రమ తగ్గడంతో బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు వస్తున్నాయని పేర్కొన్నారు. మన పెద్దలు ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారని, అందుకే ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రతిరోజు వ్యాయామం చేసినప్పుడే శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. అందుకే గ్రామాల్లో ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిని సద్వినియోగం చేసుకుని ప్రతిరోజు వ్యాయామం చేయాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ మారుసాయిరెడ్డి, బీఆర్ఎస్ మెట్ పల్లి మండలాధ్యక్షుడు నల్ల తిరుపతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నారాయణ, అశోక్ గౌడ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



## పాఠశాల బస్సులు, వ్యాన్లపై

## జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా: జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి,..



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..జిల్లాలో పాఠశాలలు తిరిగి తెరుచుకుంటున్న నేపథ్యంలో, విద్యార్థుల రవాణాకు ఉపయోగించే పాఠశాల వ్యాన్లు, బస్సులపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, నేడు జిల్లా పోలీసు అధికారులకు టెలీ కాన్ఫరెన్స్ లో ఆదేశించారు. విద్యార్థుల భద్రతే ప్రథమ ప్రాధాన్యత అని ఈ సందర్భంగా ఎస్పీ నారాయణ రెడ్డి గారు స్పష్టం చేశారు.

ఈ టెలీ కాన్ఫరెన్స్ లో ఎస్పీ గారు మాట్లాడుతూ, పాఠశాలల యాజమాన్యాలు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని సూచించారు. ముఖ్యంగా, విద్యార్థులను తీసుకెళ్లే వాహనాలకు గుర్తింపు పొందిన డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వ్యక్తులనే డ్రైవర్లుగా నియమించాలని అని స్పష్టం చేశారు. అలాగే, రవాణాకు ఉపయోగించే వాహనాలు తప్పనిసరిగా ఫిట్నెస్ కలిగి ఉండాలి అని ఆదేశించారు. కాలం చెల్లిన లేదా ఫిట్నెస్ లేని వాహనాలను విద్యార్థుల రవాణాకు ఉపయోగించరాదని హెచ్చరించారు.

ఎస్పీ ఇచ్చిన కీలక ఆదేశాలు:

వాహన పత్రాలు: వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు (రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పర్మిట్, కాలుష్య నియంత్రణ పత్రం – %ఆఆ%) సక్రమంగా ఉండాలి. పత్రాలు లేని వాహనాలను సంబంధిత అధికారులతో కలిసి తక్షణమే సీజ్ చేయాలని ఆదేశించారు.

డ్రైవర్ల వివరాలు: డ్రైవర్ల పూర్తి వివరాలు, వారి చిరునామా, ఫోన్ నంబర్లు, పోలీస్ వెరిఫికేషన్ నివేదికలను పాఠశాల యాజమాన్యం వద్ద తప్పనిసరిగా ఉంచుకోవాలి. డ్రైవర్ల ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచాలి.

డ్రంక్ %డ% డ్రైవ్ పై నిఘా: డ్రైవర్లు డ్రంక్ %డ% డ్రైవ్ చేయకూడదని ఎస్పీ గారు గట్టిగా హెచ్చరించారు. యాజమాన్యాలు డ్రైవర్ల అలవాట్లపై నిఘా పెట్టాలని, మద్యం సేవించి వాహనం నడిపే డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సీటింగ్ సామర్థ్యం: వాహనాల సీటింగ్ సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించకూడదు. ఇది ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని గుర్తు చేశారు. ఓవర్ లోడింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

వేగ పరిమితి: పాఠశాల వాహనాలు నిర్ణీత వేగ పరిమితిని మించకుండా చూసుకోవాలి. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలు, రద్దీ ప్రాంతాల్లో వేగ పరిమితిని తప్పనిసరిగా పాటించాలి.

పాఠశాలల బాధ్యత: పాఠశాల యాజమాన్యాలు తమ వాహనాల్లో సీసీ కెమెరాలు, స్పీడ్ గవర్నర్లు ఏర్పాటు చేయాలని, అగ్నిమాపక పరికరాలు, ప్రథమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి వాహనంలో తప్పనిసరిగా మహిళా సహాయకులు లేదా కేర్ టేకర్ ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించడానికి హెల్ప్ లైన్ నంబర్లను వాహనం వెలుపల స్పష్టంగా ప్రదర్శించాలి.

తనిఖీలు: జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పాఠశాల బస్సులు, వ్యాన్లను ఆకస్మికంగా ఆర్టీవో అధికారులతో కలిసి తనిఖీ చేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ గారు ఆదేశించారు. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగాలని సూచించారు.

అవగాహన కార్యక్రమాలు: డ్రైవర్లకు, విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, భద్రతా ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పాఠశాల యాజమాన్యాలకు సూచించారు.

ఈ చర్యలన్నీ విద్యార్థుల సురక్షిత ప్రయాణానికి దోహదపడతాయని, ప్రజలు, తల్లిదండ్రులు కూడా విద్యార్థుల రవాణా పైన నిఘా పెట్టాలని, ఏమైనా నిబంధనల ఉల్లంఘనలు గమనిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కె. నారాయణ రెడ్డి, గారు కోరారు. పోలీసులకు సహకరించి విద్యార్థుల భద్రతకు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

**రైతుల ఖాతాలలో వానాకాలం పంట పెట్టుబడి నిధులు జమ రైతు భరోసాతో అన్నదాతకు ఆదెరువు కల్పించిన ప్రభుత్వం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్...**



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వ్యవసాయాన్ని పండుగలా మార్చుస్తూ, రైతులకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన వికారాబాద్ జిల్లాలోని అందరు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తోందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.వానాకాలం – 2025 సీజన్ కు సంబంధించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో 3,18,462 మంది రైతులకు గాను రూ. 384.4 కోట్ల నిధులు రావాల్సి ఉండగా ఈ రోజు వరకు 2,48,031 మంది రైతులకు రూ. 264 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేశారని అన్నారు. ఈ వివరాలకు అనుగుణంగా శుక్రవారం సాయంత్రం వరకు జిల్లాలోని రైతుల ఖాతాలలో రూ. 264.కోట్ల నిధులు ఇప్పటికే జమ అయ్యాయని కలెక్టర్ వివరించారు. పెట్టుబడి సాయం ప్రారంభించి ఈ రోజు వరకు వ్యవసాయ భూమి కలిగిన జిల్లాలోని రైతుల ఖాతాలలో ఎకరాకు పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం వారి ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. ఈ రోజు వరకు ఐదు ఎకరాల వరకు సాగు భూమి ఉన్న రైతుల ఖాతాలలో నిధులు జమ చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉపయుక్తంగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు.

## మదన్ పల్లి గిరిగెట్ పల్లి అనంతగిరి పల్లి లో భూభారతి సదస్సులు. వికారాబాద్ తహసీల్దార్ లక్ష్మి నారాయణ..





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోగిరిగేట్ పల్లి అనంతగిరి పల్లి,మరియు మదన్ పల్లి లో భూభారతిలోని భూ సమస్యలు అవకతవకలూ గాని మార్పులు, చేర్పులు, గాని ఉంటే వెంటనే పరిష్కరించుకోవాలని వికారాబాద్ తహసీల్దార్ లక్ష్మి నారాయణ అన్నారు. శుక్రవారం వికారాబాద్ మున్సిపల్ మండల కేంద్రంలో మదన్ పల్లి గిరిగే ట్ పల్లి అనంతగిరి పల్లి భూభారతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చేశారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా రైతుల యొక్క భూ సమస్యలతో సంవత్సరాల తరబడి సతమతమవుతున్న రైతుల సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. అనంతరం ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కరించబడతాయని అన్నారు.శుక్రవారం వికారాబాద్ మండల పరిధిలో మదన్ పల్లి 136. గిరిగే ట్ పల్లి 54 అనంతగిరి పల్లి 21 మొత్తం దరఖాస్తు లు 211 వచ్చాయి.అన్ని తెలిపారు భారతి రెవెన్యూ సదస్సులు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటి నుండి ధరణి చట్టం ద్వారా అనర్హత పేద రైతులకు న్యాయం జరుగుతుందని అన్నారు.. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సదస్సులో రైతుల సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ గౌడ్ ఆర్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ నరేష్ సంజయ్ సిబ్బంది హర్ష వర్ధన్ సంగమేష్ కృష్ణ ప్రవీణ్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు...

**ఎన్ఎమ్బిఎ కార్యక్రమాలు విజయవంతం చేయాలి.. అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడ**

సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : జిల్లాలో ఈనెల 26 వరకు నిర్వహించనున్న నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. ఈనెల 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, చేపడుతున్న ఎన్ఎమ్బిఎ కార్యక్రమంలో భాగంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల జిల్లా శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు పలు రకాల అవగాహన శిబిరాలు నిర్వహిస్తుండగా, ఇందుకు సంబంధించిన సమన్వయ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం జరిగింది. సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ మూలాలను పెకలించి వేయాలని, కళాశాలలు, వసతిగృహాల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా చూడాలన్నారు. మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని, రానున్న రోజుల్లో డ్రగ్స్ నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.

పాఠశాలల వద్ద స్థానికంగా ఉండే దుకాణాలపై నిఘా ఉంచాలని ఆదేశించారు. డ్రగ్స్ కలిగే అనర్థాలపై సందేశాత్మక వీడియోలు అన్ని విద్యా సంస్థల్లో ప్రదర్శించాలన్నారు. టోల్ ఫ్రీనెంబర్లపై ప్రచారం చేయాలని, ఈనెల 26 వరకు జిల్లాలో నిర్వహించనున్న ర్యాలీలు, అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు. అనంతరం డ్రగ్స్ నిర్మూలన ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి సరస్వతి, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పెండ్యాల కేశవరెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, సిఐ పుల్లయ్య, డిప్యూటీ వో శ్రీనివాస్, సిడిపివో శ్రీమతి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, డిసిపివో పర్వీన్ తో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

### సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలి.. జిల్లా కలెక్టర్ బీ సత్య ప్రసాద్



సత్యమేవ జయతే – జగిత్యాల జగిత్యాల : సీజనల్ వ్యాధులు నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బీ సత్యప్రసాద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని లింగంపేట వార్డు ను శుక్రవారం పరిశీలించారు. సీజనల్ వ్యాధులను నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాబోయే రెండు నెలల పాటు పారిశుద్ధ నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

గ్రామ పారిశుద్ధ కమిటీలలో వైద్య శాఖ సిబ్బందిని భాగస్వామ్యం చేయాలన్నారు. ఆశ వర్కర్ల దగ్గర అన్ని రకాల మందులు జ్వరం, దగ్గు సీజనల్ వ్యాధులకు సంబంధించిన ప్రజలకు అవసరమైన మందులు అందించాలన్నారు. సీజనల్ వ్యాధులను నియంత్రణ కొరకు గ్రామాల్లో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.

జూన్ 25 నాటికి జిల్లాలోని అన్ని మండలాల్లో ఆర్ఎంఓ లు సీజనల్ వ్యాధులకు వైద్యం పట్ల సమావేశాలు నిర్వహించాలన్నారు. వైద్యశాఖ అధికారులు స్థానిక సంస్థల అధికారులతో సమన్వయం చేసుకుంటూ గతంలో అధిక కేసులు వచ్చిన ప్రాంతాల్లో పారిశుద్ధ నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మున్సిపల్ సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### విద్య, వైద్య రంగానికి హబ్ గా తీర్చిదిద్దుతాం.. రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి



సత్యమేవ జయతే – బాన్సువాడ బాన్సువాడ : బాన్సువాడను విద్య, వైద్య రంగానికి హబ్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ లోని తన కార్యాలయంలో బాన్సువాడ నియోజకవర్గం నసరుల్లాబాద్ మండలం దుర్కి గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ బిఎస్సీ నర్సింగ్ కళాశాల భవన సముదాయ పనులపై సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ తో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

ప్రభుత్వ బిఎస్సీ నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులను ఉద్దేశించి పోచారం మాట్లాడుతూ రూ.40 కోట్లతో నిర్మిస్తున్న ప్రభుత్వ బిఎస్సీ నర్సింగ్ కళాశాల భవన సముదాయ పనులను త్వరితగతిన పూర్తి చేసి త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ నర్సింగ్ కళాశాలను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని, బాలికలకు విద్య ఎంతో అవసరం, విద్యతోనే సామాజికంగా, ఆర్థికంగా మార్పు వస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో కాంట్రాక్టర్, ఆర్ అండ్ బి అధికారులు మోహన్, కాంట్రాక్టర్ గౌరి శంకర్, సిబ్బంది అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో సామర్థ్యం పెంచేందుకు డ్యూటీ మీట్.. సీపీ సాయి చైతన్య



సత్యమేవ జయతే – నిజామాబాద్ నిజామాబాద్ : పోలీసు సిబ్బంది విధినిర్వహణలో సామర్థ్యం పెంచడానికి తెలంగాణా రాష్ట్రంలో రెండో పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణలో భాగంగా శుక్రవారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేటులో వివిధ రంగాలలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల ద్వారా పోలీస్ విభాగంలో కానిస్టేబుల్ స్థాయి నుండి ఏసీపీ స్థాయి వరకు పని పద్ధతులు మెరుగుపడి ఇన్వేస్టిగేషన్ స్థాయిలు పెరుగుతాయన్నారు.

పనిలో పోటీతత్వం అలవాటుపడుతుందని, సైంటిఫిక్ ఇన్వేస్టిగేషన్, ఫింగర్ ప్రింట్ ఇన్వేస్టిగేషన్ కోసం ఎంపికలో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేటులో నేరాలు జరిగినప్పుడు అట్టి నేర స్థలంలో సేకరించిన నేర సమాచారం కోసం పోలీస్ క్లూస్ ఏ విధంగా సేకరించాలనే అంశం కోసం ఎంపిక పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పీ సాయి చైతన్య సమక్షంలో సీఐలు, ఎస్సైలు, సిబ్బందికి ఎంపిక పరీక్షలు ప్రారంభించారు.

ఇందులో ఫోరెన్సిక్ సైన్స్ ఫింగర్ ప్రింట్ , లిఫ్టింగ్ ప్యాకింగ్, ఐఓ ఫొటోగ్రఫీ, వీడియోగ్రాఫీల కోసం ఎంపికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏఎస్సై నుండి కానిస్టేబుల్ వరకు వారి అబ్జర్వేషన్ పని తీరును మెరుగుపర్చుడం, పరీక్షించడం అబ్జర్వేషన్ పరీక్ష, నిందితులను గుర్తించే పరీక్ష మొదలగునవి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో మంచి ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయిలో జరిగే డ్యూటీ మీట్ కార్యాక్రమానికి పంపనున్నట్లు తెలిపారు.

### 'ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయ సంక్షేమమే పీఆర్టీయూ ధ్యేయం'



సత్యమేవ జయతే – మధిరమధిర : ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయ సంక్షేమమే పీఆర్టీయూ ధ్యేయంగా పని చేస్తుందని ఆ సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి ఆర్.రంగారావు తెలిపారు. శుక్రవారం పీఆర్టీయూ మధిర మండల శాఖ ఆధ్వర్యంలో 2025 సంవత్సరానికి సంఘ సభ్యత్వం, జనరల్ ఫండ్ క్యాంపెయిన్ను రామచంద్రాపురం, జాలిముడి మల్లారం, సిరిపురం, మాటూరు, మర్లపాడు నిదానపురం, జిలుగుమాడు పాఠశాలల్లో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పబ్లిక్ స్కూల్ స్థాపన పేరుతో పాఠశాలలను విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.ప్రస్తుతం ఉన్న పాఠశాలలనే అభివృద్ధి చేసి, ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. సీపీఎస్ రద్దు, ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి, పోలె సుధాకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఆర్.బ్రహ్మారెడ్డి, జిల్లా బాధ్యులు సీహెచ్.వి.రవికుమార్, కొమ్ము శ్రీనివాసరావు, రాష్ట్ర బాధ్యులు ఎస్కే మదార్, తూమాటి కృష్ణారెడ్డి, నాయకులు కొలగాని ప్రసాదరావు, కె.శాంతబాబు, మల్లెల శ్రీనివాస్, ఎం.బాబు రాజా, డి.శ్యామల రావు, ఎం.నాగేశ్వరరావు, రుద్రపోగు శ్రీను, జి.కేశవులు పాల్గొన్నారు.

# రాజకీయంగా బురదజల్లేందుకే నిందారోపణలు..

# రాఘవాపూర్ మాజీ సర్పంచ్ ఆడెపు వెంకటేశం

సత్యమేవ జయతే – పెద్దపల్లి పెద్దపల్లి : పేరు ప్రతిష్టలున్న తనపై బురదజల్లి నిందారోపణల పాలు చేయాలన్న ప్రయత్నంలో భాగమే పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామ శివారులోని 5.28 ఎకరంల భూమి కొనుగోలు వ్యవహారమని రాఘవాపూర్ సర్పంచ్ ఆడేపు వెంకటేశం అన్నారు. జిల్లా కలెక్టరేట్ ముందు మా భూమిని రాఘవాపూర్ మాజీ సర్పంచ్ కబ్జా చేసి అక్రమంగా కొనుగోలు చేశాడని తల్లి కొడుకులు, గ్రామస్తులు , చేసిన ఆరోపణలపై స్పందించిన మాజీ సర్పంచ్ వెంకటేష్ బాధిత భూమిని అమ్మిన వ్యక్తితో కలిసి రాఘవాపూర్ లోని నివాసంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను భూములకబ్జాకోరును కాదని ఎవరికైనా ఏ ఆపద వచ్చినా తాను అప్పులు తీసుకోచ్చుకుని అవసరాలు తీర్చుకున్నట్లే వారికి సహాయసహకారాలు అందిస్తానని అలాంటిది సబ్బితం గ్రామానికి చెందిన రాజు శంకరయ్య భార్య సుశీల, వారి కొడుకు శంకరయ్యల మధ్య ఉన్న వివాదాలతో తనకు ఎలాంటి సంబంధలేదన్నారు.కేవలం వాళ్ల ఇంటి అసరాలు, కూతురు పెళ్లికి వారి కుటుంబ అవసరాలకు కొంత డబ్బును అప్పుగా తీసుకున్నారని, వాటిని చెల్లించమంటే శంకరయ్య తన వద్ద డబ్బు లేదని భూమి మాత్రమే ఉందని అది అమ్ముతానని చెప్పడంతో పెద్దమనుషుల సమాచారం మేరకు మరింత డబ్బు చెల్లించి భూమిని తీసుకున్నానని చెప్పారు.



అనవసరంగా తన ప్రతిష్టకు భంగం కలిగించే వారి విషయంలో కఠినంగానే వ్యవహరించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇక్కడ రాజు శంకరయ్య, మాజీ ఎంపీటీసీ తోట శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చుంచు సదయ్య, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ గజ్జలకాంతం.. అర్థం లేని ఆరోపణలు చేస్తే తెలంగాణలో తిరగనివ్వం



సత్యమేవ జయతే – కోరుట్ల కోరుట్ల : మాజీ మంత్రి కేటీఆర్ పై అర్థంలేని ఆరోపణలు చేస్తే ఖబర్దార్ గజ్జలకాంతం అని వేములవాడలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు. వేములవాడలో విలేకరుల సమావేశంలో మాజీ కౌన్సిలర్ నిమశెట్టి విజయ్ శుక్రవారం మాట్లాడుతూ కేటీఆర్ తెలంగాణ యువత యువతకు ఐకాన్, హైదరాబాద్ ఐటి పరిశ్రమను అభివృద్ధి చేసి ప్రపంచానికి చూపిన ఘనుడని అన్నారు.నాడు మంత్రి కొండా సురేఖ, నేడు నువ్వు ఇదేనా మీ కాంగ్రెస్ పార్టీ నాయకుల సంస్కృతి అని ప్రశ్నించారు. తల్లి లాంటి మహిళల పట్ల అర్థం లేని ఆరోపణలు చేస్తూ దిగజారుడు రాజకీయాలకు దర్శనం అన్నారు. ఆధారాలు ఉంటే మీడియా ద్వారా బయట పెట్టు కానీ మా నాయకుని పై అర్థం లేని విమర్శలు చేస్తే ఖబర్దార్ రాష్ట్రంలో తిరగనివ్వమని హెచ్చరించారు. ప్రజా సంఘాల పేరుతో నువ్వు చేస్తున్న బ్లాక్మెయిల్ రాజకీయాలు మాకు తెలుసునని హెచ్చరించారు.మీ కాంగ్రెస్ పార్టీ నాయకులను నీచ సంస్కృతి చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు జోగిని శంకర్, సిరిగిరి రామచందర్, కుమ్మరి శ్రీనివాస్, మాజీ సర్పంచులు సుమన్, తిరుపతి, నాయకులు దమ్మ భాస్కర్, కిరణ్, సందీప్ తదితరులు ఉన్నారు.

### జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత, రాయితీ విద్యను అందించాలి



సత్యమేవ జయతే – పెద్దపల్లి పెద్దపల్లి : జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత, రాయితీ విద్యను అందించాలని టీయూడబ్ల్యూజే(హెచ్143) ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు అంకరి ప్రకాశ్, టీయూడబ్ల్యూజే(హెచ్143) జిల్లా ఉపాధ్యక్షుడు కాల్వ రమేష్ కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీహర్షను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 451 మంది అక్రిడేటెడ్ జర్నలిస్టులు మరో 200ల మంది వరకు నాన్ అక్రిడేటెడ్ జర్నలిస్టులున్నారన్నారు.

ప్రతీ ఏడాది జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు రాయితీని కల్పిస్తూ జిల్లా విద్యాశాఖ నుంచి సర్క్యులర్ ఇస్తున్నారన్నారు. ఈ విద్యా సంవత్సరం కూడా జర్నలిస్టుకు ఉన్న ఇద్దరు పిల్లల్లో ఒకరికి ఉచితం, మరోకరికి 50శాతం రాయితీ కల్పిస్తూ సర్క్యులర్ ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. ప్రతీ జర్నలిస్టు కుటుంబంలో ఇద్దరు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఈ విధానం అమయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ను వారు కోరారు. దీనికి సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష విద్యా శాఖ అధికారులతో మాట్లాడారు.జర్నలిస్టు పిల్లలకు ఉచిత, రాయితీ విద్య అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(హెచ్ 143) నాయకులు అర్కూటి మల్లేష్, చిలారాపు కిషన్, తిరి తిరుపతిగౌడ్, మేకల సంతోష్, తిరి సుధాకర్, అనకట్ల ప్రసాద్, తూర్పాటి శ్రీనివాస్, కోయ్యడ తిరుపతియాదవ్, కత్తెర్ల తిరుపతి పాల్గొన్నారు.

## కేయూలో ప్రశాంతంగా బోధనేతర ఉద్యోగుల ఎన్నికలు



సత్యమేవ జయతే – హనుమకొండ హనుమకొండ : కాకతీయ విశ్వవిద్యాలయ బోధనేతర ఉద్యోగుల (నాన్ గెజిటెడ్ మరియు నాల్గవ తరగతి ఉద్యోగుల) సంఘాల ఎన్నికలు శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 2 గంటల మధ్య ప్రశాంతంగా ముగిసినట్లు ఎన్నికల అధికారి, పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ తెలిపారు.

క్యాంపస్, సుబేదారి కాలేజీల, కొత్తగూడెం యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ, ఖమ్మం పి.జి.కాలేజీ ఉద్యోగులు పాల్గొన్నారని, ఈనెల 21(శనివారం) ఉదయం 11 విశ్వవిద్యాలయ సెనెట్హాల్లో నాన్ గెజిటెడ్ ఉద్యోగుల, యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ కార్యాలయంలో నాల్గవ తరగతి ఉద్యోగుల ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు.

నాన్గెజిటెడ్ ఉద్యోగుల సంఘంలో అధ్యక్ష పదవీకి బి.నవీన్కుమార్, జి.నిరంజన్, ఉపాధ్యక్ష పదవీకి మహమూద్ యూనస్, పి.భాస్కర్, జనరల్ సెక్రటరీ పదవీకి వి.తిరుపతి, సయ్యద్ అక్రం, జాయింట్ సెక్రటరీ (ఆర్గనైజింగ్) పదవీకి ఎ.సతీష్బాబు, బి.రాజు, జాయింట్ సెక్రటరీ (ఆర్గనైజింగ్ మహిళా) పదవీకి బి.కృష్ణ వేణి, ఘౌసియా బేగం, సీహెచ్.దేవమ్మ, జాయింట్ సెక్రటరీ (రిక్రియేషన్) పదవీకి జి.మధుకర్, టి.ప్రభాకర్, పి.సుశీల్, ట్రెజరర్ పదవీకి సీహెచ్.ప్రవీణ్కుమార్, టి. దామోదర్ బరిలో ఉన్నట్లు, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘంలో అధ్యక్ష పదవీకి పి.గుమ్మయ్య, మెహమూద్ నిజాముద్దీన్, జాయింట్ సెక్రటరీ (ఆర్గనైజింగ్) పదవీకి మహేమ్మద్ వలిపాపా, టి. రాజేశ్వర్, జాయింట్ సెక్రటరీ (రిక్రియేషన్) పదవీకి ఎన్.ఐలయ్య, పి.వేణు, ట్రెజరర్ పదవీకి టి.తిరుమల్సింగ్, పి.రామనాధంలు బరిలో ఉన్నట్లు తెలిపారు. అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్గా పి.శ్రీధర్ వ్యవహరించగా, వివిధ కళాశాల పోలింగ్ కేంద్రాలలో సహాయ రిజిస్ట్రార్లు పోలింగ్ ఆఫీసర్లుగా వ్యవహరించిన్నట్లు, పర్యవేక్షలు కే.శ్రీనివాస్, నాన్ టీచింగ్ సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంజీఎంను తనిఖీ చేసిన వరంగల్ కలెక్టర్ సత్యశారద

సత్యమేవ జయతే – వరంగల్ వరంగల్ : వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద తనిఖీలు నిర్వహించారు. జనప్రియ, బిలియన్ హార్ట్స్ బీటింగ్ ఫౌండేషన్ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆమె ఎంజీఎం వార్డులను కలియ తిరిగారు. కార్డియాలజీ విభాగంలోని ఫిర్యాదుల పెట్టేను తెరిచి ఫిర్యాదులను పరిశీలించారు. విద్యకు, నర్సింగ్ ఆఫీసర్లు రోగుల పట్ల కటువుగా ప్రవర్తిస్తున్నారని ఉన్న పిర్యాదును వైద్యులకు, నర్సింగ్ సిబ్బందితో చదివించి, రోగులను పట్ల మానవతా దృక్పథంతో చూడాలని అన్నారు.టూ డీ ఈకో సెంటర్ ను పరిశీలించి మరమ్మత్తులో ఉన్న మరో యంత్రాన్ని అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం డైక్ సెంటర్ని పరిశీలించారు. శానిటేషన్ విధుల్లో తప్పనిసరిగా షిఫ్టుల విధానాన్ని కొనసాగించాలని ఆదేశించారు. అటెండెంట్ వెయిటింగ్ హాల్ ని పరిశీలించి, రికార్డ్స్ తనిఖీ చేశారు. అనంతరం ఓపీ విభాగంలోని అర్థోపెడిక్ విభాగంలో రోగులు వేచివున్నప్పటికీ వైద్యులు అందుబాటులో లేకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఓపీ ల్యాబ్ (47) ను సందర్శించి ఏ రోజు శాంపిల్స్ కి సంబంధించిన రిపోర్ట్స్ అదే రోజు అందించేలా పని చేయాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయానికి అవకాశంవున్న చెట్ల కొమ్మలను తొలగించాలని, ఎంసిహెచ్ వార్డు పక్కన నిరుపయోగంగావున్న బావిని పూడ్చడానికి చర్యలు చేపట్టాలని



అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్, ఆర్ఎంఓ డాక్టర్ శశికుమార్, పలు విభాగాల అధిపతులు, ఆర్డీఓ, డీఎంహెచ్ఓ, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి.. జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేష్



సత్యమేవ జయతే – హనుమకొండ హనుమకొండ : గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, వాటి భారీన పడి భావి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేష్ అన్నారు. హనుమకొండ కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ ఆదేశాల మేరకు నషా ముక్త్□ భారత్ అభియాన్ జిల్లా కమిటీ సభ్యులతో ఆయన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ డ్రగ్స్□, మాదక ద్రవ్యాల వినియోగం ప్రపంచానికి సామాజిక సమస్యగా పరిణమించిందన్నారు. దేశ అభివృద్ధిలో చోదక శక్తిగా నిలిచే యువత డ్రగ్స్□, ఆల్కహాల్, మాదక ద్రవ్యాల మత్తులో చిక్కుకొని తమ శక్తి సామర్థ్యాలు నిర్వీర్యం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. డ్రగ్స్□, మాదక ద్రవ్యాల దుర్వినియోగంతో యువత వినాశనకరంగా మారుతుందన్నారు.

ఐరాస ప్రపంచ డ్రగ్స్□ మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా జరపాలని 1987 నుండి ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్స్□ , మాదక ద్రవ్యాల వినియోగం అరికట్టేందుకు సభ్యదేశాల ప్రభుత్వాలకు హెచ్చరికలు జారీచేస్తూ మాదక ద్రవ్యాల మహమ్మారికి వ్యతిరేకంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. డ్రగ్స్□ , మత్తు పదార్థాల వినియోగం, రవాణా వల్ల ఏర్పడే దుష్ఫలితాల పట్ల ప్రజలకు పౌరసమాజానికి అవగాహన చైతన్యం కలిగించడం ముఖ్య ఉద్దేశమన్నారు. జూన్ 26న నిర్వహించే అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక అవగాహన వారోత్సవాలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

అనంతరం మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక అవగాహన జిల్లా కమిటీ సభ్యులు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, జిల్లా సంక్షేమ అధికారి జే జయంతి, నార్కోటిక్స్□ డీఎస్పీ సైదులు, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, సామాజిక కార్యకర్త ఈవీ శ్రీనివాసరావు, ఎఫ్ఆర్ఓ రవికృష్ణ, హోప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఆచార్య, హెల్పింగ్ హ్యాండ్ డి అడిక్షన్ కేంద్రం రాము తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి పాఠాలు





సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : నల్లగొండ పట్టణ కేంద్రంలోని ఆర్పీ రోడ్డులో గల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల నోటీస్ బోర్డులో పొందుపర్చిన వివరాలను, కోర్సులు, విద్యార్థుల వివరాలను ప్రిన్సిపాల్ సుధారాణిని అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి నేరుగా తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినులతో మామేకమైన సబ్జెక్ట్ వివరాలు అడిగి తెసుకున్నారు.అనంతరం విద్యార్థులు మానసికంగా, శారీరకంగా అభివృద్ధి చెందేలా చక్కటి మోటివేషన్ పాఠ్యాంశాలను బోధించి అందరిని అబ్బుర పరిచారు. అనంతరం కళాశాల ఆవరణను పరిశీలించి కావాల్సిన వసతులను అడిగి తెలుసుకున్నారు. 2024–25లో కళాశాల టాపర్స్‌గా నిలిచిన విద్యార్థినులు సూఫియా (సీఈసీ 485), శిరిష (హెచ్ఈసీ 475), రిషి (ఎంపీసీ 458), స్వాతిక, తహూర ఫిరదౌసి (బైపీసీ 410) కు బహుమతులు అందచేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

# జలమండలి ఎండీ అశోక్ కుమార్ రెడ్డితో ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి భేటీ



సత్యమేవ జయతే – ఉప్పల్ ఉప్పల్ : ఖైరతాబాద్‌లోని వాటర్ వర్క్స్ కార్యాలయంలో జలమండలి ఎండీ అశోక్ కుమార్ రెడ్డిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని మోడీ విస్టాలో వాటర్ బిల్స్ అధికంగా వస్తున్నాయని, నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అశోక్‌కుమార్‌రెడ్డికి వివరించారు.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. చర్లపల్లి డివిజన్ మోడీ విస్టాలో వాటర్ బిల్స్ అధికంగా రావడంతో పాటు బిల్లులు ఇష్టారాజ్యంగా వేస్తున్నారని ఎండీ దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పదించారు. సమస్యను పరిష్కారించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన దశలవారిగా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలో మంచినీటి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నేమూరి మహేశ్‌గౌడ్, మోడి విస్టా సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, కాలనీవాసులు వీరబ్రహ్మాచారి, కృష్ణారావు, నర్ర వీరభద్రరావు, భాస్కర్, భరణి పాల్గొన్నారు.

# సంక్షేమపథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి : ఎమ్మెల్యే వంశీకృష్ణ



సత్యమేవ జయతే – అచ్చంపేట అచ్చంపేట : కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామాలలో ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. కుంట గ్రామ శివారులో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అర్హుల నుంచి డబ్బులు వసూలు చేస్తే పార్టీ, ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రానున్న ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల కోసం నాయకులు కార్యకర్తలు సమిష్టి కృషితో అభ్యర్థులను గెలిపించాలని ఆయన సూచించారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్లలోనూ నిజమైన పేదలకు అర్హులకు గుర్తించి వారికి ఇళ్లను ఇవ్వాలని సూచించారు. గ్రామాలలో నాయకులు, కార్యకర్తల మధ్యలో ఉన్న మనస్పర్థలను పక్కనపెట్టి పార్టీ విజయం కోసం పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అందరు పనిచేయాలని సూచించారు. గ్రామాలలో పథకాలలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కార్యకర్తలకు ఆయన సూచించారు. కార్యక్రమంలో నాయకులు గిరి వర్ధన్ గౌడ్, కాశన్న యాదవ్, సుధాకర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నిరంజన్ గౌడ్, మాసన్న, పద్మమ్మ, రాధాకృష్ణ, రాంప్రసాద్ గౌడ్, చందు, సైదులు, ఖదీర్, శివ గౌడ్, ఎల్లస్వామి, మహమ్మద్, దశరథం, కృష్ణయ్య కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా గిరిజన వసతి గృహా ప్రవేశాలకు విద్యార్థుల ఎంపిక






సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : జిల్లా కేంద్రంలోని గిరిజన విద్యార్థి వసతి గృహంలో ప్రవేశాల కోసం శుక్రవారం స్థానిక గిరిజన వసతి గృహం ఆవరణలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి చత్రునాయక్ సమక్షంలో డ్రా తీశారు. మొత్తం 34 సీట్లలో బాలురు, బాలికలకు రిజర్వేషన్ ప్రకారం లాటరీ తీసి వసతి గృహంలో అడ్మిషన్ ఇచ్చారు. అయితే గత సంవత్సరం గిరిజన వసతి గృహంకి 100 సీట్లు ఉండగా ప్రస్తుతం కేవలం 34 సీట్లు మాత్రమే కేటాయించడంతో సీట్ల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టర్‌ను, గిరిజన అధికారులను సీట్లు ఎందుకు తగ్గించారని ప్రశ్నించారు.

కేవలం 34 సీట్లు మాత్రమే కేటాయించడం అన్యాయమన్నారు. 184 దరఖాస్తులు వస్తే 34 సీట్లు ఇవ్వడం వల్ల సీటు రానివారు ఎటు పోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వానికి నివేదిక పంపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎల్ఎం, డి వి నాయక్, ఏఓ పార్థసారథి, ఏ టి డి వో శ్రీనివాస్, వార్డెన్ రామకృష్ణ, సూపరింటెండెంట్ అతిక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి నాయకుడు సక్రునాయక్ పాల్గొన్నారు

## సమాజ సేవకు యువత ముందుకు రావాలి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



సత్యమేవ జయతే – మల్కాజిగిరి మల్కాజ్‌గిరి : సమాజ సేవకు యువత ముందుకు రావాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నేరేడ్‌మెట్‌లోని ప్రభుత్వ మండల ప్రాథమిక స్కూల్లో విద్యార్థులకు బుక్స్, యూనిఫామ్, పెన్సిల్ కిట్లను ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. యువకులు సమాజ సేవ చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది యువత ముదుకువస్తారని ఆశిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం ఎంతో నాణ్యంగా ఉందని ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరే వారి సంఖ్య పెరుగుతోందని, బడిబాట కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసారని అన్నారు. విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్ తో పాటు మధ్యాహ్నం భోజనం ప్రభుత్వం ఉచితంగా అందిస్తుండడంతో చాలామంది విద్యార్థులు స్కూళ్లలో చేరుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. స్థానిక యువకులు వినీత్, జగదీశ్, సాయి విద్యార్థులకు అవసరమైన కిట్ లను ఉచితంగా అందజేసిన యువకులను అభినందిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయప్రద, నాయకులు బద్దం పరశురాం రెడ్డి, రాము యాదవ్, శ్రీనివాస్, గుత్తి చందు తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే

శుక్రవారం 20 జూన్ 2025

## ప్రాజెక్టు ఉన్నా నీరు రాదన్నా..

## జహీరాబాద్, న్యాల్‌కల్ రైతులకు అందని సాగు నీరు



సత్యమేవ జయతే – జహీరాబాద్ జహీరాబాద్ : సంగారెడ్డి జిల్లాలోని పెద్ద ప్రాజెక్టులలో ఒకటైన జహీరాబాద్ మండలం కొత్తూర్ (బి) నారింజ వాగు ప్రాజెక్టు నీటితో కళకళలాడుతోంది. వందలాది ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టు పట్ల ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. వర్షాకాలంలో కురిసే వర్షాలతో నారింజ వాగు ప్రాజెక్టులోని జహీరాబాద్, న్యాల్‌కల్, కోహీర్, ఝరాసంగం మండలాల పరిధిలోని వాగులు, వంకలు, చెక్‌డ్యాంల ద్వారా వరద నీరు భారీగా తరలివస్తుంది.

ఫలితంగా ప్రాజెక్టు గేట్ల మీదుగా వరద నీరు కర్ణాటక వైపు తరలివెళ్తుంది. జహీరాబాద్ ప్రాంతంలోనే పుట్టినా నారింజ వాగు ఇక్కడి రైతులకు ఉపయోగపడుతున్నది చాలా తక్కవ. సాగు నీరు అందించేందుకు ఏర్పాటు చేసిన కాలువలు సక్రమంగా లేకపోవడంతో చివరి అయకట్టుకు నీరందించే పరిస్థితి లేదు. ప్రాజెక్టులో నీరు పుష్కలంగా ఉన్నా కాల్వల ద్వారా అందిస్తే పంటలను పండించుకోవచ్చన్న రైతుల ఆశలు తీరండం లేదు.

ప్రాజెక్టులో నుంచి వృథాగా కర్ణాటకకు ప్రాంతానికి తరలిపోతున్న జలాలను కొంత మేర సద్వినియోగం చేసుకునేందుకు జహీరాబాద్ మండలంలోని కొత్తూర్ (బి) గ్రామ శివారులో గల నారింజ వాగుపై 1970 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మించింది. 1971లో ప్రాజెక్టు కింద 15 కిలో మీటర్ల దూరం కుడి, ఎడవ కాల్వలను తవ్వించి ప్రారంభించింది. ఈ ప్రాజెక్టు కింద న్యాల్‌కల్, జహీరాబాద్ మండలాల పరిధిలోని 3,500 ఎకరాలకు సాగునీరు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

అయినప్పటికీ ఏ కాల్వ కూడా సాగుకు అనువుగా లేకుండా పోయింది. దీంతో ఆయా మండలాల పరిధిలోని గ్రామాల్లో గుంట భూమికి సాగునీరు పారిన దఖలాలు లేవు. ఈ ప్రాజెక్టు నీటి సామర్థ్యం 85 మిలియన్ క్యూబిక్ ఫీట్స్ ఉంది. గత ప్రభుత్వ పాలనలో చేపట్టిన జన్మభూమి, జలయజ్ఞం, మిషన్ కాకతీయ ఫథకాలు కూడా ప్రాజెక్టు దశను మార్చలేకపోయాయి. దీంతో ఏటా వర్షాకాలం ప్రారంభంలోనే ప్రాజెక్టు వరదనీటితో నిండిపోయి గేట్లపై నుంచి వృథాగా కర్ణాటకవైపు వెళ్తుంది.


ఈ నీరు కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లాలోని కరింజ వాగు ప్రాజెక్టులోని చేరుతుంది. అక్కడి రైతులకు సాగుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. 2012 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం రూ.5.77 కోట్లతో ప్రాజెక్టు షటర్లు, కట్ట మరమ్మత్తులను చేయించింది. 2015 సంవత్సరంలో ప్రాజెక్టు కింద అయకట్టుకు నీరందించేందుకు కుడి, ఎడవ కాల్వల మరమ్మత్తుల పనులు అసంపూర్తిగా చేపట్టి వదలివేశారు. మూడు సంవత్సరాల క్రితం రూ.18 లక్షలతో ప్రాజెక్టులో పూడికతీత పనులు నామమాత్రంగానే చేశారు.

వివిధ కారణాలతో ప్రాజెక్టును పట్టించుకోకపోవడం, కాల్వల నిర్మాణం తదితర మరమ్మత్తు పనులను చేపట్టకపోవడం వల్ల ఈ ప్రాంత రైతులకు ఏ మాత్రం ఉపయోగం లేకుండా పోతుంది. ప్రతి ఏటా ప్రాజెక్టులోకి వరద నీరు రావడం.. వృథాగా కర్ణాటక వైపు వెళ్లిపోవడం జరుగుతోంది. అయినా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి ప్రాజెక్టు మరమ్మత్తులు చేపట్టాలని వినతి పత్రాన్ని అందజేశారు.

సంబంధిత అధికారులు ప్రాజెక్టు మరమ్మత్తుల కోసం రూ.14 కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించడంతో ఆయా మండలాల రైతుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. కానీ ప్రభుత్వం ప్రాజెక్టు పూడికతీత, మరమ్మత్తులకు నిధులను మంజూరు చేయలేదు. వేసవికాలం ముగిసి వర్షాకాలం ప్రారంభమైనా ప్రాజెక్టులో పూడికతీత, మరమ్మత్తు పనుల ఊసేలేకపోవడం రైతులను నిరాశపరిచింది. అయినప్పటికీ దశాబ్దాలుగా ప్రాజెక్టు కింద ఆయకట్టు సాగుకు నోచుకోకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కర్ణాటకకు వృథాగా పోతున్న వరదనీటిని అరికట్టి, ప్రాజెక్టులో పూడికతీత పనులు చేపట్టి, కాల్వలకు మరమ్మతు పనులు చేయించి సాగుకు నీరందించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## అసంపూర్తిగా ఇందిరమ్మ మోడల్ ఇల్లు..

## నిధుల లేమా? అధికారుల నిర్లక్ష్యమా?



సత్యమేవ జయతే – జహీరాబాద్ జహీరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నత్తనడకన సాగుతోంది. ప్రతి మండల కేంద్రంలో మోడల్ ఇల్లు నిర్మించి.. గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ఆదర్శంగా నిలవాలనే ఆశయం నీరుగారిపోతోంది. అందుకు నిధుల కొరతా? లేదంటే అధికారుల నిర్లక్ష్యమా? అనేది తెలియడం లేదు. మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇల్లు అసంపూర్ణంగానే మిగిలిపోయింది.

స్లాబు, గోడల వరకూ పూర్తయినప్పటికీ తలుపులు అమర్చకపోవడంతో ఆ ఇల్లు పశువులకు, వీధి శునకాలకు ఆశ్రయంగా మారింది. వివిధ పనుల నిమిత్తం తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే వాళ్లు ఈ ఇంటి ఆవరణను మూత్రశాలగా ఉపయోగించుకోవడంతో పరిసరాలంతా దుర్వాసన వెదజల్లుతున్నాయి. అంతేకాదు చుట్టుపక్కల చెట్ల పొదలు, ముళ్లు పెరిగాయి. గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు.. మోడల్ ఇల్లును ఇలా నిర్లక్ష్యం చేయడాన్ని పలువురు విమర్శిస్తున్నారు. కనీసం ఇప్పటికైనా స్పందించాలని.. ఆ ఇల్లును పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## టోలిచౌకిలో అక్రమంగా నివసిస్తున్న విదేశీయులు.. పోలీసుల కార్డెన్ సెర్చ్‌లో వెలుగులోకి సంచలన విషయాలు!

గత ఏప్రిల్ నెలలో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలర్ట్ అయ్యాయి. దేశంలో ఇలాంటి అవాంచనీయ ఘటనలు మళ్లీ తలెత్తకుండా కట్టుదిట్టమైన భద్రద చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న విదేశీయులపై గుర్తించి.. వారిని తిరిగి పంపించే అంశంపై దృష్టి పెట్టాయి. అందులో భాగంగానే శుక్రవారం హైదరాబాద్‌లోని టోలిచౌకి పీఎస్ పరిధిలో సౌత్ వెస్ట్ పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో ఈ కార్డెన్ సర్చ్‌తో పాటు కమ్యూనిటీ కాంటాక్ట్‌ను నిర్వహించగా వీసాల గడువు పూర్తయిన తర్వాత కూడా ఉంటున్నటువంటి విదేశీయులను గుర్తించారు.సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు ఈ కార్డెన్ సెర్చ్‌ను నిర్వహించారు. ఈ తనిఖీల్లో 18 మంది విదేశీయులు వీసాలు గడువు పూర్తయినా కూడా ఇండియాలోనే ఉన్నట్లు గుర్తించారు. వీరు మెడికల్ ఎమర్జెన్సీ, స్టూడెంట్ వీసాల మీద 2023లో ఇండియాకు వచ్చిన వీరు వీసాల గడువు పూర్తైనా తిరిగి తమ దేశాలకు వెళ్లకుండా ఇక్కడే స్థిరపడి జీవనం సాగిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. వీరందరూ కెన్యా, నైజీరియా, ఈటోపియా, సోమాలియా దేశాలకు చెందిన వారిగా పోలీసులు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర సంస్కృత సారథి చైర్మన్ డా.వి.వి. వెన్నెల గద్దర్ నుకలిసి పుష్పగుచ్చం అందించినదళిత బహుజన సంఘాల నాయకులు

**మెదక్ జిల్లాకు గద్దర్ అన్న నామకరణం చేయాలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన**

**దళిత రత్న డా.ఏర్పుల శ్రీనివాస్.. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు**

**డా.పిల్లుట్ల స్వామి, పి.ఎస్.పి. ఫౌండేషన్ జాతీయ చైర్మన్**

**బొమ్మల మైసయ్య, రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్రం**



హైదరాబాద్ సత్యమే జయతి న్యూస్ జూన్ 20 తెలంగాణ రాష్ట్ర బ్యూరో:హైదరాబాదులోని సాంస్కృతిక సారథి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ వి.వి వెన్నెల గద్దర్ ను కలిసి దళిత బహుజన సంఘాల ద్వారా శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానించి ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దళితరత్న జాతీయ గద్దర్ అన్న అవార్డు గ్రహీత డా.ఏర్పుల శ్రీనివాస్, పి.ఎస్.పి.ఫౌండేషన్ అంతర్జాతీయ చైర్మన్ డా. పిల్లుట్ల స్వామి, మాలల హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దళిత రత్న బొమ్మల మైసయ్య, ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ డా.వి.వి. వెన్నెల గద్దర్ తో మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో ప్రజా హక్కుల కోసం ఉద్యమించిననేత, ప్రజా గాయకుడిగా, అలుపెరుగని పోరాటం చేసిన సామాజిక ఉద్యమ విప్లవ సూర్యుడు మన గద్దర్ అన్న తనయురాలిగా గద్దర్ అన్న అడుగుజాడల్లో నడుస్తూ సమాజానికి స్ఫూర్తిని నిచ్చేందుకు కంకణ బద్ధులైనందుకు దళిత బహుజన సంఘాల తరఫున ప్రత్యేక అభివందనాలు తెలియజేస్తున్నామన్నారు, గ్రామీణ ప్రాంతాలలో జానపదాలకు జీవం పోస్తూ భారతదేశ సంస్కృతి సంప్రదాయాలని జానపద కళల ద్వారా ప్రపంచ స్థాయిలో గొప్ప గుర్తింపును తీసుకొస్తున్న, జానపద ప్రజా గాయకులకు వారి సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక గౌరవ పురస్కారాన్ని అందించుటకు నిర్ణయాలు తీసుకోవాలని, పాటే ప్రాణంగా అరకొర జీతాలు తీసుకుని తెలంగాణ సాంస్కృతిక సారథిలో జానపద కళలను విస్తృతస్థాయిలో ప్రదర్శిస్తూ ప్రభుత్వపరమైనటువంటి సంక్షేమ పథకాలను కార్యక్రమాలను విజయవంతం చేస్తున్న సాంస్కృతిక కళాసారథులకు మన గద్దర్ అన్న అవార్డ్స్ ని ప్రదానం చేయాలని కోరుతూ, అంతర్జాతీయ స్థాయిలో కాలికి గజ్జ కట్టి గొంగడి భుజాన వేసుకొని చేతిలో పంచశీల కర్రను పట్టి ప్రజా శ్రేయస్సు కోసం ప్రజా హక్కుల కోసం మహనీయుల ఆశా సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నతమైనటువంటి ప్రజా గాయకుడు, ప్రజాయుద్ధనౌక మన గద్దర్ అన్న పేరును మెదక్ జిల్లాకు నామకరణం చేయాలని, జిల్లా కేంద్రాలలో అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ అన్న విగ్రహ ప్రతిష్టాపన చేయాలని ఈ విషయమై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి దళిత బహుజన సంఘాల ద్వారా మా విన్నపాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి నెరవేర్చాలని దళిత బహుజన సంఘాల నేతలు ఈ సందర్భంగా కోరడం జరిగింది.

## హైదరాబాద్ ట్రాఫిక్ సమస్య కట్టడిపై అధికారుల ఫోకస్

హైదరాబాద్‌లో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు ప్రారంభమయ్యాయ్. గతంలో అంతా మాన్యువల్‌గా నడిచిన వ్యవస్థను కొన్నాళ్ల క్రితం ఆటోమేషన్‌లోకి తీసుకొచ్చారు. ఆ ఆటోమేషన్ వల్ల కొత్త సమస్యలు తలెత్తడంతో ఇప్పుడు మరో అధ్యయనం మొదలైంది. మరోవైపు డ్రోన్లు, హైరైజ్ కెమెరాలనూ వాడాలని డిసైడయ్యారు. అసల %భాగ్యనగరంలో ట్రాఫిక్ కష్టాలు అన్నీఇన్నీ కావు%ొా%! ప్రస్తుతం హైదరాబాద్‌లో నాలుగు రకాల సమస్యలను వాహనదారులు ఎదుర్కొంటున్నారు. అందులో మొదటిది మాన్యువల్ నుంచి ఆటోమేషన్‌కి సిగ్నలింగ్ వ్యవస్థ మారడం. డిపార్ట్‌మెంట్‌లో మ్యాన్ పవర్ తక్కువగా ఉండటంతో ఈ ఆటోమేషన్‌కి మొగ్గుచూపారు. దీంతో రెడ్ అండ్ గ్రీన్ సిగ్నల్స్‌కి ఓ టైమ్‌ని సెట్ చేస్తే చాలు పని అయిపోయినట్లే. సెట్ చేసిన టైమ్‌ని పట్టి సిగ్నల్స్ పడుతుంటాయి. ఇక్కడ ట్రాఫిక్స్ పోలీసుల అవసరం లేదు. ఏవైపు నుంచి ఎంత ట్రాఫిక్ వస్తుందో%ొా% ఎటువైపు వాహనాలు ఎక్కువగా వెళ్తున్నాయో అనవసం. దీంతో వాహనదారులకు చిర్రెత్తుతోంది.

ఇక రెండో సమస్య%ొా% అడ్డగోలు సిగ్నలింగ్ డ్యూరేషన్. ఏ ట్రాఫిక్ దగ్గరైనా 180 నిమిషాలకు మించి రెడ్ సిగ్నల్ ఉండకూడదన్నది ఒక రూల్. ఆయితే ఆ 180 సెకన్లు దాటిన తర్వాత గ్రీన్ లైట్ ఎంత సేపు ఉంటోందో తెలుసా.. కేవలం 30 సెకన్లు. కొన్నిచోట్ల అయితే 15, 20 సెకన్లు కూడా ఉంటోంది. ఫలితంగా రయ్యిన వెళ్లిపోవాల్సిన చోట కూడా 4 సిగ్నళ్ల సమయం వేచి ఉండాల్సిన పరిస్థితులు రావడంతో వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు.ఇక మూడోది యూటర్న్‌లు. చాలాచోట్ల సిగ్నల్స్ తీసేసి%ొా% కొద్ది దూరంలో %ఖ% టర్న్‌లు ఏర్పాటు చేయడం సమస్యకు పరిష్కారంగా పోలీసులకు కనిపించింది. అయితే ఒక్కోసారి కిలోమీటర్‌పైన వెళ్తే గానీ.. %ఖ% టర్న్ ఉండకపోవడంతో అక్కడ ట్రాఫిక్ జామ్‌లు తప్పడంలేదు. ఇది కొంత మేర సత్ఫలితాన్నిస్తున్నా%ొా% ఎక్కడ యూ టర్న్‌లు అప్లై చేయాలో, ఎక్కడ చేయకూడదో పూర్తి అధ్యయనం జరగకపోవడం ఇబ్బందిపెడుతోంది. ఇక నాలుగోది ఫుట్‌పాత్‌ల ఆక్రమణ. వీటి వల్ల కూడా ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం



అవుతున్నాయి. అయితే రోప్ అనే వ్యవస్థ ద్వారా ఆ ఆక్రమణలను విజయవంతంగా తొలగించించారు. ఫలితంగా 18 కిలోమీటర్ల వేగం ఇప్పుడు 26కి పెరిగింది. అయినా అక్కడక్కడా ఇబ్బందులు తలెత్తూనే ఉన్నాయి.

ఇకీ నాలుగు సమస్యలపై అద్యయనం చేసిన అధికారులు%ొా% ఓ రెండు సొల్యూషన్స్‌పై వర్కౌట్ చేస్తున్నారు. అందులో ఒకటి.. డ్రోన్ కెమెరాలు వాడడం. వీటిల్లో ఒకటి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ దగ్గర ఏర్పాటు చేస్తారు. మరొకటి ఐటీ కారిడార్‌లో వాడబోతున్నారు. ఇంకొకటి కంట్రోల్ రూమ్‌లో అందుబాటులో ఉంటుంది. సో ఈ డ్రోన్లు ఇచ్చే సమాచారం ఆధారంగా అప్పటికప్పుడు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తారు. ఇక రెండో ప్రయత్నం%ొా% ముఖ్యమైన కూడళ్లలో భారీ భవంతులపై హైరైజ్ కెమెరాలను ఏర్పాటు చేయడం. 360డిగ్రీస్‌లో తిరుగుతూ లాంగ్ డిస్టెన్స్‌ను కూడా కవర్ చేస్తూ ట్రాఫిక్ దృశ్యాల్ని చూపిస్తుంటాయి హైరైజ్ కెమెరాలు. దీంతో అప్పటికప్పుడు ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకునే అవకాశం దొరుకుతుంది. ఇదే విషయాన్ని చెప్పారు నగర సీపీ సీవీ ఆనంద్. ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. త్వరలోనే మంచి రిజల్ట్స్ చూస్తారన్నారు. మొత్తంగా%ొా% అధికారులు వర్కౌట్ చేస్తున్న కొత్త పద్ధతులు ఎలాంటి రిజల్ట్స్ ఇస్తాయన్నది తెలియాలంటే కాస్త ఆగాల్సిందే.మరిన్ని తెలంగాణ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..

## కొట్లాడితే ఏమొస్తుంది.. కూర్చుని మాట్లాడుకుంటే పోలా..

కొట్లాడితే ఏమొస్తుంది.. కూర్చుని మాట్లాడుకుంటే పోలా.. బేసిన్‌లో నీళ్లకు భేషజాలు ఎందుకు?: సీఎం రేవంత్ కొట్లాడుకుంటే ఏమొస్తుంది? కూర్చుని పరిష్కరించుకుంటే సరిపోద్ది కదా. బేషజాలకు పోతే ఏమొస్తుంది. బేసిన్ల లెక్కలు తేల్చుకోవడమే కదా కావాల్సింది. రండి.. మాట్లాడుకుందాం.. నీటి వాటాలపై క్లారిటీకి వద్దామంటూ.. ఆంధ్రప్రదేశ్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య తెగని పంచాయితీని పరిష్కరించుకుందామన్నారు. కొట్లాడుకుంటే ఏమొస్తుంది? కూర్చుని పరిష్కరించుకుంటే సరిపోద్ది కదా. బేషజాలకు పోతే ఏమొస్తుంది. బేసిన్ల లెక్కలు తేల్చుకోవడమే కదా కావాల్సింది. రండి.. మాట్లాడుకుందాం.. నీటి వాటాలపై క్లారిటీకి వద్దామంటూ.. ఆంధ్రప్రదేశ్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానిస్తున్నారు.తెలుగు రాష్ట్రాల మధ్య తెగని పంచాయితీ ఏదైనా ఉందంటే.. అది జల జగడమే. గోదావరి, కృష్ణా నదిపై ప్రాజెక్టులు, నీటి కేటాయింపుల విషయంలో మొదటి నుంచీ వివాదాలు కొనసాగుతున్నాయి. ఇప్పుడు ఏపీ బనకచర్ల ప్రతిపాదనతో జల జగడం మరింత ముదిరింది. ఈ ప్రాజెక్ట్‌తో ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదని ఏపీ వాదిస్తున్నప్పటికీ.. తెలంగాణలో పార్టీల మధ్య యుద్ధమే నడుస్తోంది. బనకచర్లను అడ్డుకుని తీరాలనే లక్ష్యంతో ఉన్నాయి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు. ఈ విషయంపై కేంద్రాన్ని




సైతం సంప్రదించింది రేవంత్ రెడ్డి సర్కార్. ఈ విషయంలో ఓ వైపు పోరాటం చేస్తూనే.. మరోవైపు రాజీకి సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు.జల వివాదాలపై ఏపీతో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి అంటటున్నారు. గొడవలు పెట్టుకోవడం కాదు.. చర్చలే తమకు మొదటి ప్రాధాన్యత అంటున్నారు. అవసరమైతే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని తానే ఆహ్వానిస్తానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఒక్క రోజు కాదు.. అవసరమైతే 4 రోజులైనా కూర్చొని చర్చించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందన్నారు. చర్చలపై విమర్శలు వచ్చినా పట్టించుకోనంటున్నారు. జూన్ 23న కేబినెట్ సమావేశం తరువాత ఏపీని చర్చలకు పిలుస్తామంటున్నారు. ఏపీతో వివాదాలు కోరుకోవడం లేదు. అలాగని ఎవరి కోసమో తమ హక్కులను వదులుకునేది లేదని సీఎం రేవంత్ తేల్చి చెప్పారు.

బనకచర్లపై కేంద్రాన్ని సంప్రదించక ముందే తెలంగాణతో ఏపీ చర్చించి ఉంటే ఈ వివాదం ఉండేదే కాదన్నారు. ఏపీ ప్రభుత్వ వైఖరి బీఆర్ఎస్‌కు ఆయుధంగా మారిందన్నారు. చర్చల ద్వారానే నీటి వివాదాల పరిష్కారమవుతాయన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రుల స్థాయిలో చాలా అంశాలపై చర్చించామన్నారు. నీళ్ల పంచాయితీపై జూలై 6, 7 తేదీల్లో మళ్లీ ఢిల్లీకి వెళ్తానని రేవంత్ అన్నారు.

ఇక బీఆర్ఎస్‌పైనా విమర్శలు గుప్పించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఎన్నికల్లో గెలుపు కోసం గోదావరి నీటిపై రాజకీయం చేయాలని బీఆర్ఎస్ భావిస్తోందన్నారు. అధికారం పోయిన అసహనంలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతున్నారన్నారు. ఇప్పుడు పండుతున్న పంటలకు కాళేశ్వరానికి సంబంధం లేదన్నారు. తెలంగాణకు కేసీఆర్, హరీష్‌రావు అన్యాయం చేశారని ఆరోపించారు. కాళేశ్వరం పూర్తి కావాలంటే రూ.2 లక్షల కోట్లు కావాలన్నారు రేవంత్. ఇప్పటి వరకు రూ.98వేల 902 కోట్ల బిల్లులు చెల్లించామని.. ఇంకా బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు.

# గీతా జయంతి సందర్భంగా..

# గీతామృత స్నానం

**'సకృద్ గీతామృత స్నానం సంసార మల నాశనం' అని 'గీతా మహాత్మ్యం' పలుకుతున్నది. అంటే, 'భగవద్గీత' అనే అమృత జలంతో స్నానం చేసేవారికి సంసార మలం నశించిపోతుంది. కామక్రోధ లోభమోహ మదమాత్సర్యాలే మనిషికి ఆరు శత్రువులు. వాటివల్లనే శోకమోహాలు కలుగుతాయి. ఫలితంగా జన్మమృత్యు పరంపర కొనసాగుతుంది. 'గీతామృత స్నానం' ఆ సంసార మలాన్ని తొలగిస్తుంది. 'గీతా గంగోదకం పీత్వా పునర్జన్మ నవిద్యతే' అనికూడ 'గీతా మహాత్మ్యం' పలికింది. అంటే, గీతా గంగాజలాన్ని తాగేవారికి పునర్జన్మే ఉండదు.**





శ్రీకృష్ణ భగవానుడు 'గీతా సందేశం' మధ్యమధ్యలో దాని మహిమను పదేపదే చెప్పాడు. 'ఇదం తు తే గుహ్యతమం ప్రవక్ష్యామ్యనసూయవే'. 'అర్జునా! నువ్వు నాపట్ల ఏనాడూ అసూయ లేనివాడవు. కనుక, ఈ పరమగుహ్యమైన జ్ఞానాన్ని, అనుభూతిని నేను నీకు చెబుతున్నాను' (భగవద్గీత: 9-1) అన్నాడు.

అంటే, 'గీతా సందేశం అత్యంత రహస్యమైందని, అసూయా రహితుడైన కారణంగా అర్జునునికి తాను చెబుతున్నానని' భగవంతుడు అన్నాడు. 'పరం భూయ ప్రవక్ష్యామి జ్ఞానానాం జ్ఞానముత్తమమ్' (భగవద్గీత: 14-1) అని మరొక చోట అన్నాడు. అంటే, 'దేనిని తెలిసికొని మునులందరు పరమసిద్ధిని పొందారో.. ఆ సమస్త జ్ఞానంలో ఉత్తమమైన, పరమోత్కృష్టమైన జ్ఞానాన్ని తిరిగి నేను చెప్పబోతున్నాను'.

**ఇదే గీతా మహిమ.**

భగవంతుడు చేసిన గానమే భగవద్గీత. 'యుద్ధంలో బంధుమిత్రులను, గురువులను వధించి పొందే విజయం తనకు వద్దని' అర్జునుడు తీవ్ర దుఃఖితుడై కర్తవ్య విముఖతను ప్రదర్శించాడు. అప్పుడు అతనిలో తిరిగి 'కర్తవ్య పరాయణత్వాన్ని' నింపడానికి శ్రీకృష్ణ భగవానుడు చేసిన గానమే 'భగవద్గీత'. అది విన్న అర్జునుడు తన మోహాన్ని, దుఃఖాన్ని, సందేహాలను విడిచిపెట్టి యుద్ధం చేశాడు. చివరకు సంపూర్ణ విజయం సాధించాడు. అందుకే, భగవద్గీత 'విజయగీతి'గా ప్రఖ్యాతి చెందింది. ఇది అర్జునుణ్ని 'అనూహ్య విజయం వైపు'కు నడిపించింది. మానవాళిని కూడా ఓటమినుండి విజయం వైపుకు నడిపించే దివ్య సందేశమే 'భగవద్గీత'.

**సంపూర్ణ వెలుగులు**

సందేహాలు, సమస్యలు చుట్టుముట్టినప్పుడు మనిషి తనకంటే ఉన్నతుడైనవాడని భావించే మరొక మనిషిని ఆశ్రయిస్తాడు. ఆ వ్యక్తి పలికే సలహాలను పాటించే ప్రయత్నమూ చేస్తాడు. అతడు బద్ధుడై ఉంటాడు కనుక, అతని మాటలు పూర్తిగా లాభకరమవుతాయనీ చెప్పలేం. మనిషి సత్త్వరజస్తమో గుణాలతో బంధితుడై ఉంటాడు. 'జన్మమృత్యు జరావ్యాధుల'నే నాలుగు కష్టాలతో బంధితుడై ఉంటాడు. ఆకలిదప్పులు వంటి ఆరు క్లేశాలూ అతణ్ణి కట్టి పడేస్తాయి. అన్నిటికీ మించి అతడు నాలుగు దోషాల నడుమ బంధితుడై ఉంటాడు. అవి: పొరపాట్లు చేయడం (ప్రమాద), మోహానికి గురికావడం (భ్రమ), అసమగ్రమైన ఇంద్రియాలను కలిగి ఉండటం (కరణ పాటవ), మోసప్రవృత్తిని కలిగి ఉండటం (విప్రలిప్స). ఇవి బద్ధమనిషిని పీడించే నాలుగు దోషాలు. అందుకే, అతడు పలికే మాటలు సంపూర్ణం, కాలాతీతం, సార్వజనీనం కాలేవు. అయితే, భగవంతుడు పూర్ణుడు, గుణాతీతుడు, నాలుగు దోషాలకు అతీతుడు కాబట్టి, ఆయన వాక్కు కాలాతీతం, దేశాతీతమై ఉంటుంది. సర్వకాల సర్వావస్థలకూ అది అన్వయమవుతుంది. భగవద్వాణియైన భగవద్గీత ఈ రకంగానే 'కాలాతీత సందేశం' అయింది. 'శ్రుణు మే పరమం వచః. నా ఉత్తమమైన సందేశాన్ని విను' అని శ్రీకృష్ణుడు అర్జునునికి గీతా సందేశం మధ్యలో చెప్పాడు. భగవద్వాణి మనకు జీవితంలో సంపూర్ణ వెలుగులను ప్రసాదిస్తుంది.

**మూడు రహస్య జ్ఞానాలు**

'భగవద్గీత'లో మూడు రహస్యాలు వున్నాయి. అవి: రహస్యం, రహస్యతరం, రహస్యతమం. 'ఈ జగత్తులో తాను అవ్యక్త రూపంలో వ్యాపించి ఉన్నానని' శ్రీకృష్ణ భగవానుడు 'గీతా సందేశం'లో చెప్పాడు. ఇది రహస్య జ్ఞానం. ప్రతి జీవి హృదయంలో తాను పరమాత్ముని రూపంలో నిలిచి ఉండి, అతని జీవనగతులను నిర్దేశిస్తున్నానని, ఎవరైతే ఆ రూపాన్ని శరణు పొందుతారో వారు పరమశాంతిని, పరమపదాన్ని సైతం పొందగలరని' గీతాచార్యుడు ఉద్ఘాటించాడు. ఇది 'రహస్యతర' జ్ఞానం. అయితే, తననే స్మరించడం, తనకు భక్తులు కావడం, తనను పూజించడం, నమస్కరించడమనేది 'రహస్యతమ' జ్ఞానమని శ్రీకృష్ణుడు అన్నాడు. 'సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ. సమస్త ధర్మాలను త్యజించి కేవలం నన్ను శరణు పొందు' అని శ్రీకృష్ణుడు పలికిన విషయమే 'రహస్యతమ' జ్ఞానం.

**అణువణువునా భగవత్ప్రేమ**

భగవంతుడు నిరాకార బ్రహ్మ రూపంలో సర్వత్రా వ్యాపించి ఉన్నాడనే 'రహస్యజ్ఞానం' ద్వారా మనిషి పాపభీతితో జీవిస్తాడు. నిజానికి ధర్మాచరణలోనే ఉంటాడు. పుణ్యకార్యాలనే చేపడతాడు. ఆ విధంగా అతని జీవితం పురోగమిస్తుంది. సకల జీవుల హృదయాలలో ఉన్న పరమాత్ముని రూపజ్ఞానమే 'రహస్యతర' జ్ఞానం. దానిని తెలుసుకోవడం ద్వారా మనిషి జగత్తులో అభయత్వాన్ని పొందుతాడు. తన కార్యాలలో నిశ్చయంగా విజయాన్ని సాధిస్తాడు. సర్వదా ఉన్నత జన్మలనే పొందుతాడు. బుద్ధిమంతుడు కోరుకునేవి ఇవేగా! ఇక సచ్చిదానంద విగ్రహుడైన శ్రీకృష్ణుని గురించి సంపూర్ణంగా తెలుసుకొని, ఆయనను శరణాగతి పొందడం ద్వారా మనిషి మానవజన్మను సఫలం చేసికొని, మోక్షాన్ని పొందుతాడు. భగవత్ప్రేమను తన అణువణువులోనూ నింపుకొంటాడు. సకల మానవాళికి శ్రేయోభిలాషి అవుతాడు. తరతరాలకు మార్గదర్శకుడవుతాడు. ఈ 'రహస్యతమ' జ్ఞానాన్ని తెలుసుకొన్న వారికి 'రహస్య, రహస్యతర జ్ఞానాల వల్ల కలిగే ప్రయోజనాలు కూడా నిశ్చయంగా కలుగుతాయి.

**అనివార్యం.. గీతా శ్రవణం!**

మనిషి బతికి ఉండాలంటే శ్వాస తీసుకోవడం అనివార్యం. అది ఇష్టముంటే చేసేది, ఇష్టం లేకపోతే ఆపే పని కాదు కదా. అలాగే, మానవజన్మను సఫలం చేసుకొని, ఇహపరాలలో విజయం సాధించాలంటే భగవత్సందేశ రూపంలోని 'భగవద్గీత'ను విని, ఆచరించవలసిందే. వినకపోతే వినాశనం తప్పదని గీతాచార్యుడే హెచ్చరించాడు. 'నువు నాపట్ల చిత్తం కలవాడవైతే నా అనుగ్రహంతో జీవితంలోని అన్ని ఆటంకాలనూ దాటుతావు. కానీ, నా మాటలు వినకుండా, నేను చెప్పినట్లు చేయకుండా, నీ ఇష్టప్రకారం పనిచేస్తే.. నశిస్తావు' (భగవద్గీత: 18-58) అని శ్రీకృష్ణుడు తీవ్రంగా పలికాడు. కాలాతీతమైన గీతా సందేశాన్ని ప్రామాణిక పరంపరలో తెలుసుకొని, నేర్చుకొని నిత్య జీవితంలో ఆచరించాలి. గీతా సంస్కృతిని అలవరచుకోగలిగితే సర్వాభీష్టాలను పొందగలం. జీవితంలోని సర్వరంగాలలోనూ విజయాలను సాధించగలం. ఈ స్వానుభవంతో గీతాసందేశ మహిమను సమస్త ప్రపంచానికి చాటి చెప్పవచ్చు. అప్పుడు ప్రపంచ జనులంతా సుఖజీవులవుతారు. సర్వేజనా సుఖినోభవంతు!

# ఇచ్చేది, ఇప్పించేదీ భగవంతుడే!

పూజలు, వ్రతాలు, నోములు, దానాలు వంటి పుణ్యకార్యాలు ఏవి చేసినా కర్త ఏదో ఫలాన్ని ఆశించడం సర్వసాధారణం. కోర్కెలు లేకుండా ఎవ్వరూ సాధారణంగా పుణ్యకార్యాలు చేయరు. ఎవరైనా నిష్కామంగా అవి చేస్తున్నారంటే నిజంగానే వాళ్లు 'భగవద్విజ్ఞానం' పూర్తిగా అర్థమైనవారని తెలుసుకోవాలి. అటువంటివారు చాలా అరుదు. కోర్కెల కోసం పూజా వ్రతాదులు చేసేవారికి తాము పూజిస్తున్నది దేవతలనో, భగవంతుడినో కూడా తెలియని స్థితి ఉంటుందంటే పొరపాటు కాదు. 'ఎవరిని పూజించినా ఆ పరమేశ్వరునికే చేరుతుంది. అందరూ ఒక్కటే. అన్ని మార్గాలూ చివరికి మనలను చేర్చేది ఒకే గమ్యానికి..' ఇటువంటి మాటలు ఈ విషయాన్నే నిరూపిస్తాయి. 'భగవద్గీత'లో శ్రీకృష్ణ భగవానుడు 'దేవాన్ దేవయజో యాన్తి మద్భక్తా యాన్తి మామపి' (7-23) అన్న అసలు రహస్యం చెప్పారు. అంటే, 'దేవతలను పూజించేవారు దేవతాలోకాలకు వెళతారు. కానీ, నా భక్తులు నాదైన పరమలోకానికి చేరుకుంటారు' అన్నారాయన. 'అల్పబుద్ధి కలిగిన మానవులే దేవతలను పూజిస్తారు. కానీ, ఆ దేవతలు ఇచ్చే ఫలాలు పరిమితమైనవి, తాత్కాలికమైనవి' అన్న పలుకులు స్వయాన ఆ దేవదేవునివే అంటే మనందరం తప్పక విశ్వసించాలి.

'దేవతారాధకులది అల్పబుద్ధి' అని శ్రీకృష్ణుడు ఎందుకన్నట్టు? నానారకాల దేవతలను పూజించేవారంతా ఎంతో శ్రద్ధతో, ఏకాగ్రతతో, తపస్సుతోనే తమలోని భక్తిని చాటుతుంటారు. దృఢదీక్షలూ చేపడుతుంటారు. వారి భక్తికి, ఉపాసనకు తగ్గట్లుగానే కోర్కెలు సైతం తీరుతూనే ఉంటాయి. దానితో ఆ దేవతల పట్ల వారిలోని శ్రద్ధ మరింత పెరుగుతుంది. కానీ, ఇక్కడ మనం గ్రహించవలసిన సత్యమొకటున్నది. దానినే శ్రీకృష్ణ భగవానుడు వెల్లడించాడు.'ఎవరేని ఒకానొక దేవతను పూజించగోరగానే నేనే వారి శ్రద్ధను సుస్థిర పరుస్తాను. అలా వారు ఆ దేవతకు అంకితమయ్యేటట్లు చేస్తాను (7-21)'. 'ఇంతటి శ్రద్ధతో వారు ఒక ప్రత్యేకమైన దేవతను పూజించి తమ కోర్కెలను ఈడేర్చుకుంటారు. కానీ, నిజానికి ఆ వరాలన్నీ కేవలం నా ద్వారానే ఇవ్వబడతాయి (7-22)'. చాలామంది ఈ వాస్తవాన్ని తెలుసుకోలేకపోతున్నారు. అందుకే, వారిని 'అల్పబుద్ధి పరులు'గా దేవదేవుడు 'భగవద్గీత'లో అభివర్ణించాడు. పిల్లలు అమ్మను డబ్బు అడిగితే 'నాన్న ఇచ్చిన డబ్బునే' ఆమె వారికిచ్చినట్టు. ఇదీ అలాంటిదే. తనకు 'అమ్మనే డబ్బు ఇస్తున్నదన్న' అమాయకత్వం ఆ పిల్లలది. కానీ, ఎప్పుడైతే వారు జ్ఞానవంతులవుతారో అప్పుడు నాన్నకు ఆధీనులవుతారు. నాన్న నుంచే నేరుగా అన్నీ పొందుతారు. అయినా, ఆ వేళలోనూ అమ్మపట్ల అనురాగంతో, గౌరవంతోనే ఆ పెరిగిన పిల్లలుంటారు. (ఈ రోజుల్లో ఆడవారూ సంపాదిస్తున్నారు అదే వేరే విషయం). అనేకమంది భక్తుల నైజం ఇలానే ఉంటుంది. వారు అందరు దేవతలను ఆరాధించినా పూజించేది భగవంతుడినే. భగవంతుడు- దేవతల సంబంధం గురించిన ఈ విషయాన్ని తెలుసుకోగలగడమే ఇక్కడ ముఖ్యం. ఫలితంగా మనలోని అల్పబుద్ధిని అధిగమించవచ్చు.

నిత్యోనిత్యానాం చేతనశ్చేతనానాం
ఏకో బహూనాం యో విదధాతి కామాన్



- కఠోపనిషత్ (2.2.13)


జీవులందరు నిత్యులే. వారిలో మానవులు, దేవతలు కూడా వస్తారు. వారంతా చైతన్యపూర్ణులే. అయితే, నిత్యులలో పరమనిత్యుడు, చైతన్యులలో పరమ చైతన్యపూర్ణుడు భగవంతుడే. ఆతడు మాత్రం ఒక్కడే. మిగిలినవారంతా అనంతసంఖ్యలో ఉంటారు. ఆ ఒక్క భగవంతుడే మిగిలిన అందరి అభీష్టాల (కోరికలు)ను తీరుస్తుంటాడు. నిజానికి సర్వుల సకల అభీష్టాలను తీర్చేది, తీర్చగలిగేది దేవదేవుడైన భగవంతుడు మాత్రమే. ఆయన ఇచ్చిన వాటినే దేవతలు తమ చేతుల మీదుగా భక్తులకు ఇస్తుంటారు. ఇటువంటి 'పరమాద్భుత కర్మలు' చేసే భగవంతుడిని తెలుసుకోవాలంటే 'భగవద్గీత'ను ఆశ్రయించవలసిందే. అప్పుడు 'భగవద్విజ్ఞానం'తో కూడిన భగవదాశ్రయం మనకు లభిస్తుంది. ఫలితంగా ఇహపరాలలో సమస్తాభీష్టాలూ నెరవేరుతాయి.

# కర్మ ఫలితమే అదృష్టం

"మనం జీవితంలో ఆచరించే కర్మను బట్టే మన అదృష్టం ఆధారపడి ఉంటుంది. ఇదే జీవిత రహస్యం. అందుకే ఎవరి అదృష్టం వారి చేతల ద్వారానే నిర్ణయించబడుతుంది కానీ మరేది కాదు" అంటారు మహాత్మా కబీరు. శక్తి వంచన లేకుండా చేసే కృషి వల్లే అదృష్టం కలుగుతుందనేది కబీరు అభిప్రాయం. కష్టేఫలే, కృషితో నాస్తి దుర్భిక్షం అని మన పెద్దలు చెప్పిందీ ఇదే.మనిషి జీవితం ఎన్నెన్నో మలుపులు తిరుగుతుంటుంది. ప్రతి మలుపూ ఏదో ఒక ప్రభావాన్ని చూపుతుంది. మనం చేసే మంచి పనులు మన అదృష్టాన్ని నిర్ణయిస్తాయని కొందరంటే మనం గతంలో చేసుకున్న దాన్ని బట్టే ఈ స్థితి అని మరికొందరంటారు. విష్ణుమూర్తి ఈ భూమ్మీద రామునిగా అవతరించి.. తనకు ఎదురైన కష్టాలను సహనంతో ఎదుర్కొని, నిరంతరం సత్కర్మలను ఆచరించి పురుషోత్తముడయ్యాడు. శ్రీకృష్ణుడు కూడా.. అదృష్టం కోసం ముక్కుమూసుకుని తపస్సు చేయాలని చెప్పలేదు. పూజలు, వ్రతాలు, ఉపవాసాలు చేయాలని బోధించలేదు. సంసారం దుఃఖసాగరమని నిరాశపడకుండా మనిషి సహజ స్వభావమైన కర్మ చేయాలని, ఆ చేసేదేదో మంచి కర్మ చేయాలని అర్జునికి బోధిస్తాడు. అంటే మంచి పనులే మనిషికి అదృష్టాన్ని తెచ్చిపెడుతూ మనిషి సుఖసంతోషాలతో జీవించే అవకాశం కల్పిస్తుందని పరమాత్ముని బోధనసారం."మనిషి నిస్వార్థంతో చేసే మంచి పనుల వల్లే మంచి ఫలితం సిద్ధిస్తుంది. సిద్ధాంతాలు, మతాచారాలకు అతీతంగా.. అనుక్షణం స్వార్థ రహితమైన కర్మను ఆచరించడమే ప్రతి మనిషి పరమావధి. అలా చేయడంవల్ల ఒనగూరే ఫలితాలెన్నో!" అన్నారు స్వామి వివేకానంద. ఒక్కొక్కప్పుడు మంచి పనులతో మనిషి కష్టాలెదుర్కొనే పరిస్థితి రావచ్చు. అలాంటి సందర్భాల్లో ధైర్యంగా వాటిని ఎదుర్కొంటే అంతిమంగా మంచి ఫలితమే లభిస్తుంది.

సత్య హరిశ్చంద్రుడు తాను ఇచ్చిన మాటను నెరవేర్చడం కోసంఅష్టకష్టాలను భరించడమే గాక, భార్యాబిడ్డలను సైతం అమ్ముకున్నాడు. తాను కాటికాపరిగా మారాడు. ఎన్ని కష్టాలెదురైనా.. సత్యాన్ని విడువకుండా ప్రయత్నించి భగవత్ సాక్షాత్కారాన్ని పొందాడు. అదీ సత్కర్మల శక్తి.

# హరే రామ హరే రామ- రామ రామ హరే హరే ?



'బ్రహ్మాండ పురాణం'లోని ఈ 'మహామంత్రం'తో కూడిన బృహత్ 'జపయజ్ఞం'లో భక్తులు అధికసంఖ్యలో భాగస్వాములు కావాల్సిందిగా ఒడిశా జగన్నాథపురి స్వామి చిన్మయ కృష్ణదాస ఇటీవల పిలుపు నిచ్చారు. ఈ మంత్రం గొప్పతనం పై పురాణంలో ఎంతో వివరంగా ఉన్నట్టు ఆయన చెప్పారు. '1000 విష్ణు నామాలూ 1 రామ నామం, 3 రామ నామాలూ 1 కృష్ణనామం. ఈ 'మహామంత్రం'లో కృష్ణుని నామం 4 మార్లు వుంది. కనుక, 4 కృష్ణ నామాలూ 12 రామ నామాలు. అలాగే, ఇందులో రామ నామం కూడా 4 మార్లు వున్నందున, 12ంశ 16 రామ నామాలూ 1 'మహామంత్రం'. ఒక రామ నామం వెయ్యి విష్ణు నామాలకు సమానం కాబట్టి, 16 రామ నామాలూ 16,000 విష్ణు నామాలు. ఈ లెక్కన, 1 మాల (108 పూసలు)ా 16,000 %ఇ% 108ా 17,28,000 విష్ణు నామాలు. 16 మాలలూ 17,28,000%ఇ% 16ొ 2,76,48,000 విష్ణు నామాలు.'మంత్రాలన్నిటిలోకీ రాజువంటిది ఈ మహామంత్రం. అందువల్లే, కలియుగంలో మానవులకు మోక్షాన్ని చేకూర్చే అత్యంత శక్తివంతమైన మంత్రంగా దీనినే శాస్త్రాలు పేర్కొన్నాయి' అని కృష్ణదాస తెలిపారు. ఈ జపయజ్ఞంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, ఎవరికి వారు తమ శక్తి కొలది 'హరే కృష్ణ' మంత్రాన్ని జపించాలని ఆయన చెప్పారు. 'ప్రతి రోజూ కనీసం 10 నిమిషాలపాటు మంత్రాన్ని జపించవలసిందిగా ఆయన సూచించారు. 2021 ఏప్రిల్ 21 శ్రీరామనవమి వరకు అంతా కలిసి 108 కోట్లమేర జపయజ్ఞంలో భాగస్వాములను చేసేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ జపయజ్ఞంలో పాల్గొనాలను కొనేవారు తత్సంబంధ 'జప క్లబ్' గ్రూప్‌లో చేరవలసి వుంటుంది. ఈ జప ప్రభావం వల్ల కరోనా మహమ్మారి నుంచి విముక్తి మనకు లభించగలదని కూడా కృష్ణదాస విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచంలోని ఎక్కడివారైనా ఈ జపయజ్ఞం బృందంలో చేరవచ్చు. వాట్సాప్ నంబర్: 89197 17982. లింక్స్: ,

## ఎడిటోరియల్

# బనకచర్ల చిచ్చు చల్లారేదెలా?

రాయలసీమ ప్రాంతానికి సాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన బనకచర్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం (%దీుఅుఎుఎష్ట్రుతీశ్రీు ూఱట Xతీతీఱస్త్రశ్రీఱశీఅ ూష్ట్రవఎవ%) ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాస్పద అంశంగా మారింది. రాష్ట్రవిభజన తర్వాత గోదావరి -కృష్ణా జలాల వినియోగంపై తెలుగు రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న ఉద్వేగపూరిత పోరాటానికి బనకచర్ల ప్రాజెక్టు తాజా ఉదాహరణగా మారింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి -బనకచర్ల లింక్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రస్తుతం తీవ్ర వివాదానికి దారితీసింది. ఒకవైపు ఇది రాయలసీమ సాగునీటి అవసరాల తీర్చడానికని ఎపి వాదిస్తుండగా, మరోవైపు అనుమతులు లేకుండానే ప్రాజెక్టును ప్రారంభించడంపై తెలంగాణ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తెలంగాణ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై పోలవరం, పత్యారేడు, గాలేరు నగరి, వేలు గోడు వంటి ప్రాజెక్టుల విషయంలో అనుమతులలేమిపై నిరసన వ్యక్తం చేస్తోంది.

ఇక బనకచర్ల లిఫ్ట్ కూడా అదే కోవలోనిదే. గోదావరి నుంచి సముద్రంలోకిపోతున్న నీటిని ఎత్తిపోసి నంద్యాల జిల్లా బనకచర్ల వరకు తీసుకువచ్చే ఉద్దేశంతో ఈ లింక్ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇది పూర్తిగా ఎత్తిపోతల పథకంగా రూపొందించబడింది. గోదావరి నుంచి నీటిని తీసుకొని కృష్ణా నదీ పరీవాహక ప్రాంతమైన రాయలసీమకు తరలించాలన్నదే దీని లక్ష్యం. బనకచర్ల లిఫ్ట్ ప్రాజెక్టు, కృష్ణా నదిపై ఉన్న సంజీవయ్య సాగర్ (వెలిగొండ జలాశయం) వద్ద నుండి నీటిని ఎత్తిపోసి ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు సాగునీటిగా వినియోగించాలనే ఉద్దేశంతో రూపొందించబడింది. ఇది ముఖ్యంగా రాయలసీమ ప్రాంతానికి నీటి అవసరాలను తీర్చడానికే లక్ష్యంగా ఉంది. ప్రాజెక్టు ద్వారా నెల్లూరు, ప్రకాశం, కడప జిల్లాల్లో కొత్తగా 7.4 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతోపాటు, ఇప్పటికే సాగులోఉన్న 22.6 లక్షల ఎకరాలకు స్థిరీకరణ చేయనున్నారు. పథకాన్ని పురోగతిలో పెట్టేందుకు 9,600 కోట్ల రూపాయల టెండర్లు మే 2024లోనే విడుదల చేయడమే కాకుండా, పనులు ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు.

అయితే ఈ ప్రాజెక్టుపై నైతిక, న్యాయ, పారిశ్రామిక, పర్యావరణపరంగా అనుమతుల కొరత స్పష్టంగా కనిపిస్తోంది. కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖనుంచి టెక్నికల్ క్లియరెన్స్, కేంద్ర పర్యావరణశాఖనుంచి పర్యావరణ అనుమతులు, కేంద్ర జలకమిషన్ (సిడబ్లుసి), గోదావరి నది నిర్వహణ మండలి (జిఆర్ఎంబి), రెండు రాష్ట్రాల సమన్వయ సంస్థ అయిన ఏపెక్స్ కౌన్సిల్నుండి ఎలాంటి అంగీకారం లేకుండానే ఎపి ప్రాజెక్టును చేపట్టింది. ఇది ఏకపక్షచర్యగా భావిస్తూ తెలంగాణ రాష్ట్రం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రధానంగా నాలుగు విషయాల్లో అభ్యంతరాలు తెలియజేసింది. మొదటిది ఇది చట్టఉల్లంఘన. 2014లో అమలులోకి వచ్చిన ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య నీటి వినియోగానికి సంబంధించి ఏవైనా ప్రాజెక్టులు ప్రారంభించడానికి కేంద్ర అనుమతులతోపాటు ఎపెక్స్ కౌన్సిల్ అంగీకారం తప్పనిసరి. రెండవది ఈ లింక్ ప్రాజెక్టు వల్ల గోదావరిలో ప్రవాహం తగ్గి తెలంగాణలోని ములుగు, భూపాలపల్లి, మానుగూరు ప్రాంతాలలో బాక్‌వాటర్ ప్రభావంతో వరద ముప్పు పెరిగే అవకాశం ఉంది. మూడవది %-% కృష్ణా జలాలపై ఇప్పటికే అన్యాయం జరుగుతుంటే, మరింత నీటిని డైవర్ట్ చేయడం అన్యాయమని తెలంగాణ అభిప్రాయం. నాలుగవది కేంద్రం నిష్పక్షపాతంగా వ్యవహరించకపోవడంవల్లే ఎపికి కొంత ధైర్యం వచ్చినట్టు తెలంగాణ నేతలు ఆరోపిస్తున్నారు. తెలంగాణ నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంపై స్పష్టమైన వైఖరి ప్రకటించారు. ఇది తెలంగాణ రైతుల హక్కులపై దాడిగా పేర్కొంటూ కేంద్రాన్ని పలుమార్లు అప్రమత్తం చేశారు.

# కులగణనతో కొత్త ప్రయాణం



మార్చి 1, 2027 నుండి జరిగే జనగణనతోపాటు కులగణన చేపట్టేందుకు కేంద్రం అంగీకరించింది. భారతదేశంలో కులగణన చేపట్టాలని చాలా కాలంనుండి, వివిధ వర్గాలనుండి బిసి సంఘాల డిమాండు వస్తున్నప్పటికీ కేంద్రం ఎస్సి, ఎస్టి వరకు మాత్రమే జనగణనలో చేర్చటం జరిగింది. ఇప్పుడు ఎత్తులు పైఎత్తులతో నిర్ణయాలు తీసుకోవటం రాజకీయాల్లో సహజం. కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఇలాగే అర్థం చేసుకోవచ్చు. ఈ నిర్ణయాన్ని అందరూ స్వాగతిస్తున్నారు. హిందూ సమాజ ఏకీకరణకు, హిందూ సంస్కృతిపై ఆధారపడే జాతీయవాదానికి కులభావాలు, మమకారాలు అడ్డంకిగా ఉన్నాయన్నది సంఘ్ పరివార్ సైద్ధాంతిక అవగాహనగా ఇప్పటివరకు చలామణి అయింది. అందుకే కాంగ్రెస్ వైపు నుండి కులగణనకు సంబంధించి ఎన్ని సవాళ్లు ఎదురైనా బిజెపి నుంచి గాని, ఆర్ఎస్ఎస్ నుంచి గాని తమ విధానం ఇది అంటూ స్పష్టమైన ప్రకటనలు రాలేదు. కులగణనకు నెహ్రూ వ్యతిరేకమంటూ బిజెపి వైపు నుంచి చాలా వ్యాఖ్యానాలు వచ్చాయి. రిజర్వేషన్లను రాజీవ్ గాంధీ లోక్‌సభలోని వ్యతిరేకించారంటూ (%శీజూజూశీంవస ూశీని ఝఎష్టు%) విమర్శలు కురిపించారు. మండల్ కమిషన్ సిఫార్సులను ఇందిరా గాంధీయే తొక్కిపెట్టారని ఆరోపణలు ఎక్కుపెట్టారు. సుదీర్ఘ కాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా సమయ, సందర్భాలను బట్టి అలాంటి ప్రకటనలు చేయలేదని చెప్పలేం. 2011లో జనగణనతోపాటు కులగణన చేస్తామని ఆనాడు కాంగ్రెస్ ప్రకటించి, ఆ తర్వాత సామాజిక, ఆర్థిక, కులగణన చేస్తామని చెప్పి, కులగణనను పక్కకు పెట్టింది. ఒకప్పటి విధానాలకు భిన్నంగా కులగణనను ప్రధాన రాజకీయ అజెండాగా మలుచుకుని నాలుగేళ్ల నుంచి కాంగ్రెసు పార్టీ కార్యాచరణ అంతా దాని చుట్టూనే తిప్పుతోంది. గత లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి సొంతంగా ఆధిక్యతను సాధించకుండా చేయడంలో కాంగ్రెస్ ప్రచారం బాగానే తోడ్పడింది. మోడీ కోరినట్లుగా 400 లోక్‌సభ స్థానాలను కట్టబెడితే రిజర్వేషన్లను బిజెపి రద్దు చేస్తుందని కాంగ్రెస్ ముమ్మరంగా ప్రచారం చేసింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ ప్రచారానికి ఉధృతిని ఉరవడిని తీసుకొచ్చారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా, ఎంతో పకడ్బందీగా తెలంగాణలో కులగణనను విజయవంతంగా పూర్తి చేశామని, దాన్ని మోడీ విమర్శించలేరని రేవంత్ రెడ్డి ఒకటికి పదిసార్లు చెప్పారు. ఒక రకంగా ఇప్పుడు అదే నిజమైంది. అయితే కాంగ్రెస్ ఎక్కుపెట్టిన కులగణన అస్త్రం భవిష్యత్తులో రాజకీయంగా మళ్ళీ ఇబ్బంది పెట్టకుండా దీన్ని ఒడుపుగా అందుకొని తనకు ఉపకరించే రీతిలో ప్రయోగించుకోవటానికి బిజెపి సిద్ధమైంది. దీంతో ఎంతవరకు సఫలం అవుతుందో ఇప్పుడే చెప్పలేం. కానీ కులగణనపై కాంగ్రెస్ అనుకున్నంత స్థాయిలో రాజకీయంగా మరింత విజృంభించకుండా బిజెపి పావులు కదిపిందని అర్థం.

వ్యూహ ప్రతివ్యూహాలు ఎలా ఉన్నప్పటికీ కుల జనాభాను ఎలా సేకరిస్తారు అన్న దానిపైనే భవిష్యత్తు ఫలితాలు ఆధారపడి ఉంటాయి. కులంతోపాటు ఉద్యోగ, విద్య, ఆస్తుల వివరాలను పక్కగా సేకరించి వాటిని బహిరంగపరిస్తే రాజకీయ రంగమే చాలా ఒడిదుడుకులకు లోను కావాల్సి వస్తుంది. కుల జనాభాను బట్టి ఉద్యోగాలు, పదవులు ఉండాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నది. అందుకోసం రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు విధించిన 50% పరిమితిని ఎత్తివేయాలని గట్టిగా కోరుతున్నది. నిజానికి కాంగ్రెసుతోపాటు ప్రాంతీయ పార్టీలు కూడా అదే డిమాండ్‌ను ఎప్పటినుంచో వినిపిస్తున్నాయి. తెలంగాణలో చేపట్టిన కులగణనతో బిజెపి వర్గాలలో ప్రకంపనలు మొదలైనవి. 2027 మార్చి 1వ తేదీనుంచి చేపట్టే జనాభా లెక్కల సేకరణలో అంతర్భాగంగా కులాలవారీగా జనాభా గణాంకాలు కూడా సేకరించాలని నిర్ణయించడం దేశంలో ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈసారి రెండు దశల్లో జనగణన నిర్వహిస్తున్నారు. ఈ మేరకు షెడ్యూల్ విడుదల చేసింది. జూన్ 16 న గజిట్ విడుదల చేస్తున్నట్టు పేర్కొంది. భారతదేశంలో జనాభా లెక్కలను మొదటిసారిగా బ్రిటిష్ కాలంలో 1872లో చేపట్టడం జరిగింది. ఆ తర్వాత 1881 నుండి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి దేశజనాభాను లెక్కించడం జరుగుతున్నది. మన దేశంలో జనాభా పెరుగుదల రేటు ఏకరీతిగా కనపడదు. 1901 నుండి 1921 మధ్య కాలంలో జనాభా వార్షిక పెరుగుదల రేటు కేవలం 0.2 శాతం మాత్రం ఉండగా, 1921-51 మధ్యకాలంలో 1.2 శాతానికి పెరగడం జరిగింది. ఇక 1951- 81 కాలంలో 2.3 శాతంగా ఉన్న వార్షిక పెరుగుదల రేటు వల్ల 32 కోట్ల జనాభా అదనంగా పెరిగింది. 1951లో 36 కోట్ల ఉన్న దేశజనాభా 2001 నాటికి 102 కోట్లకు పెరగడాన్ని బట్టి మన దేశంలో 1.9 శాతం ఉన్నది. అయితే 1981 నుండి మాత్రం జనాభా పెరుగుదల రేటు తగ్గుతూ వస్తుండడం ఒక రకంగా శుభపరిణామమే. కానీ, అధిక జనాభా కలిగి ఉన్న మధ్య భారత రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల సమస్య తీవ్రతను గ్రహించాలి. 2021లో జనగణన నిర్వహించాల్సి ఉండగా, కరోనా కారణంగా వాయిదా వేశారు. ఇప్పుడు 16 ఏళ్ల తర్వాత జనగణన జరుగుతున్నది. ఈసారి జరిగే జనగణనకు విశేషమైన ప్రాధాన్యం ఉంది. కులాల జనాభా లెక్కలు కూడా సేకరించబోతున్నారు. కులగణన కోసం ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ తోపాటు వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, కులసంఘాలు కేంద్రంపై తీవ్ర ఒత్తిడి పెంచారు. ఇప్పటికే బీహార్, తెలంగాణలో రాష్ట్రప్రభుత్వాలు సొంతంగా కులగణన నిర్వహించాయి. దీంతో దేశమంతటా ఈ ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్లు ఊపందుకున్నాయి.

కులగణన వివరాల ఆధారంగానే ప్రభుత్వ పథకాలు సంక్షేమ కార్యక్రమాలకు రూపకల్పన చేస్తే ఆ వర్గాలకు మేలు జరుగుతుందని మేధావులు, నిపుణులు సూచించారు. ఈ నేపథ్యంలో కేంద్రం కులగణనకు ఆమోదం తెలిపింది. కులగణన సేకరణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఉదా: తెలంగాణలో 134 కులాలు బిసి లిస్టులో ఉన్నాయి. కానీ కేంద్ర ఒబిసి లిస్టులో 86 కులాలు మాత్రమే ఉన్నాయి.

# అమెరికా అండతో ఇజ్రాయెల్ కండకావరం



ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య గత వారం రోజులుగా సాగుతున్న యుద్ధాన్ని గమనించిన మీదట కొన్ని విషయాలు స్పష్టమవుతున్నాయి. అమెరికా శిబిరపు పూర్తి మద్దతులేనట్లయితే ఇజ్రాయెల్ ఎప్పుడో ఓడి ఉండేది. తనంతట తాను ఒంటరిగా యుద్ధం చేయవలసివస్తే బహుశా అందుకు అసలు సాహసించేదే కాదు. ఈ 13వ తేదీన వారు ఇరాన్ పై దాడులు ప్రారంభించినపుడు అంతటా ఉండిన అభిప్రాయం ఏమిటి? ఇజ్రాయెల్ ఒక అజేయశక్తి. శత్రువులందరినీ తరచు ఒంటిచేత చిత్తు చేస్తున్నది. తన శక్తితోపాటు అమెరికా, యూరోపియన్ దేశాలనుంచి ఆయుధ, ఆర్థిక బలాలు అందుతున్నాయి. రాజకీయంగా ఐక్యరాజ్య సమితి మొదలు కొన్ని అన్ని వేదికలపై సమర్థన, రక్షణ లభిస్తున్నాయి. అందుకు భిన్నంగా ఇరాన్ బలహీనమైన దేశం. పశ్చిమాసియాలోని అరబ్ దేశాలేవీ వెంటలేవు. అందువల్ల వారిని ఇజ్రాయెల్ చూస్తూ చూస్తూండగానే ఓడించి లొంగదీయగలదని. ఇపుడు జరుగుతున్న దానితో యావత్ ప్రపంచం నివ్వెరపోతున్నది. ఇజ్రాయెల్ అయితే ఉక్కిరిబిక్కిరి అవుతూ కేవలం నాలుగు రోజులు తిరిగే సరికి తట్టుకోలేక, యుద్ధంలో ప్రత్యక్ష జోక్యం చేసుకోవలసిందిగా అమెరికాను అర్థించటం మొదలుపెట్టింది. అత్యద్భుత రక్షణ కవచమని ఏళ్ల తరబడి ప్రచారం చేసిన తమ 'ఐరన్ డోమ్' అధిక భాగం నిరర్థకంగా మారింది. స్వయంగా తాము ఉత్పత్తి చేసే క్షిపణులకు అదనంగా అమెరికన్ శిబిరం సరఫరా చేసేవి శక్తివంతమైనవే కాగా, అంతకు తీసిపోని శక్తి గల క్షిపణులతో ఇరాన్ వరుసగా ఎదురు దాడులు సాగిస్తున్నది. ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్‌లో ఎంత విధ్వంసం జరుగుతున్నదో ఇరాన్ దాడులలోనూ అటువంటి విధ్వంసం విస్తారంగా కనిపిస్తున్నది. ఆ విధంగా కూలుతున్న వాటిలో ఇజ్రాయెల్‌కు చెందిన సైనిక ప్రధాన కార్యాలయాలు, మొస్సాద్ కేంద్రం, రక్షణ స్థావరాలు సైతం ఉన్నాయి. ఐరన్ డోమ్‌కు అవసరమైన క్షిపణుల నిల్వలు తరిగిపోతున్నాయి. ఈ దిగ్భ్రమల నుంచి తేరుకోలేని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ, (%×ంతీుఱవశ్రీఱ ూతీఱఎవ వీఱఅఱరవతీ చీవ్‌ుఱఅఎుష్ట్రబ%)ఆయన రక్షణ మంత్రి, సైన్యాధిపతి భయకంపితులవుతున్నట్లు వారి ముఖ కవళికలు రెచ్చిపోయిన మాటలే చెప్తున్నాయి. నెతన్యాహూ యుద్ధానికి మొదట అన్నదేమిటి? ఇరాన్ అణు పరిశోధనా కేంద్రాలను ధ్వంసం చేయటం, సైనిక శక్తిని పూర్తిగా దెబ్బతీయటం, అంతింగా అక్కడి ప్రభుత్వాన్నే కూలదోసి తమకు అనుకూలమైన కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటం. ఇదంతా నల్లేరుపై బండి నడకవలే చకచకా కొన్ని రోజులలోనే జరిగిపోగలదన్నది వారి అంచనా. ఆ తరహాలో యుద్ధం కోసం కొన్ని సంవత్సరాలుగా సన్నాహాలు చేస్తున్నారు.

దీనంతటికి అమెరికన్ శిబిరపు మద్దతు పూర్తిగా ఉంది. పైకి ఇరాన్‌తో చర్చలు అని కపటపు రాజకీయం సాగిస్తూ, తెరవెనుక మాత్రం మరొకటి చేస్తూ వచ్చారు. కాని ఇజ్రాయెల్ మూడు లక్ష్యాలలో ఏదీ నెరవేరకపోగా, అటువంటి అవకాశం అయినా లేదని ఈ వారం రోజుల యుద్ధంలో తేలింది. ఇరాన్ అణుకేంద్రాలపై దాడులైతే జరిపారు గాని స్వల్పంగా తప్ప నష్టం చేయలేకపోయారు. ఇరాన్ క్షిపణుల ఉత్పత్తి కేంద్రాలు, నిల్వలు ఆ సువిశాల దేశాంలో అనేక చోట్ల విస్తరించి ఉన్నందున వాటి జాడలైనా పూర్తిగా తెలియటం లేదు. ముఖ్య సైన్యాధికారులు కొందరిని చంపగలిగినా, ఆ స్థానాలను వెంటనే ఇతరులు భర్తీ చేస్తున్నారు. ఇక ప్రభుత్వ మార్పిడి అన్నది ఒక హాస్యాస్పదపు మాట. ఇరానియన్లు ఒక సుదీర్ఘమైన చరిత్ర గల గొప్ప జాతి. అంతర్గత అసంతృప్తులు కొంత ఉన్నా బయటినుంచి ముప్పు ఏర్పడటంతో వెంటనే జాతీయతా భావనలతో అంతా ఒకటయ్యారని వార్తలు సూచిస్తున్నాయి.

ఎరొక వైపు, ఇజ్రాయెల్ వద్ద గల ఆయుధ నిల్వల కన్న ఇరాన్ వద్ద చాలా ఎక్కువ. రెండింటికి సరిహద్దులు కలిసిలేవు గాని, ఉండి ఉంటే ఇజ్రాయెల్ కన్న కొన్ని రెట్లు ఎక్కువ సైన్యం గల ఇరాన్ ఇప్పటికే ఇజ్రాయెల్‌లోకి చొచ్చుకుపోయి ఉండేది. ఇజ్రాయెల్‌కు పైచేయి ఉన్నది ఒక్క వైమానిక బలంలోనే. అయితే, తమ రక్షణ వ్యవస్థలను ఒక రోజు గడిచేసరికి క్రియాశీలం చేసిన ఇరాన్, ఎదురు దాడులతో కొన్ని విమానాలను ఇప్పటికే కూల్చివేసింది. యుద్ధ పరిస్థితి తాము అంచనా వేసినట్లు లేకపోవటంతో, ఇది ఇట్లానే కొనసాగితే ఓటమి తప్పదని అర్థమైన నెతన్యాహూ వరుసుగా ట్రంప్‌ను సంప్రదించటం మొదలుపెట్టారు. ఆ మీదట జరుగుతున్నదేమిటో చేస్తూనే ఉన్నాము. యుద్ధంలో తమ ప్రమేయం ఏమాత్రం లేదని, అది తమ యుద్ధం కాదని, వారేదో చిన్నపిల్లల్లా పోట్లాడుకుంటున్నారని, పోట్లాడుకోనివ్వండని, ఇరాన్‌తో తమ చర్చలు కొనసాగుతాయని, తాము కోరుకునేది ఇరాన్‌కు అణ్వస్త్రాలు లేకపోవటం ఒక్కటేనని అంటూ వచ్చిన ట్రంప్, ఇజ్రాయెల్ ఓడుతున్న స్థితిని గమనించే సరికి ఒక్కసారిగా మాట మార్చారు. తన నటనలను వదలివేసారు. అమెరికన్ ప్రయోజనాలకోసం ఇజ్రాయెల్‌ను ముందుంచి యుద్ధాలు నడిపించే ఎత్తుగడ చెల్లటంలేదని అర్థం కావటంతో ఇక తప్పనిసరి అయి తానే రంగంలోకి దిగటం మొదలు పెట్టారు. ఆ విధంగా, పశ్చిమాసియా ప్రాంతంలో గల 19 సైనిక స్థావరాలను క్రియాశీలం చేసారు. సమీప సముద్రాలలోకి నౌకాబలాలను పంపుతున్నారు. ఇప్పటికే గల 40,000 సేనలకుతోడు మరిన్ని పటాలాలను బట్వాడా చేస్తున్నారు. ఇజ్రాయెల్ దెబ్బతీయలేని అణు కేంద్రాలపై బంకర్ బ్లస్టర్ బాంబులు ప్రయోగం కోసం బి52 విమానాలు రవాణా చేస్తున్నారు. ఇరాన్ రాజధాని టెహెరాన్‌ను ప్రజలు వెంటనే ఖాళీ చేయాలన్న నెతన్యాహూ హెచ్చరికలను తన అధికారుల చేత కూడా చేయిస్తున్నారు. అక్కడి అధినాయకుడు ఖొమెనెయ్‌ను హత మార్చగలమని నెతన్యాహూ ప్రకటించగా ఖొమెన్య్ ఎక్కడున్నదీ తెలుసునని, తనను ఎపుడు కోరుకుంటే అపుడు చంపగలమని, కాని ప్రస్తుతానికి కాదని అంటున్నారు. కెనడాలో జి7 సమావేశాల నుండి అర్థంతరంగా వైట్‌హౌస్‌కు తిరిగి వెళ్ళి, ఏవో సన్నాహాలు ఆరంభించారు. తాను చేయబోయేది ఏమిటో ఎవరికీ తెలియదని నర్మగర్భపు హెచ్చరికలు చేస్తున్నారు. ఇరాన్ బేషరతుగా లొంగిపోవలసిందేనని ప్రకటిస్తున్నారు. చివరకు ఏమి జరిగేదీ చెప్పలేము. కాని తాము ఎట్టి పరిస్థితులలో లొంగే ప్రసక్తి లేదని ఇరాన్ అధినేత వెంటనే స్పష్టం చేసారు. ఈ విధమైన వారం రోజుల పరిణామాలతో కనిపిస్తున్నదేమిటి? ఒకటి, ఇజ్రాయెల్ తనంతట తానుగా, అమెరికా మద్దతు ఉండి కూడా, గెలవగల పరిస్థితి లేదు. మరెవరి తోడ్పాటు లేకుండా ఇరాన్ ఒక్కటే వారిని ఓడించగలదు. అమెరికాన్ కూటమికి పశ్చిమాసియాలో గల ప్రయోజనాలకు రక్షణ లభించాలంటే, అందుకోసం అక్కడ మొదటినుంచి ఏజెంట్‌గా వ్యవహరిస్తున్న ఇజ్రాయెల్‌ను ఓడకుండా నిలబెట్టాలి. తమ సహాయంతో ఇజ్రాయెల్ తనంతట తాను నిలబడలేని పరిస్థితి ఎదురైతే, తాము స్వయంగా సైనిక జోక్యం చేసుకోవాలి. ఇరాన్ అణు పరిశోధనలన్న మాట కేవలం సాకు. ఆ మాట వారికి కూడా తెలుసు. అణుశక్తిని శాంతియుత ప్రయోజనాల కోసం వినియోగించటం తప్ప ఆయుధాల తయారీకి తాము వ్యతిరేకమని ఇరాన్ మొదటినుంచి పదే పదే ప్రకటిస్తున్నది. అణుశక్తి కేంద్రాలపై అంతర్జాతీయ అణుశక్తి సంస్థ పర్యవేక్షణలున్నాయి. అయినప్పటికీ అమెరికా తదితర దేశాలతో అదనపు ఒప్పందం గతంలో చేసుకోగా, దానినుంచి అమెరికా ఏకపక్షంగా వైదొలగింది. ఇపుడు తిరిగి ఒప్పందానికి ట్రంప్ ప్రభుత్వంతో అయిదు విడతలు చర్చలు జరిగాయి. ఆరవ విడత సమావేశం ఈ నెల 15న జరగనుండగా, ఆకస్మికంగా 13న ఇజ్రాయెల దాడులు మొదలయ్యాయి. ఇరాన్ అణ్వస్త్ర ఉత్పత్తి చేయటం లేదని, అందుకు కావలసిన 90 శాతం యురేనియం శుద్ధికి చాలా దూరంలో 60 శాతం మేరకే ఉన్నారని అణుశక్తి సంస్థతోపాటు స్వయంగా అమెరికన్ ఇంటెలిజెన్స్ సంస్థలు ఇటీవలే నివేదిక కూడా ఇచ్చాయి. అయినప్పటికీ ట్రంప్, కెనడా నుంచి తిరిగి వస్తూ ఆ నివేదికను తాను లెక్కచేయబోనని, అణ్వాయుధాన్ని త్వరలో తయారు చేయబోతున్నారంటూ మాట్లాడారు. దీనిని బట్టి, అమెరికా సామ్రాజ్యవాదపు తీరు తెన్నులు ఏమిటో ఇంకా వివరించనక్కరలేదు. పశ్చిమాసియాలో గల పాలస్తీనాను 1948 లో బలవంతంగా చీల్చి ఇజ్రాయెల్‌ను సృష్టించటమే బ్రిటిష్, అమెరికాల సామ్రాజ్యవాదపు దీర్ఘకాలిక వ్యూహం. ఆ మొత్తం ప్రాంతంలో గల అపారమైన చమురు నిల్వలపై పూర్తి నియంత్రణ తమకు ఎంత అవసరమో, భౌగోళికంగా కీలక ప్రాంతమైన ఆ దేశాలపై పట్టు కూడా అంత తప్పనిసరి. అందువల్లనే ప్రపంచమంతా ఆమోదించిన స్వతంత్ర పాలస్తీనా దేశం ఏర్పడకుండా ఇజ్రాయెల్ ద్వారా నేటికీ అడ్డుకుంటున్నారు. గాజాను నిర్ధూమధామం చేసి, వెస్ట్‌బ్యాంక్‌ను ఆక్రమించి, గ్రేటర్ ఇజ్రాయెల్‌ను సృష్టించే పథకం ప్రస్తుతం అమెరికన్ శిబిరపు మద్దతుతో అమలవుతున్నది.

# బ్రెస్ట్ క్యాన్సరా భయం వద్దు

ఈరోజుల్లో బ్రెస్ట్ క్యాన్సర్? అనే మాట బాగా వినిపిస్తోంది. దాదాపు ప్రతి యాభై మందిలో ఒకరికి బ్రెస్ట్ క్యాన్సర్? ఉంటోందని సర్వేలు చెప్తున్నాయి. అది ఒక్కసారి వచ్చిందంటే.. శారీరకంగానే కాదు, మానసికంగానూ దెబ్బతీస్తుంది. వెంటనే కనుక్కుని ట్రీట్?మెంట్ చేయించుకోవాలి అంటున్నారు డాక్టర్లు. కానీ, దాని లక్షణాలు కనిపెట్టడంలోనే పెద్ద చిక్కుంది. కొంతమందిలో అసలు లక్షణాలే కనిపించవు అంటున్నారు. మరి దీనికి సొల్యూషన్ ఏంటి? దీని లక్షణాలను ఎలా గుర్తించాలి?ఏమేం ట్రీట్?మెంట్?లు ఉంటాయి? వంటి ప్రశ్నలకు డాక్టర్. పాలంకి సత్య దత్తాత్రేయ ఈ విధంగా జవాబిచ్చారు. అవేంటో ఆయన మాటల్లోనే... బ్రెస్ట్ క్యాన్సర్ అనేది క్యాన్సర్లలో ఒక రకం. రొమ్ములో ఉండే కణాలు కంట్రోల్ లేకుండా విపరీతంగా పెరిగిపోయే స్థితిని బ్రెస్ట్ క్యాన్సర్ అంటారు.



ఈ క్యాన్సర్? కణాలు పెరగడం అనేది ఒకవైపు రొమ్ములో లేదా రెండింటిలో మొదలుకావచ్చు. ఇది ఎక్కువగా ఆడవాళ్లలో వస్తుంది. కొన్నిసార్లు మగవాళ్లకు కూడా రావొచ్చు.

**నాలుగు స్టేజ్‌లు**

క్యాన్సర్ ఏ స్టేజీలో ఉందో తెలిస్తే ఏ ట్రీట్?మెంట్? ఇవ్వాలనేది క్లారిటీ వస్తుంది. కాబట్టి ఎవరికైనా బ్రెస్ట్? క్యాన్సర్? ఉందని తెలిస్తే, అది శరీరంలో ఏ స్టేజీలో ఉందో టెస్ట్ చేస్తారు. మామూలుగా ఇందులో నాలుగు స్టేజ్?లు ఉంటాయి. రూల్ ప్రకారం, క్యాన్సర్ కణాల సంఖ్య తగ్గించడం, వ్యాప్తిని అడ్డుకోవడం చేస్తారు. మరీ ఎక్కువగా ఉంటే నాలుగో స్టేజ్? అని అర్థం. అప్పుడు అది మిగతా అవయవాలకు కూడా వ్యాపిస్తుంది.

**వయసు పెరిగేకొద్దీ..**

బ్రెస్ట్ క్యాన్సర్? అనేది ఒకసారి వచ్చిందంటే, వయసుతోపాటు సమస్య కూడా పెరుగుతుంది. అయితే, 45 లేదా అంతకంటే ఎక్కువ వయసు ఉన్న ఆడవాళ్లలోనే 80 శాతం ఈ సమస్య కనిపిస్తుంది. వాళ్లలో 69? శాతం రిస్క్? కూడా ఎక్కువే. అలాగే, 65 లేదా ఆపైబడిన వారిలో 40 శాతం ఎఫెక్ట్ అయ్యే ఛాన్స్ ఉంది. వీళ్లలో అయితే, 43 మందిలో ఒకరికి ఈ సమస్య ఉంటోంది. 60-70 వయసున్న వాళ్లలో 29 మందిలో ఒకరికి, 70 పైబడిన వాళ్లలో అయితే 26 మందిలో ఒకరికి బ్రెస్ట్? క్యాన్సర్ రిస్క్? ఉంటుంది.

**ఈ లక్షణాలు ఉంటే..**

బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చినవాళ్లలో లక్షణాలు అందరికీ ఒకేలా ఉండవు. అలాగే కొంతమందికి అసలు లక్షణాలే కనిపించవు. లక్షణాలు ఉన్నవాళ్లలో ముఖ్యంగా కనిపించేవి ఏంటంటే.. రొమ్ములో లేదా చంక కింద (లంప్) గడ్డ ఏర్పడుతుంది.
రొమ్ము గట్టిగా ఉండడం, రొమ్ము భాగంలో ఎక్కడైనా వాపు కనిపిస్తే అది బ్రెస్ట్ క్యాన్సర్? లక్షణం. ఇరిటేషన్, రొమ్ము భాగంలో సొట్ట పడడం, రొమ్ము లేదా చనుమొన దగ్గర ఎర్రగా మారడం, లేదా పొరలాగా కనిపించడం వంటివి.
చనుమొన (నిపుల్) భాగంలో నొప్పి, పాలు కాకుండా ఏదైనా ద్రవం లేదా రక్తం కారడం. బ్రెస్ట్ సైజ్, ఆకారంలో తేడాలు కనిపిస్తే అనుమానించాల్సిందే.బ్రెస్ట్? భాగంలో ఎక్కడైనా నొప్పిగా అనిపిస్తే క్యాన్సర్? లక్షణం అని గుర్తించాలి. కొన్ని పరిస్థితులను బట్టి ఈ లక్షణాలు క్యాన్సర్? లేని వాళ్లలోనూ కనిపించే అవకాశం ఉంది. అయితే, ఈ లక్షణాలు కనిపించినంత మాత్రానబ్రెస్ట్ క్యాన్సర్ ఉండాలని లేదు. కాబట్టి డాక్టర్? దగ్గరకి వెళ్లి సమస్య ఏంటో తెలుసుకుంటే బెటర్.

**టెస్ట్‌లు – ట్రీట్‌మెంట్‌లు**

బ్రెస్ట్ క్యాన్సర్ కొన్నిసార్లు మాత్రమే లక్షణాలు చూపించాక క్యాన్సర్ వస్తుంది. ఎక్కువశాతం లక్షణాలు ఉండవు. అందువల్ల రెగ్యులర్ బ్రెస్ట్‌క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవడం ముఖ్యం. అయితే టెస్టుల్లో కొన్ని రకాలున్నాయి. వాటిలో మమ్మోగ్రామ్, బ్రెస్ట్ అల్ట్రాసౌండ్, బ్రెస్ట్ ఎం.ఆర్?.ఐ చేస్తారు. వాటితోపాటు క్యాన్సర్ కణాల మీద ఉన్న వేర్వేరు రిసెప్టార్లను కనిపెట్టేందుకు బయాప్సి టెస్ట్ కూడా చేస్తారు. ట్రీట్?మెంట్ల విషయానికొస్తే.. సర్జరీ, రేడియేషన్ ఆంకాలజీ, మెడికల్ ఆంకాలజీ ట్రీట్‌మెంట్‌లు చేస్తారు. వీటిని రేడియాలజిస్ట్, పాతాలజిస్ట్‌లు కలిసి పని చేస్తారు. ఇందులో కూడా రకరకాల ట్రీట్‌మెంట్‌లు ఉన్నాయి. దీన్ని మల్టీ డిసిప్లినరీ టీమ్ అంటారు. క్యాన్సర్ గడ్డలు చిన్నగా ఉన్నప్పటికీ త్వరగా పెరుగుతాయి. కొన్ని పెద్దగా ఉన్నా, నిదానంగా పెరుగుతాయి. వీటికి ట్రీట్‌మె ంట్ చేయాలంటే కొన్ని అంశాలు పరిశీలించాలి. అవేంటం టే...ట్యూమర్ (క్యాన్సర్‌గడ్డ) సబ్ టైప్‌లో ఉండడం, దానిపై హార్మోన్ రిసెప్టార్ల స్థితి, హెఇఆర్2, నోడల్ స్టేటస్‌లను బట్టి ఉం టుంది. తర్వాత ట్యూమర్ స్టేజ్?ని బట్టి ట్రీట్‌మెంట్ ఇస్తారు. అవసరమైతే ఆంకోటైప్ డిఎక్స్ లేదా మామ్మో ప్రింట్ అనే స్పెషల్ టెస్ట్ చేస్తారు. పేషెంట్ వయసు, హెల్త్, మెనోపాజల్ స్థితి వంటివి చూసి ట్రీట్‌మెంట్ ఇస్తారు. జన్యుపరంగా వచ్చినవైతే వాటి పరిస్థితి చూసి ట్రీట్?మెంట్? చేస్తారు.

**సర్జరీలే ఎక్కువ**

ఎక్కువశాతం ఆడవాళ్లు బ్రెస్ట్ క్యాన్సర్?కి సర్జరీ చేయించుకుంటారు. వాటిలో కూడా రకాలున్నాయి. అయితే, పేషెంట్ పరిస్థితులు, కొన్ని వేరే కారణాల రీత్యా ట్రీట్?మెంట్ ఇస్తారు. వాటిలో బ్రెస్ట్ కన్జర్వింగ్ సర్జరీ లేదా మాస్టెక్టమీ ట్రీట్?మెంట్?లో క్యాన్సర్?ని వీలైనంతవరకు తొలగిస్తారు. మరో పద్ధతిలో చేతి కింద ఉన్న లింఫ్? నోడ్స్ వ్యాప్తి చెందకుండా ఉండేందుకు యాక్జిలరీ లింఫ్ నోడ్ డిసెక్షన్ చేస్తారు. బ్రెస్ట్ రీకన్?స్ట్రక్షన్? ట్రీట్?మెంట్?లో క్యాన్సర్ తొలగించి, రొమ్ము ఆకారాన్ని తిరిగి మామూలు స్థితికి తెస్తారు. చివరిగా పల్లేటివ్ ఇంటెంట్?లో అడ్వాన్స్?డ్? సింప్టమ్స్?, అంటే లక్షణాల నుంచి కొంత ఉపశమనాన్ని ఇస్తారు.

**రిస్క్ ఎప్పుడంటే..**

బ్రెస్ట్ బయాప్సీ చేసినప్పుడు లోబ్యులార్ కార్సినోమా ఇన్ సిటు (ఎల్?సిఐఎస్) లేదా బ్రెస్ట్?లో కణాలు లేదా కణజాలం ఎక్కువగా ఉండడం (హైపర్ ప్లేసియా) వల్ల రిస్క్ పెరుగుతుంది. ఫ్యామిలీ హిస్టరీలో తల్లి, సోదరి, కూతురు ఉంటే ఎక్కువ అయ్యే అవకాశం ఉంది. యంగ్ ఏజ్?లో వస్తే, రిస్క్ కూడా ఎక్కువే. అయినప్పటికీ, ఫ్యామిలీ హిస్టరీ లేకున్నా ఎఫెక్ట్ అవుతున్నారు చాలామంది. రేడియేషన్?కి ఎక్స్?పోజ్ అవ్వడం వల్ల వచ్చే ఛాన్స్ ఉంది. చిన్నప్పుడు లేదా యంగ్ ఏజ్?లో రేడియేషన్ ట్రీట్?మెంట్ తీసుకుని ఉంటే బ్రెస్ట్? క్యాన్సర్ రిస్క్ ఎక్కువ అవుతుంది. ఒబేసిటీ ఉన్నా, పెద్ద వయసులో లేదా 30 ఏండ్లు దాటాక మొదటి కాన్పు జరిగిన వాళ్లకు, పదకొండేండ్ల వయసులో పీరియడ్స్ రావడం మొదలయినా, మెనోపాజ్ మొదట్లో రిస్క్ ఎక్కువ. ఎక్కువసార్లు ప్రెగ్నెంట్ అయినవాళ్లతో పోలిస్తే అసలు ప్రెగ్నెంట్ కాకుండా ఉన్నవాళ్లకు రిస్క్. పోస్ట్ మెనోపాజల్ హార్మోన్ థెరపీ చేయించుకుంటున్న వాళ్లు, వాటికి హార్మోన్? టాబ్లెట్స్ వాడేవాళ్లలో ఎక్కువ. మెడికేషన్స్ ఆపేస్తే రిస్క్ తగ్గుతుంది. సర్వైవల్ రేట్ చూస్తే, మొదటి రెండు స్టేజ్?ల్లో 90 పైనే ఉంది. మూడో స్టేజ్?లో 70 శాతం, చివరి స్టేజ్?లో 20 శాతం మాత్రమే ఉంది. కాబట్టి, ఒక్కమాటలో చెప్పాలంటే... ఒక పొలంలో అన్నీ మంచి మొక్కలే ఉండవు. పంటను పాడు చేసే పిచ్చి మొక్కలు కూడా పెరుగుతుంటాయి. వాటిని గుర్తించి వెంటనే పెరికివేయకపోతే, పంటకే నష్టం. బ్రెస్ట్ క్యాన్సర్? కూడా అలాంటిదే. ఒక్కసారి క్యాన్సర్ కణాలు పెరిగితే వాటిని తీసేసే ప్రయత్నం చేయాలి. లేదంటే అది మిగతా భాగాలకు వ్యాపించి, ప్రాణాలకే ముప్పు తెస్తుంది.

డాక్టర్‌తో పనిలేకుండా..

డాక్టర్? దగ్గరికి వెళ్లకుండా బ్రెస్ట్ క్యాన్సర్ ఉందో లేదో బ్రెస్ట్ సెల్ఫ్ ఎగ్జామినేషన్ (బిఎస్?ఇ) ద్వారా తెలుసుకోవచ్చు. ఇది ఒక కామన్ స్క్రీనింగ్ మెథడ్. దీన్ని ఎవరైనా స్వయంగా టెస్ట్ చేసుకోవచ్చు. ఏం చేయాలంటే... రెండు రొమ్ము భాగాల్లో చేత్తో టచ్ చేసినప్పుడు గడ్డ (లంప్స్), వాపు, ఆకారంలో మార్పు ఉంటే అనుమానించాలి. అంతేకాకుండా, ఈ మెథడ్?లో ఏడు రకాల స్టెప్స్ ఉంటాయి. అవేంటంటే... పొజిషన్స్, పెరీమీటర్, పాల్పిటేషన్, ప్రెజర్, ప్యాటర్న్, ప్రాక్టీస్, ప్లానింగ్. ట్రీట్?మెంట్? చేయాలంటే రెగ్యులర్?గా బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ అనేది అవసరం. మొదటి రెండు స్టేజ్?ల్లో తెలిస్తే ట్రీట్?మెంట్ చేయడం ఈజీ అవుతుంది. రెగ్యులర్ స్క్రీనింగ్ ద్వారా ఈ ముప్పును తగ్గించొచ్చు.

**రిస్క్ తగ్గించాలంటే..**


వయసు పైబడడం లేదా జన్యుపరంగా వచ్చినా కూడా రిస్క్ తగ్గించొచ్చు. బ్రెస్ట్ క్యాన్సర్ రిస్క్ తగ్గాలంటే చాలా మార్గాలు ఉన్నాయి. అవేంటంటే... శరీర బరువు వయసుకు తగ్గట్టు ఉంచుకోవాలి. ఫిజికల్? యాక్టివిటీలు ఎక్కువగా చేయాలి. ఆల్కహాల్ తాగడం మానేయాలి లేదా మోతాదు అయినా తగ్గించాలి. పసిపిల్లలకు తల్లి పాలు ఇవ్వడం వల్ల కూడా రిస్క్ తగ్గుతుంది. ఒకవేళ ఫ్యామిలీ హిస్టరీలో ఉండి ఆ వ్యక్తికి ఎఫెక్ట్? అయి ఉంటే, జీన్స్ ఉన్నాయేమో చూడాలి.
ఏదేమయినా ఈ సమస్య నుంచి బయటపడాలంటే హెల్దీగా ఉండాలి. అప్పుడే రిస్క్? తగ్గుతుంది. ఎంత త్వరగా కనుక్కుని, ట్రీట్?మెంట్ తీసుకుంటే అంత బాగా నయం అవుతుంది. ట్రీట్?మెంట్?లో సర్జరీ, రేడియేషన్, మెడికేషన్స్? మొదట్లోనే ట్రీట్?మెంట్ స్టార్ట్ చేయొచ్చు. 'ది అమెరికన్ క్యాన్సర్ సొసైటీ' (ఎసిఎస్) రిపోర్ట్స్ ప్రకారం, మొదట్లోనే ట్రీట్మెంట్ చేయించుకున్నవాళ్లు ఐదేండ్లు, అంతకంటే ఎక్కువకాలం బతికినట్టు చెప్తున్నాయి. అయితే, చివరి స్టేజ్‌లో అయితే ఎక్కువకాలం ట్రీట్‌మెంట్ తీసుకోవాల్సి వస్తుంది.

# మధుమేహం యొక్క క్రూరమైన ప్రభావాలు ఇవి, సమయానికి వీటిని నియంత్రించకపోతే ప్రాణాంతకమే..





నియంత్రణ లేని లేదా సరిగా నిర్వహించబడని, మధుమేహం మీ ఆరోగ్యం యొక్క వివిధ అంశాలపై అనేక హానికరమైన ప్రభావాలను కలిగి ఉంటుంది. డయాబెటిస్‌లో వివిధ రకాలు ఉన్నాయి, వీటిలో టైప్ 1 డయాబెటిస్, టైప్ 2 డయాబెటిస్ మరియు జెస్టేషనల్ డయాబెటిస్ ఉన్నాయి. మధుమేహాన్ని నివారించడానికి, ఆరోగ్యకరమైన ఆహారం మరియు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడం చాలా ముఖ్యం. డయాబెటిస్ మీకు హాని కలిగించే (బ్రూటల్ ఎఫెక్ట్స్ ఆఫ్ డయాబెటిస్) 10 విషయాలు ఇక్కడ ఉన్నాయి. గుండె సమస్యలు మధుమేహం గుండెపోటు, స్ట్రోక్ మరియు పెరిఫెరల్ ఆర్టరీ వ్యాధి వంటి హృదయ సంబంధ వ్యాధులను అభివృద్ధి చేసే ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక రక్త చక్కెర స్థాయిలు రక్త నాళాలను దెబ్బతీస్తాయి మరియు ఫలకం ఏర్పడటానికి దోహదం చేస్తాయి, ధమనుల సంకుచితం మరియు రక్త ప్రవాహాన్ని అడ్డుకుంటుంది. నరాల నష్టం (నరాలవ్యాధి) రక్తంలో అధిక చక్కెర స్థాయిలకు దీర్ఘకాలిక బహిర్గతం నరాల దెబ్బతినడానికి దారితీస్తుంది, సాధారణంగా చేతులు మరియు కాళ్ళలో తిమ్మిరి, జలదరింపు మరియు నొప్పి వంటి లక్షణాలను కలిగిస్తుంది. ఈ పరిస్థితిని డయాబెటిక్ న్యూరోపతి అంటారు. మీ లైంగిక శక్తి పెంచుకోవడానికి.. ఆనందాన్ని రెట్టింపు చేసుకోవడానికి బీట్ రూట్, గుమ్మడి గింజలతో పాటు మరో 3 ఫుడ్స్ మూత్రపిండాల నష్టం (నెఫ్రోపతి) మూత్రపిండాల వ్యాధికి మధుమేహం ప్రధాన కారణం. కాలక్రమేణా, అధిక రక్తంలో చక్కెర స్థాయిలు మూత్రపిండాలలోని రక్త నాళాలను దెబ్బతీస్తాయి, శరీరం నుండి వ్యర్థాలను మరియు అదనపు ద్రవాన్ని ఫిల్టర్ చేసే సామర్థ్యాన్ని తగ్గిస్తాయి. ఇది దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధికి పురోగమిస్తుంది మరియు చివరికి డయాలసిస్ లేదా మూత్రపిండ మార్పిడి అవసరమవుతుంది. వేడి నీళ్లు చల్లటి నీళ్లు.. బరువు తగ్గడానికి ఏది బెటర్ అంటే? కంటి సమస్యలు (రెటినోపతి) డయాబెటిస్ రెటీనాలోని రక్తనాళాలపై ప్రభావం చూపుతుంది, ఇది డయాబెటిక్ రెటినోపతి అనే పరిస్థితికి దారితీస్తుంది. ఇది దృష్టి సమస్యలను కలిగిస్తుంది మరియు చికిత్స చేయకుండా వదిలేస్తే, తీవ్రమైన దృష్టి నష్టం లేదా అంధత్వానికి కూడా దారితీస్తుంది. పాదాల సమస్యలు మధుమేహం వలన పాదాలలో రక్త ప్రసరణ సరిగా జరగదు మరియు నరాల దెబ్బతింటుంది, దీని వలన వ్యక్తులు పాదాల పుండ్లు, ఇన్ఫెక్షన్లు మరియు నెమ్మదిగా గాయం నయం అయ్యే అవకాశం ఉంది. తీవ్రమైన సందర్భాల్లో, ఇది పాదం లేదా కాలు యొక్క విచ్ఛేదనానికి దారితీస్తుంది. చర్మ పరిస్థితి పొడి



చర్మం, ఫంగల్ మరియు బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు, దురద మరియు నెమ్మదిగా గాయం నయం చేయడం వంటి వివిధ చర్మ సమస్యలకు మధుమేహం దారితీస్తుంది. అధిక రక్త చక్కెర స్థాయిలు బ్యాక్టీరియా మరియు శిలీంధ్రాల పెరుగుదలకు అనుకూలమైన వాతావరణాన్ని అందిస్తాయి. సంక్రమణ ప్రమాదం పెరిగింది మధుమేహం రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది, వ్యక్తులు ఇన్ఫెక్షన్ల బారిన పడే అవకాశం ఉంది. మధుమేహం ఉన్నవారిలో సాధారణ అంటువ్యాధులు మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లు, చర్మ వ్యాధులు మరియు పునరావృతమయ్యే ఈస్ట్ ఇన్ఫెక్షన్లు. నోటి సమస్యలు మధుమేహం చిగుళ్ల వ్యాధి (పీరియాడోంటిటిస్) మరియు దంత క్షయం ప్రమాదాన్ని పెంచుతుంది. రక్తంలో అధిక చక్కెర స్థాయిలు నోటిలో బ్యాక్టీరియా పెరుగుదలకు దోహదం చేస్తాయి మరియు నోటి ఇన్ఫెక్షన్లతో పోరాడే శరీర సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. మానసిక ఆరోగ్య సమస్యలు డయాబెటిస్ డిప్రెషన్ మరియు యాంగ్జయిటీ వంటి మానసిక ఆరోగ్య రుగ్మతల ప్రమాదాన్ని పెంచుతుంది. మధుమేహం వంటి దీర్ఘకాలిక పరిస్థితిని నిర్వహించడం మానసికంగా సవాలుగా ఉంటుంది మరియు ఒక వ్యక్తి యొక్క మొత్తం శ్రేయస్సును ప్రభావితం చేస్తుంది. (నిరాకరణ: ఇక్కడ ఇవ్వబడిన సమాచారం ఇంటి నివారణలు మరియు సాధారణ సమాచారంపై ఆధారపడి ఉంటుంది. దానిని స్వీకరించే ముందు తప్పనిసరిగా వైద్య సలహా తీసుకోవాలి. తెలుగు బోల్డ్ స్కై దీనిని ధృవీకరించలేదు.)

# ఆయుష్షుతో పాటు ఆరోగ్యం.. డబ్బు ఖర్చులేని సింపుల్ హెల్త్ సీక్రెట్స్!!

చాలామంది తాము ఆరోగ్యంగా ఉండటం లేదని బాధపడుతుంటారు. ఏం చేసినా ఆరోగ్యం రావడంలేదని మదన పడుతుంటారు. మరికొందరు వయసు పెరుగుతున్న కొద్దీ ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతూ ఉంటారు. బాధలు, ఆలోచనలు, ఆందోళనలు పక్కన పెట్టి ప్రతీ ఒక్కరూ చెయ్యాల్సిన చిన్న చిన్న పనులు ఉన్నాయి. అవి డబ్బుతో కూడుకున్న పనులు కూడా కాదు. ఇక వాటిని అనుసరిస్తే కచ్చితంగా ఆరోగ్యం మీ సొంతం అయ్యి తీరుతుంది. ఇక ఆయుష్షు తో పాటు ఆరోగ్యం కోసం ఆలోచించే వారి కోసం సింపుల్ చిట్కాలను ఇక్కడ మీకందిస్తున్నాం. ఈ మూడే యువతలో అనారోగ్యాలకు కారణం ఒక వ్యక్తి ఆరోగ్యం కానీ ఆయుష్షు కానీ వారి జీవన విధానం పై ఆధారపడి ఉంటుంది. మనం తీసుకునే ఆహారం, మన లైఫ్ స్టైల్ , శారీరక శ్రమ, మానసిక ఒత్తిడిని బ్యాలెన్స్ చేసుకోవడం వంటి అంశాలపై మన ఆరోగ్యంతో పాటు మన ఆయుష్షు కూడా ఆధారపడి ఉంటుంది. ప్రస్తుత సమాజంలో పరుగుల ప్రపంచంలో ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టకుండా పరుగులు పెడుతున్న యువత, సమయానికి నిద్ర పోరు. సమయం ప్రకారం భోజనం చెయ్యరు. శరీరానికి చేటు చేసే జంక్ ఫుడ్స్ తినటానికి అలవాటు పడుతున్నారు.





శారీరక శ్రమ అసలే లేదు. తీరా అనారోగ్యాల బారిన పడిన తర్వాత ఆరోగ్యం కోసం వెంపర్లాడుతున్నారు. ఈ మూడు పనులు క్రమపద్దతిలో చేస్తే ఆరోగ్యం, ఆయుష్షు ఇక ఆ పరిస్థితి రాకుండా ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా పాటించవలసిన చిన్న చిన్న నియమాలు ఉన్నాయి. ఆ నియమాలలో మొదటిది వ్యాయామం చేయటం. రెండవది సరైన ఆహారం. మూడవది కంటి నిండా నిద్ర. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా శరీరాన్ని దృఢంగా ఉంచుకోవడమే కాకుండా, మానసికంగానూ దృఢత్వం లభిస్తుంది. మనిషి ఆరోగ్యంగా ఉండటానికి వ్యాయామం ఎంతగానో దోహదం చేస్తుంది. ఒత్తిడిని తగ్గించడానికి వ్యాయామం ఎంతగానో ఉపయోగపడుతుంది. కాబట్టి ఆరోగ్యంగా ఉండాలనుకునే వారు తమ జీవితంలో వ్యాయామం చేయడాన్ని ఒక భాగం చేసుకోవాలి. ఈజీగా బరువును తగ్గించే నాలుగు వంటింటి పదార్ధాలు ఇవే!! నిద్ర, ఆహారం విషయంలో గుర్తు పెట్టుకోవాల్సిన అంశాలివే సరైన సమయానికి నిద్రపోవడం, అనవసరమైన ఆందోళనలు మనసుకు తీసుకోకుండా ఉండడం, ప్రశాంతంగా జీవించడానికి ప్రాధాన్యతనివ్వడం, ఉదయాన్నే సూర్యోదయాన వాకింగ్ చేయడం వంటి లక్షణాలు మనిషి ఆయుర్దాయాన్ని, ఆరోగ్యాన్ని పెంచుతాయి. రోజూ కనీసం 8 గంటలైనా నిద్రపోవాలి. నిద్ర మనిషికి లేచిన తరువాత పని చేసే శక్తిని, ఉత్సాహాన్ని ఇస్తుంది. ఇక ఆహారం విషయంలో జాగ్రత్త వహించాలి. తాము ఏం ఆహారం తీసుకుంటున్నాం? ఏ సమయానికి భోజనం చేస్తున్నాం? తాము తినే ఆహారంలో పోషకాలు ఎన్ని ? వంటి వివరాలను గుర్తించి తదనుగుణంగా ఆహారం తీసుకోవాలి. బయట జంక్ ఫుడ్స్ కు గుడ్ బై చెప్పాలి.రూ. 8 కోట్ల విలువైన ఫ్లాట్ కొనుగోలు చేసిన సమంత.. ఎక్కడంటే..! జీవనశైలి మార్పులతో మంచి ఆరోగ్యం... ఆపై మంచి ఆయుష్షు వ్యాయామం, ఆహారం, నిద్ర మూడు విషయాల్లో జాగ్రత్తలు తీసుకుని జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చు అని వైద్య నిపుణులు పదే పదే చెబుతున్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవాటు చేసుకుంటే రోగాల బారి నుండి బయటపడతారు. అంతేకాదు అనారోగ్యాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉన్నవారి ఆయుష్షు కూడా పెరుగుతుంది. అందుకే ఆయుష్షు, ఆరోగ్యం రెండూ కావాలంటే ఈ జీవన విధానం అలవాటు చేసుకోండి.

# ఈ ఒక్క హోమంతో శత్రువులపై సులభంగా విజయం సాధించొచ్చు... దుష్ట శక్తుల పీడ కూడా తొలగిపోతుంది...!

హిందూ మతంలో హోమానికి ఎంతో విశిష్టత ఉంది. హోమానికి మతపరమైన సంబంధమే కాదు.. శాస్త్రీయ పరంగా కూడా సంబంధం ఉంది. పురాణాల కాలం నుంచి నేటి ఆధునిక యుగం వరకు హోమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. జాతకాలను నమ్మేవారు.. ప్రతికూల ప్రభావాలు తొలగిపోవాలని కోరుకునేవారంతా, సకాలంలో వర్షాలు కురవాలని హోమాలను నిర్వహిస్తుంటారు. హోమాలలో సుదర్శన హోమానికి ఎంతో ప్రత్యేకత ఉంది. ఈ సుదర్శన హోమం అనేది అగ్నితో కూడిన హిందూ ఆచారం. ఈ హోమంలో పాల్గొన్న వారికి ప్రతికూల ప్రభావం నుంచి విముక్తి లభించడమే కాదు.. శత్రువులపైనా విజయం సాధిస్తారని, దుష్ట శక్తుల పీడ నుంచి విరగడవుతుందని పండితులు చెబుతారు.

అంతేకాదు ఈ హోమం వల్ల మన శరీరం శుద్ధీకరణ జరిగి, శక్తిని, ఆరోగ్యాన్ని పునరుద్ధరించడంలో సహాయపడుతుంది. ఇది మన విజయాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ సుదర్శన హోమం మూలం సుదర్శన చక్రానికి రుణపడి ఉంది. అమెజాన్ మొబైల్ ధమాకా ఎ ఇంతకు ముందెప్పుడూ లేనంత తగ్గింపు ధరలతో స్మార్ట్ ఫోన్లు!

పురాణాల ప్రకారం లోకానికి సంరక్షకుడైన విష్ణుమూర్తి చేతిలోని ప్రధాన మానసిక ఆయుధాలలో సుదర్శన చక్రం ఒకటి. లోకంలో ఎదురయ్యే ప్రతికూలతలను తన సుదర్శన చక్రంతో విష్ణువు ముక్కలు చేస్తాడని పెద్దలు చెబుతారు. హిందూ గ్రంథాల ప్రకారం, సుదర్శన చక్రం సూర్య భగవానుడి నుంచి ఉద్భవించింది. ఈ ఆయుధానికి 108 రంపం అంచులు ఉన్నాయని పురాణాల్లో పేర్కొనబడింది. అందుకే సుదర్శన చక్రాన్ని కోటి సూర్యప్రభల శక్తిని కలిగి ఉన్న శక్తింతమైన ఆయుధంగా పేర్కొంటారు.

**సుదర్శన హోమం ఎవరు చేయాలి?**

ఈ సుదర్శన హోమం పురుషులు, స్త్రీలు ఎవరైనా చేయొచ్చు.
ఈ హోమం వల్ల దుష్ట శక్తుల పీడ తొలగిపోతుంది.
బలమైన శత్రువులపై విజయం సాధించొచ్చు.
ఆరోగ్య సమస్యల నుంచి బయటపడొచ్చు.
'ఓం నమో భగవతే మహా సుదర్శనాయ దీప్తే జ్వాలాపరీతాయ సర్వదిగ్భోభనకారాయ బ్రాహ్మణేపర జ్యోతిషే హమ్ పహత్ స్వాహా

**సుదర్శన హోమం వల్ల కలిగే ప్రయోజనాలు..**

ఈ హోమం వల్ల ఐశ్వర్యం, శ్రేయస్సు పొందొచ్చు.

ఇది మనలోని హానికరమైన, విషపూరితమైన శక్తులను శుద్ధి చేయడంలో సహాయపడుతుంది. సుదర్శన హోమం చేయడం వల్ల మీరు కోరిన కోరికలన్నీ నెరవేరుతాయి. ఈ హోమం వల్ల దీర్ఘకాలిక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**సుదర్శన హోమం ఎప్పుడు, ఎక్కడ చేయాలి?**

ఈ సుదర్శన హోమాన్ని ఏకాదశి, ద్వాదశి, పూర్ణిమ రోజున చేయొచ్చు. వారంలోని ఏడు రోజులలో బుధవారం, శనివారాలలో చేయడం వల్ల సుదర్శన హోమం ప్రయోజనాలు పుష్కలంగా లభిస్తాయి. ఈ హోమాన్ని శ్రీ మహా విష్ణు దేవాలయంలో పూజారి ఆధ్వర్యంలో జరగాలి. ఒకవేళ మీ ఇంట్లో జరపాలంటే పండితులను సంప్రదించాలి.

**ఎలా చేయాలంటే..**

సుదర్శన మంత్ర జపం పఠనంతో ఈ హోమం ప్రారంభమవుతుంది.
సుదర్శనాయ నామంతో ప్రారంభమై నారాయణ కృపవ్యూహ తేజశ్చక్రాయ నామంతో ముగిసే సుదర్శన అష్టోత్తరం పారాయణ జరుగుతుంది.
హోమంలో పాల్గొన్న పూజారి మిమ్మల్ని ఆశీర్వదించడానికి దేవతల్ని పిలిచేందుకు సుదర్శన హోమ మహా సంకల్పాన్ని తీసుకుంటాడు.
పూజారి కుంభం, వరుణుడు, లక్ష్మీదేవి, నారాయణుడు, సుదర్శన దేవతలతో సహా అన్ని దేవతలను ఆవాహన చేసి షోడశోపచార ఆరాధన చేస్తారు.
ఆ తర్వాత 108 సార్లు ఆహుతితో చేసిన శ్రీ సుదర్శన షడక్షరితో హోమం ప్రారంభిస్తారు. అన్ని ఆహుతుల తర్వాత హోమం ముగింపు, పూర్ణాహుతి జరుగుతుంది. హోమంలోని భస్మాన్ని నుదుటిపైన ధరించడంతో హోమం ముగుస్తుంది.

**ఈ హోమానికి కావాల్సిన సామాగ్రి..**

సుదర్శన హోమానికి ప్రధానంగా కావాల్సింది సుదర్శన యంత్రం. దీన్ని



సుదర్శన మంత్ర జపంతో పూజిస్తారు. హోమం కోసం వెన్న, మూలికలు, కొన్ని చెట్ల కర్రలతో సహా హోమ సామాగ్రి అవసరం. వీటిని శక్తివంతమైన మంత్రోచ్ఛారణలతో పాటు అగ్నిలో సమర్పించాలి. వీటితో పాటు సుదర్శన భగవానుడికి నైవేద్యాలలో పండ్లు, పువ్వులు, అగర్ బత్తీలు, నైవేద్యం ప్రసాదంగా పెట్టాలి. సుదర్శన యజమాని అయిన విష్ణువు పూజలో తులసి ఆకులు ఉండేలా చూసుకోవాలి. ఈ హోమానికి అయ్యే ఖర్చు అర్చకులు, ఇతర వస్తువులతో పాటు కలిపి మొత్తం రూ.10 వేల వరకు అవుతుంది. ఆయా ఆలయాలను బట్టి అదనపు రుసుం కూడా ఉండొచ్చు.

# అమరనాథ్ గుహల్లో ఇప్పటికీ వీడని మిస్టరీలెన్నో...!



**హిమ గిరుల్లో సంవత్సరంలో కేవలం రెండు మాసాలు మాత్రమే దర్శనమిచ్చే అమరనాథ హిమ లింగం సహజంగా వెలుస్తుందా.. అది సాక్షాత్ శివయ్య స్వరూపమేనా? కైలాస నాథుడు కొలువయ్యాడని నమ్మే అమరనాథ్ యాత్ర గురించి ఇప్పటికీ వీడని మిస్టరీలెన్నో ఉన్నాయి.. ఆ విశేషాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం...**

హిందూ మతాన్ని విశ్వసించే వారంతా పరమేశ్వరుడిని ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. శివయ్యను కొలిచే వారిలో ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కనీసం ఒక్కసారైనా అమరనాథ్ యాత్ర చేయాలని.. జమ్మూ కాశ్మీర్ హిమాలయాల్లోని అమరనాథ్ గుహల్లో మంచు రూపంలో కొలువైన కైలాసనాథుడిని దర్శించుకోవాలని శివ భక్తులు తమ ప్రాణాలను పణంగా పెట్టి మరీ వెళ్తారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 17వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. అమరనాథ్ యాత్రకు వెళ్లాలనే ఆసక్తి ఉన్నవారు అమరనాథ్ బోర్డ్ అధికారిక వెబ్‌సైట్‌లో లేదా దేశవ్యాప్తంగా ఉండే పలు బ్యాంకు శాఖల్లో తగిన రుసుము చెల్లించి తమ వివరాలను నమోదు చేసుకోవాలి. దక్షిణ కాశ్మీర్‌లోని హిమాలయాల్లో 3,880 మీటర్ల ఎత్తులో ఉండే అమరనాథ్ క్షేత్రాన్ని దర్శించుకునేందుకు ఈ ఏడాది జులై 1వ తేదీ నుంచి యాత్ర ప్రారంభం కానుంది. ఆగస్టు 31వ తేదీన ఈ యాత్ర ముగియనుంది. అంటే మొత్తం 62 రోజుల పాటు ఈ అమరనాథ్ యాత్ర కొనసాగింది. ఇదిలా ఉండగా అమరనాథ్ యాత్ర గురించి ఇప్పటికీ అంతుచిక్కని రహస్యాలెన్నో అలానే ఉండిపోయాయి. ఎంత టెక్నాలజీ పెరిగినా.. వాటి గురించి తెలుసుకునేందుకు ఎంత ప్రయత్నించినా ఎవ్వరికీ సాధ్యపడలే. ఈ సందర్భంగా అమరనాథ్ యాత్ర గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**అప్పటి పావురాలు ఇప్పటికీ సజీవంగా..**

హిందూ పురాణాల ప్రకారం, కైలాసనాథుడు అమరనాథ్ గుహలోనే పార్వతీ దేవికి 'అమరత్వం' మంత్రాన్ని వివరించాడు. పరమేశ్వరుడు పార్వతీదేవికి అమరత్వం గురించి వివరించే సమయంలో ఆ గుహలో రెండు పావురాలు కూడా ఆ మంత్రాన్ని విన్నాయి. అందుకే ఈ జంట పావురాలు ఇప్పటికీ అదే గుహలో సజీవంగా ఉన్నాయి. శివయ్య చెప్పే 'అమరత్వం' రహస్యం విన్న వారికి మరణం అనేది ఎప్పటికీ సంభవించదు. పరమేశ్వరుడు మూడో కన్ను తెరవడం వల్ల ఏర్పడిన అగ్ని వల్ల ఈ గుహ ఏర్పడిందని పురాణాల ద్వారా తెలుస్తోంది. ఇక్కడ ఉండే శివలింగం సహజంగానే పెరుగుతుంది. అందుకే ఈ లింగాన్ని 'స్వయంభూ లింగం' అని అంటారు. పరమేశ్వరుడు భూమి, నీరు, గాలి, నిప్పు, ఆకాశం అనే పంచ భూతాలను ఇక్కడే వదిలిపెట్టారని, అందుకే ఈ ప్రాంతాన్ని 'పంచతరణి' అని కూడా పిలుస్తారని స్థల పురాణంలో ప్రస్తావించబడింది. పరమశివుడు అమరనాథ్ గుహలో జలరూపంలో దర్శనమిస్తాడని భక్తులు నమ్ముతారు. ఈ హిమ లింగాన్ని దర్శించుకునేందుకు ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు విచ్చేస్తారు.

**ఇప్పటికీ మిస్టరీనే..**

అమరనాథ్ గుహకు చేరుకునే ఆరు కిలోమీటర్ల దూరంలో ఐదు ప్రాంతాలను పంచభూతాల పేర్లతో పిలుస్తారు. అమరనాథ్ వద్ద ప్రవేశించే పంచ(ఐదు) నదులు... శివయ్య జటాజూటం నుంచి ప్రవహించాయని నమ్ముతారు. అమరనాథ్ గుహలోని శివ లింగం దగ్గర నుంచి ఎప్పుడూ నీరు ప్రవహిస్తూనే ఉంటుంది. ఈ నీరు ఎక్కడి నుంచి ప్రారంభమవుతుంది... ఎలా వస్తుందనేది ఇప్పటికీ మిస్టరీగానే మిగిలిపోయింది. ఈ అమరనాథ్ గుహ సుమారు 5 వేల సంవ్సరాల కంటే పురాతనమైనది.

**ఎలా చేరుకోవాలంటే..**

అమరనాథ్ గుహ సాగర మట్టానికి సుమారు 3,800 మీటర్ల ఎత్తులో ఉంటుంది. జమ్మూ నగరానికి 178 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. రైలు లేదా బస్సుల్లో వచ్చేవారు జమ్మూలో దిగి బస్సు లేదా క్యాబ్ ద్వారా 373 కిలోమీటర్ల దూరంలో ఉన్న బల్తాల్ లేదా 260 కిలోమీటర్ల దూరంలో ఉన్న పహల్గామ్‌కు చేరుకోవాలి. బల్తాల్ నుంచి అమరనాథ్ చేరుకునేందుకు ఒకట్రెండు రోజులు ట్రెక్కింగ్ చేయాల్సి ఉంటుంది. పహల్గామ్ వెళ్లాలంటే దాదాపు 36 నుంచి 48 కిలోమీటర్ల వరకు ట్రెక్కింగ్ చేయాలి. ఈ మార్గంలో ట్రెక్కింగుకు సుమారు 3 నుంచి 5 రోజుల సమయం పడుతుంది.

# అక్కడ కొలువైన అమ్మవారికి శిరస్సు ఉండదు.. ఎందుకో తెలుసా...

**సాధారణంగా మనం ఏ గుడికి వెళ్లినా దేవుడి విగ్రహాలు దర్శనమిస్తుంటాయి. ఆ విగ్రహానికి శిరస్సు నుంచి పాదాల వరకు పూర్తి రూపం కనిపిస్తుంది. కానీ విశాఖ జిల్లాలోని ఆ గుడిలో మాత్రం అమ్మవారికి శిరస్సు ఉండదు.. ఇంతకీ అక్కడ అమ్మవారికి శిరస్సు ఎందుకు ఉండదు.. అందుకు గల కారణాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం... మనలో ఎవరైనా గుడికి వెళ్తే ఎవరైనా కొబ్బరికాయ కొట్టడం, పండ్లను, పువ్వులను, చీరలను, పట్టు బట్టలను, నైవేద్యాల వంటి వాటిని సమర్పించడం చూస్తూ ఉంటాం. అలాగే ప్రతి ఆలయంలోనూ విగ్రహానికి శిరస్సు నుంచి పాదాల వరకు పూర్తి రూపం ఉంటుంది. కానీ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ జిల్లాలో మాత్రం కొలువైన అమ్మవారి విగ్రహానికి శిరస్సు అనేదే ఉండదు. ఆ స్థానంలో ఓంకారం అనే రూపంలో దర్శనమిస్తుంది. విచిత్రం ఏంటంటే.. ఈ ఆలయంలో కొలువైన అమ్మవారి పాదాల దగ్గర శిరస్సు ఉంటుంది.**

ఈ అమ్మవారికి కేవలం బిందెడు పసుపు నీళ్లను సమర్పించుకుంటే చాలు.. భక్తుల కోరికలన్నీ తీర్చేస్తుందని చాలా మంది నమ్ముతారు. ఈ సందర్భంగా అంతటి విశిష్టత ఉన్న శ్రీ ఎరుకుమాంబ ఆలయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడుంది.. ఈ అమ్మవారి ప్రత్యేకతలేంటి.. ఇక్కడ అమ్మవారి శిరస్సు ఎందుకని పాదాల దగ్గర ఉంటుంది.. ఈ అమ్మవారికి పసుపు నీళ్లను మాత్రమే ఎందుకు సమర్పిస్తారనే పూర్తి విశేషాలను ఇప్పుడు తెలుసుకుందాం...

హిందూ పురాణాల ప్రకారం, అమ్మలగన్న అమ్మ ఆది పరాశక్తిగా పరిగణిస్తారు. అమ్మవారికి అనేక రూపాలున్నాయి. అమ్మవారు ఒక్కో గ్రామంలో ఒక్కో రూపంలో కొలువై ఉంటారు. అంతేకాదు అమ్మవారు కొన్ని ప్రాంతాల్లో స్వయంభువుగా వెలిసి భక్తుల కోరికలను తీరుస్తూ మనకు దర్శన భాగ్యం కలిగిస్తారు. అలాంటి అమ్మవారిలో ఒకరే విశాఖపట్నం జిల్లా అక్కయ్యపాలెం సమీపంలోని దొండపర్తిలో వెలసిన శ్రీ ఎరుకుమాంబ అమ్మవారు. ఈ అమ్మవారు మూడో శతాబ్దంలో వెలిసినట్లు పెద్దలు చెబుతారు. కేవలం విశాఖ వాసులకే కాకుండా ఉత్తరాంధ్రలోనే ఈ అమ్మవారిని సత్యం చెప్పే తల్లిగా శ్రీ ఎరుకుమాంబను కొలుస్తారు.


**మే నెలలో పుట్టిన వ్యక్తులు మొండిగా ఉంటారా?**
**వీరి లక్షణాలు ఎంత విభిన్నంగా ఉంటాయో చూడండి...**

**గౌరీ స్వరూపంగా..**

ఇక్కడ కొలువై ఉన్న అమ్మవారి వెనుక భాగంలో శ్రీ చక్రం ఉందని భక్తులు చెబుతారు. ఈ అమ్మవారిని గౌరీ స్వరూపంగా భావిస్తారు. ఒకప్పుడు రైల్వేస్టేషన్ పక్కనే ఉన్న వైర్‌లెస్ కాలనీలో ఎరుకుమాంబ అమ్మవారు పూజలందుకునే వారని స్థానికులు చెబుతున్నారు. అయితే రైల్వేస్టేషన్ నిర్మాణ సమయంలో ఆ గ్రామాన్ని వదిలి అందరూ వెళ్లిపోయారు. ఆ సమయంలో అమ్మవారిని గ్రామస్తులందరూ అక్కడే వదిలేసి వచ్చారు. అయితే భక్తులు ఎక్కడ ఉంటారో.. తాను అక్కడే ఉంటానని అమ్మవారికి కొందరికి కలలో కనిపించి చెప్పారని స్థానికులు చెబుతుంటారు.

**శిరస్సు ఎందుకు ఉండదంటే..**

స్థానికులు తెలిపిన వివరాలు, స్థల పురాణం ప్రకారం.. గౌరీ స్వరూపమైన ఈ అమ్మవారి విగ్రహాన్ని ఎద్దులబండి మీద ఉంచి తీసుకొస్తున్నప్పుడు.. అది ఆగిన చోట అమ్మవారికి ఆలయం కట్టాలని అప్పటి పెద్దలు నిర్ణయించుకున్నారట. ఆ సమయంలోనే అమ్మవారి విగ్రహం నుంచి శిరస్సు వేరు పడిందట. అలా వేరు పడిన శిరస్సు అతికించేందుకు ప్రయత్నించినా అస్సలు సాధ్యపడలేదట. ఆ సమయంలో భక్తులు అమ్మవారిని వేడుకొంటుండగా.. తన కాళ్ల దగ్గరే శిరస్సు పెట్టి.. కంఠం దగ్గర పసుపు నీళ్లు పోస్తే చాలు చల్లని దీవెనలు అందిస్తానని ఎరుకుమాంబ అమ్మవారు భక్తులకు చెప్పారట. అప్పటి నుంచి ఆ గుడికి వెళ్లిన ప్రతి ఒక్కరూ బిందెడు నీళ్లను సమర్పించుకుంటూ తమ మొక్కులు తీర్చుకుంటున్నారు.



కలియుగంలో ప్రజల సంక్షేమాన్ని కోరుతూ వెలసిన దేవతల్లో ఎరుకుమాంబ ఒకరు. ఈ అమ్మవారికి బుధవారం రోజున పవిత్రమైన పసుపు నీళ్లను ఎవరైతే సమర్పిస్తారో.. వారి కోరిన కోరికలన్నీ కచ్చితంగా తీరుతాయని నమ్ముతారు. అందుకే ఉత్తరాంధ్రతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా ఇక్కడ కొలువై ఉన్న అమ్మవారికి స్నానోత్సవ వేడుకలలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందుతారు. అంతేకాదు వివాహ సమస్యలతో ఇబ్బంది పడే వారు కళ్యాణ యోగం పొందుతారని చాలా మంది నమ్ముతారు.

# గుడిలో తీర్థం ఎలా తీసుకోవాలి...

**తీర్థాన్ని తీసుకునేటప్పుడు ఎలాంటి నియమాలను పాటించాలంటే... తీర్థం తీసుకునే పద్ధతులు..**
**తీర్థాన్ని తీసుకున్నాక తలకు చేత్తో రాయకండి.. తీర్థం తీసుకునే వేళ ఈ తప్పులు చేయకండి..**



హిందూ మత విశ్వాసాల ప్రకారం, భగవంతుడిని ఆరాధించడం పూర్తయిన తర్వాత తీర్థం తీసుకోవడాన్ని పుణ్య కార్యంగా భావిస్తారు. అందుకే ఏ గుడికి వెళ్లినా ప్రతి ఒక్కరూ పండితుల నుంచి పవిత్ర జలాన్నీ స్వీకరిస్తారు. ఈ తీర్థాన్ని హస్త గోకర్ణ ముద్ర వేసి తీసుకుంటూ ఉంటారు. ఈ ముద్రలో బొటనవేలు చూపుడువేలిని నియంత్రిస్తుంది. చివరి మూడు వేళ్లు మాత్రమే ముందుకు సాగుతాయి. ఈ ముద్రలో భక్తులందరూ భగవంతుని పవిత్ర జలాన్ని తీసుకుని నోటిలో వేసుకోవాలి. తీర్థం తీసుకునేటప్పుడు కొద్దిగానే తీసుకోవాలి. ఈ సందర్భంగా తీర్థాన్ని ఇలాగే ఎందుకు తీసుకోవాలి.. ఆలయంలో తీర్థం తీసుకునే విధానాలు.. తీర్థానికి ఉన్న ప్రాముఖ్యతలేంటో ఇప్పుడు తెలుసుకుందాం...

**తీర్థాన్ని ఎన్నిసార్లు తీసుకోవాలి..**

హిందూ గ్రంథాల ప్రకారం, ఇంట్లో అయినా, ఆలయంలో అయినా పూజ చేసిన తర్వాతే తీర్థాన్ని తీసుకోవాలి. ఇంట్లో అన్నం తినే అవకాశం లేనివారు మూడుసార్లు తీర్థం చేసుకోవాలి. అదే గుడికి వెళ్లినప్పుడు ఒకసారి మాత్రమే తీర్థాన్ని తీసుకోవాలి. ఏకాదశి రోజున ఉపవాసం ఉండే భక్తులందరూ, ఉపవాసం తర్వాతి రోజు సూర్యోదయం వేళ మరోసారి తీర్థం తీసుకోవాలి. అప్పుడే మీ ఉపవాసం ముగింపును సూచిస్తుంది. మీ ఇంట్లో సత్యనారాయణ వ్రతం జరుగుతున్న సమయంలో, ఉదయం పూజ చేసిన వెంటనే పవిత్ర జలాన్ని తీసుకోరాదు. అయితే మహాపూజ లేదా శ్రాద్ధం తర్వాత, సత్యనారాయణ కథ వినడానికి ముందు తీర్థ జలాన్ని తీసుకోవాలి. తీర్థాలలో నాలుగు రకాలుంటాయి. అందులో మొదటి జల తీర్థం.. రెండోది కషాయ తీర్థం.. మూడోది పంచామృత తీర్థం, నాలుగో పానక తీర్థం.. వీటితో పాటు తులసి తీర్థం, బిల్వ తీర్థం, పచ్చకర్పూర తీర్థాలను ప్రత్యేక సందర్భాల్లో పంచుతారు. వీటిని సేవించడం వల్ల మానసిక ప్రశాంతత ఏర్పడుతుంది. జల తీర్థం తీసుకుంటే అకస్మాత్తుగా మరణం సంభవించకుండా, అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అంతేకాదు సకల పాపాలన్నీ తొలగిపోతాయి. మీ వ్యక్తిగత జీవితంలో శుభ ఫలితాలొస్తాయి. కషాయ తీర్థాన్ని ఎక్కువగా రాత్రి పూజ పూజ చేసిన తర్వాత భక్తులకు పంచుతారు. ఈ తీర్థాన్ని స్వీకరించిన వారికి ఆరోగ్య పరంగా ఎలాంటి సమస్యలు ఉండవు. పంచామృత అభిషేకం చేసిన తీర్థం స్వీకరించడం వల్ల మనం చేసే ప్రయత్నాలన్నీ విజయవంతంగా పూర్తవుతాయి. చివరగా పానక తీర్థం స్వీకరించడం వల్ల అన్ని రంగాల్లో విజయం సాధిస్తారు. ఈ తీర్థాన్ని నరసింహ స్వామి ఆలయాల్లో ఎక్కువగా పంచుతారు.

మనలో చాలా మంది కుడి చేత్తో తీర్థం తీసుకున్న వెంటనే.. ఆ చేతిని తలపై రాసుకుంటూ ఉంటారు. అయితే అలా ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదు. ఎందుకంటే తలపై బ్రహ్మదేవుడు ఉంటాడు. మన ఎంగిలి చేతిని బ్రహ్మకు అర్పించిన వారవుతాం. అలాగే తీర్థం తాగేటప్పుడు శబ్దం రాకుండా చూసుకోవాలి.